సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సంపుటి 18 | సంచిక 129
శనివారం | 1 మార్చి 2025 | విజయవాడ
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం శుద్ధ. విదియ తె.3.17, పూర్వాభాద్ర మ.2.06, వర్జ్యం రా.10.59 నుంచి 12.28 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.22 నుంచి 7.56 వరకు

## భారత్-ఈయూ వాణిజ్య ఒప్పందానికి
# సమయమిదే

● ప్రధాని మోడీతో ఈయూ చీఫ్ ఉర్సులా కీలక భేటీ ● భారత్‌తో రక్షణ భాగస్వామ్యానికి యూరప్ ఆసక్తి ● స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపైనా ప్రత్యేక ఫోకస్



6లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



5లో

● 1,414 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ ● ఐటీ, బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి ● 420 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ ● 6.19 శాతం పతనమైన టెక్ మహీంద్రా షేరు విలువ

## బీసీల బడ్జెట్
### మంత్రి ఎస్.సవిత హర్షం

● రూ.47,456 కోట్లు కేటాయింపు ● 5 ఏళ్లలో బీసీలకు జగన్ వెచ్చించింది రూ.1,36,379 కోట్లే ● 2 ఏళ్లలో రూ. 86,464.17 కోట్లు కేటాయించిన సీఎం చంద్రబాబు



2లో

## రాష్ట్ర పునర్ నిర్మాణానికి
# పునాదిలా బడ్జెట్

● బీసీ వర్గాల సంక్షేమానికి రూ.47,456 కోట్లు ● మే నుంచి మొదలయ్యే సూపర్ సిక్స్ పథకాలకు భారీ కేటాయింపులు ● స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనకు రోడ్‌మ్యాప్‌గా నేటి బడ్జెట్ ● 2025-26 రాష్ట్ర బడ్జెట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందన



2లో

*సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా తమ ప్రభుత్వం నిత్యం పనిచేస్తోందని... దానిలో భాగంగా 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణానికి పునాదిలా నిలుస్తుందని దృఢంగా నమ్ముతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు అన్నారు. గత పాలకుల విధ్వంస పాలనలో నిర్వీర్యమైన వ్యవస్థలను నిలబెట్టేందుకు ప్రతి క్షణం పనిచేస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి ఆర్థిక సవాళ్లు ఉన్నా... 8 నెలల కాలంలోనే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, దీపం వంటి పథకాలతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని వివరించారు.*

## ఉత్తరాఖండ్‌లో పెను ప్రమాదం

● బద్రీనాథ్‌లో విరిగిపడ్డ మంచుచరియలు ● చిక్కుకుపోయిన బీఆర్‌ఓ సిబ్బంది ● 32 మంది సేఫ్- మరో 25 మంది గల్లంతు? ● కార్మికులందరినీ కాపాడుతామన్న సీఎం ధామి ● పరిస్థితి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న హోం మంత్రి అమిత్ షా

*ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో మంచుచరియలు విరిగిపడగా 25 మంది గల్లంతయ్యారు. ఈ ప్రమాదంలో తొలుత 57 మంది బీఆర్‌ఓ సిబ్బంది చిక్కుకుపోయారు. వారిలో 32 మందిని సహాయక బృందాలు రక్షించాయి. మిగిలిన వారిని కాపాడేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. మంచు దట్టంగా కురుస్తుండటం వల్ల సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది.*



6లో

## పయ్యావులకు నారా లోకేష్ ప్రశంసలు

2లో

## తెలంగాణ పాలిట కిషన్‌రెడ్డి
# సైంధవుడు



3లో

● ఆతని వల్లే రాష్ట్రానికి ప్రాజెక్టులు రావడంలేదు ● రాష్ట్రానికి కేంద్రమంత్రిగా ఏం సాధించి తెచ్చారు ● భాషను బలవంతంగా రుద్దటం సరికాదు ● మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి హాట్ హాట్ కామెంట్స్

## పెట్టుబడులకు తెలంగాణ
# స్వర్గధామం

● దావోస్‌లో రికార్డు స్థాయిలో పెట్టుబడులు ● కొత్త క్లీన్ అండ్ గ్రీన్ పవర్, ఎంఎ స్ఎంఈ పాలసీలకు అద్భుతమైన స్పందన ● రాష్ట్రంలో పెట్టుబడులకు రారండి ఉర్సుల ఓన్ డెర్ లీఎన్ బృందానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విజ్ఞప్తి

పెట్టుబడులకు యువ రాష్ట్రమైన తెలంగాణ స్వర్గధామం లాంటిదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. యూరోపియన్ యూనియన్ అధ్యక్షుడు ఉర్సుల ఓన్ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఢిల్లీలో కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విందు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు.



3లో

## మైనార్టీల సంక్షేమానికి
# భారీ బడ్జెట్

● మైనారిటీల ముఖాల్లో మళ్ళీ చిరునవ్వు ● మైనార్టీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కంకణం ● గత ఏడాది బడ్జెట్ కంటే రూ. 1058 కోట్లు అదనం ● 2025-2026 వార్షిక బడ్జెట్‌పై మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశంసల జల్లు ● సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి కేశవ్‌కు కృతజ్ఞతలు

*ఆంధ్రప్రదేశ్ 2025-2026 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి రూ. 5434 కోట్లు కేటాయించడంపై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశంసల జల్లు కురిపించారు.*



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## బీసీ ఉద్యమంలో పద్మశాలీల పాత్ర
# అభినందనీయం

● తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన పద్మశాలీలు ● బీసీ రిజర్వేషన్ల కోసం ఆమరణ దీక్షకు దిగాం ● మార్చి 6 నుంచి బీసీల పల్లె బాట ● బీసీ ఆజాది ఫెడరేషన్ అధ్యక్షులు ● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు

*తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన పద్మశాలీలు ప్రస్తుతం జరుగుతున్న బీసీ ఉద్యమంలో కలిసి రావాలని బీసీ ఇంట్రడక్షన ఫోరం అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు అన్నారు.*



6లో

## ఇందిర ఫొటో తీసేసిన బంగ్లా

● భారత్ పాత్రను తగ్గించి బంగ్లా పాఠ్యాంశాల్లో మార్పులు ● బంగబంధు ముజిబుర్ రెహమాన్ చిత్రం తొలగింపు

రానున్న విద్యా సంవత్సరానికి గానూ పాఠశాల విద్య పాఠ్యాంశాల్లో కీలక మార్పులు చేసింది బంగ్లాదేశ్ నేషనల్ కరికులమ్ అండ్ టెక్స్టుబుక్ బోర్డు. అన్ని పాఠ్య పుస్తకాల్లో నుంచి మాజీ ప్రధాని షేక్ హసీనా అనే పేరును పూర్తిగా తొలగించింది.

## ఇరిగేషన్‌కు నిధులు కేటాయించడం పట్ల
# మంత్రి నిమ్మల సంతృప్తి

అణుబాంబు విస్ఫోటనం నుండి హిరోషిమా, నాగసాకి తట్టుకుని మళ్లీ ఎలా అభివృద్ధి చెందిందో, అదేవిధంగా జగన్ విధ్వంసం నుండి నిర్మాణం వైపు నడిపించేలా రాష్ట్ర బడ్జెట్ స్ఫూర్తి దాయకంగా ఉందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.



2లో

## సుస్థిర అభివృద్ధి
# లక్ష్యంగా బడ్జెట్



2లో

● ప్రాధాన్యతల వారీగా అన్ని శాఖలకు కేటాయింపులు ● రైతాంగానికి మేలు చేసే బడ్జెట్ ● అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా బడ్జెట్

*2025-26 సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.*



● పయ్యావులకు నారా లోకేష్ ప్రశంసలు ● విద్యా శాఖకు అధిక నిధుల కేటాయించడం పట్ల హర్షం ● ఏపీలో పాఠశాల విద్యను దేశంలోనే నం.1గా తీర్చి దిద్దుతాం ● అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ● ఇచ్చిన మాట ప్రకారం 'తల్లికి వందనం' పథకానికి నిధులు

# పయ్యావులకు నారా లోకేష్ ప్రశంసలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3.22 లక్షల కోట్లతో ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిన వి బడ్జెట్‌పై తాజాగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల వారికి వెన్నుదన్నుగా బడ్జెట్ రూపొందిందని అన్నారు. ఏపీలో పాఠశాల విద్యను దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముం దుకు సాగుతోందని ప్రశంసించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించడం విప్లవాత్మకమైన నిర్ణయమని కొనియా డారు. ఇది స్థానిక సంస్థలపై ఆర్థిక భారాన్ని తగ్గించడ మేగాక ఉపాధ్యాయులు, విద్యార్థులపై ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 'తల్లికి వందనం' పథకాన్ని 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించడానికి బడ్జెట్ లో నిధులు (రూ.9,407 కోట్లు) కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 1 నుంచి 12వ తరగతివరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకాన్ని వర్తింపజేస్తామన్నారు. ఈసారి బడ్జెట్ లో పాఠశాల విద్యకు రూ. 31,805 కోట్లు, ఉన్నత విద్యకు రూ. 2,506 కోట్లు వెరసి రూ. 34,311 కోట్లు (గత ఏడాది కంటే రూ. 2,076 కోట్లు అధికం) కేటాయించడం ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయ డంలో తమ చిత్తశుద్ధికి అద్దం పడుతోందన్నారు. రానున్న ఐదేళ్లలో ఏపీ మోడల్ విద్యావ్యవస్థను తీసుకురావాలన్న తన సంకల్పానికి బడ్జెట్ లో తాజాగా కేటాయించిన నిధులు దన్నుగా నిలుస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం హర్షణీయమన్నారు. దీంతో ఏపీ యువత అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆస్కారం ఏర్పడుతుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# రాష్ట్ర పునర్ నిర్మాణానికి

# పునాదిలా బడ్జెట్



● బీసీ వర్గాల సంక్షేమానికి రూ.47,456 కోట్లు ● మే నుంచి మొదలయ్యే సూపర్ సిక్స్ పథకాలకు భారీ కేటాయింపులు ● స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనకు రోడ్‌మ్యాప్‌గా నేటి బడ్జెట్ ● 2025-26 రాష్ట్ర బడ్జెట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందన

ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి : సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా తమ ప్రభుత్వం నిత్యం పనిచేస్తోందని... దానిలో భాగంగా 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ వునర్ నిర్మాణానికి వునాదిలా నిలుస్తుందని దృఢంగా నమ్ముతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల విధ్వంస పాలనలో నిర్వీర్యమైన వ్యవస్థలను నిలబెట్టేందుకు ప్రతి క్షణం పనిచేస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి ఆర్థిక సవాళ్లు ఉన్నా... 8 నెలల కాలంలోనే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, దీపం వంటి పథకాలతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. గత ప్రభుత్వం నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిక పథకాల్లో 74 పథకాలను ఇప్పటికే ప్రారంభించాం అన్నారు.

**రాష్ట్ర గతిని మార్చే బడ్జెట్ :**

బడ్జెట్ అంటే కేవలం ఆయా శాఖలకు చేసే కేటాయింపులుగానే చూడకుండా, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అవసరమయ్యే విధంగా కేటాయింపులు జరిపాం. రాష్ట్ర గతిని, స్థితిని మార్చే సానుకూల, ప్రగతిశీల బడ్జెట్‌ను ప్రజల ముందు ఉంచాం. కీలక రంగాలకు, సంక్షేమ పథకాలకు భారీగా నిధులు కేటాయించాం. రూ.3,22,359 కోట్లతో ప్రతిపాదించిన బడ్జెట్... స్వర్ణాంధ్ర – 2047 విజన్‌లోని 10 సూత్రాల లక్ష్య సాధనకు వారధిగా నిలుస్తుంది. పేదరిక నిర్మూలనలో భాగంగా పెద్ద ప్రాజెక్టుల మూలధన వ్యయం కోసం వయబులిటీ గ్యాప్ ఫండ్ కింద రూ.2,000 కోట్లు కేటాయించాం. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో కొత్తగా అభివృద్ధి పనులు చేపడతాం.

**సూపర్ సిక్స్ పథకాలకు ప్రాధాన్యత :**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేలా సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్‌లో సహేతుక కేటాయింపులు జరిపాం. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, తల్లికి వందనం పథకం కోసం రూ.9,407 కోట్లు కేటాయించాం.

**బీసీలకు బాసటగా బడ్జెట్ కేటాయింపులు :**

బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడంలో మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది. సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న వెనుకబడిన తరగతులైన బీసీ సోదరుల సంక్షేమానికి రూ. 47,456 కోట్లు ఈసారి బడ్జెట్‌లో కేటాయించాం. ఆదరణ-3 పథకం అమలుకు రూ. 1,000 కోట్లు ఇవ్వడం ద్వారా మళ్లీ బీసీలకు అండగా నిలిచాం. ఎవరూ ఎప్పుడూ ఇవ్వని విధంగా బీసీ వర్గాల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు అందించి తోడుగా నిలిచేందుకు కూడా నిర్ణయం తీసుకున్నాం. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందించే సాయాన్ని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు రూ.20 వేలు ఈ ఏడాది నుంచి ఇవ్వబోతున్నాం. మత్స్యకారులకు ఆర్థిక సాయం కింద రూ. 230 కోట్లు కేటాయించాం.

**రైతన్నకు అండగా నిలిచేలా బడ్జెట్ :**

దేశానికి అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగాన్ని నిలబెట్టేందుకు రూ. 48,341 కోట్లు కేటాయించాం. అత్యంత కీలకమైన జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు కేటాయించాం. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే కీలకమైన విద్యాశాఖకు రూ. 34,311 కోట్లు, ఎస్సీల సంక్షేమానికి రూ. 20,218 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి 8,159 కోట్లు, మైనారిటీ సోదరుల కోసం రూ. 5,434 కోట్లు కేటాయించాం.

**అభివృద్ధి ఆగదు :**

అభివృద్ధి ఉంటేనే ఆదాయం వస్తుంది... ఆదాయం ఉంటేనే సంపూర్ణ సంక్షేమం అందించగలుగుతాం. అందుకే అభివృద్ధి పనులకు కూడా ఎక్కడా తగ్గకుండా కేటాయింపులు జరిపాం. రహదారులకు రూ.8,785 కోట్లు, పరిశ్రమల శాఖకు రూ. 3156 కోట్లు కేటాయించాం. పోలవరం, జల్ జీవన్ మిషన్, స్వచ్ఛాంధ్ర వంటి కార్యక్రమాలకు సమృద్ధిగా నిధులు కేటాయించాం.

**ప్రతిక్షణం, ప్రతిగంటా ప్రజల కోసం :**

ప్రతిక్షణం, ప్రతిగంటా, ప్రతిరోజూ ప్రజల కోసం ఆలోచించే మీ ప్రభుత్వం మీ అవసరాలు, ఆకాంక్షలు తీర్చేందుకు ఈ బడ్జెట్‌ను తీసుకువచ్చింది. మీ అందరి సహకారంతో స్వర్ణాంధ్ర – 2047 విజన్ కలను నిజం చేసుకునే క్రమంలో 2025-2026 బడ్జెట్... ఆ లక్ష్యాల దిశగా మార్గాన్ని చూపిస్తుందని నమ్ముతున్నాను. మొత్తంగా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ సంతృప్తిని ఇచ్చింది.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్

● ప్రాధాన్యతల వారీగా అన్ని శాఖలకు కేటాయింపులు ● రైతాంగానికి మేలు చేసే బడ్జెట్ ● అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా బడ్జెట్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 2025-26 సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో ఈ బడ్జెట్‌పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అమరావతిలో స్వయంగా స్పందించారు. ఈ బడ్జెట్ సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అందుకు అనుగు ణంగా కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టిందని వివరిం చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్య త్తుకు భరోసా ఇచ్చేలా.. అభివృద్ధికి బాటలు వేసేదిగా ఈ బడ్జెట్ ఉందని ఆయన అభివర్ణిం చారు. ప్రాధాన్యతల వారీగా అన్ని శాఖలకు కేటాయింపులు పెరగడంతో పాటు.. మూల ధన వ్యయాన్ని రూ.40,636 కోట్లకు పెంచడం ద్వారా మౌలిక వసతులు రాష్ట్రంలో పెరుగుతాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా రాబోయే రోజుల్లో రాష్ట్ర రాబడి పెంపుదలకు బాటలు వేసినట్లు అయిందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, శాఖలకు తగిన కేటాయింపులు, సంక్షేమ ఫలాలపై తగిన దూరదృష్టితో ముందుకు వెళ్తున్న సీఎం చంద్రబాబు నాయుడికి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపొందించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తోపాటు రైతాంగానికి మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడికి ఆయన అభినందనలు తెలి పారు. ఇక ఈ బడ్జెట్ కూర్పులో ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ శాఖల అధికారులకు సైతం ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు చెప్పారు. గతేడాది మే, జూన్ మాసాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటరు కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అయితే గత ఎన్నికల వేళ.. తాము అధికారంలోకి వస్తే.. ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని వైసీపీ అధినేత వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. దీంతో 2019 నాటి ఎన్నికల్లో ఆ పార్టీకి పట్టం కట్టారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. ప్రజా సంక్షేమం పేరిట బటన్లు నొక్కడం ప్రారంభించింది. అందుకోసం కేంద్రం నుంచి భారీగా అప్పులు తీసుకు వచ్చింది. దీంతో సంక్షేమం పేరిట ప్రజల ఖాతాల్లో నగదు వేయడం తప్పించి.. రాష్ట్రాభివృద్ధిని మాత్రం పట్టించుకొన్న పాపాన పోలేదు. దీంతో రాష్ట్రంలోని అన్ని రహదారుల పరిస్థితి దాదాపుగా పూర్తి అధ్వాన్నంగా మారాయి. ఇటువంటి పరిస్థితుల్లో 2024 ఎన్నికల్లో కూటమికి ఓటరు పట్టం కట్టాడు. అదీకాక కూటమిలో బీజేపీ సైతం ఉంది. ఈ నేపథ్యంలో కేంద్రంలోని మోదీ సర్కార్.. రాష్ట్రాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తోంది.

# మైనార్టీల సంక్షేమానికి రూ.5434 కోట్ల భారీ బడ్జెట్



● మైనారిటీల ముఖాల్లో మళ్ళీ చిరునవ్వు ● మైనార్టీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కంకణం ● గత ఏడాది బడ్జెట్ కంటే రూ. 1058 కోట్లు అదనం ● సబ్ ప్లాన్ అమలు ద్వారా మైనార్టీల అభ్యున్నతికి కృషి ● గత ప్రభుత్వంలో మైనారిటీలకు అడుగడుగునా మోసమే ● 2025-2026 వార్షిక బడ్జెట్ పై మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశంసల జల్లు ● సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి కేశవ్‌కు కృతజ్ఞతలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ 2025-2026 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి రూ. 5434 కోట్లు కేటాయించడంపై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశంసల జల్లు కురిపించారు. రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రాధాన్యత కల్పించడమే ఇందుకు నిదర్శనమని శుక్రవారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో మైనార్టీలకు అడుగడుగునా మోసమే ఎదురైందని, మైనార్టీ వర్గాలను మభ్యపెట్టి అప్పటి ప్రభుత్వం సంక్షేమాన్ని తుంగలో తొక్కిందని ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన బడ్జెట్ మొత్తాన్ని ప్రకటించడం తో మైనార్టీల ముఖాల్లో మళ్ళీ చిరునవ్వు చిగురిస్తున్నదని అన్నారు.

**అదనంగా రూ.1058 కోట్లు**

మైనార్టీల అభివృద్ధికి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కంకణబద్ధంగా కృషి చేస్తున్నదని,2024-2025 బడ్జెట్లో రూ. 4376 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత 2025-2026 బడ్జెట్లో అదనంగా రూ. 1058 కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా ఇతర శాఖల ద్వారా మైనార్టీలు లబ్ధి పొందేందుకు వీలుగా సబ్ ప్లాన్ కు రూ. 2512 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. 2024-2025 బడ్జెట్ లో మైనారిటీ సబ్ ప్లాన్ అమలకు రూ. 1568 కోట్లు కేటాయించడం జరిగిందని, ప్రస్తుత బడ్జెట్లో అదనంగా రూ. 944 కోట్లు బడ్జెట్ కేటాయించడం మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత స్పష్టం అవుతున్నదని పేర్కొన్నారు.

**నిలిపివేసిన పథకాల వునరుద్ధరణ**

2014-2019 టిడిపి ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసినప్పటికీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ పథకాలన్నిటిని నిలిపివేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం నిలిపివేసిన పథకాలను తిరిగి వునరుద్ధరించి కార్యాచరణ బద్ధంగా శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజాన్లకు నిలిపివేయబడిన గౌరవ వేతనాలకు సంబంధించి 2024-2025 ఆర్థిక సంవత్సరంకు రూ.45 కోట్లు చెల్లింపులు కూడా చేశామని పేర్కొన్నారు.

**మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యత**

ప్రస్తుత బడ్జెట్లో ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కోసం రూ.560 కోట్లు, ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసా కు రూ. 173.57 కోట్లు, ఆర్టిఎఫ్ అండ్ ఎంటిఎఫ్ కు రూ. 229 కోట్లు, డాక్టర్ ఏపీజే కలాం ఓవర్సీస్ పథకానికి రూ. 20 కోట్లు,రూ. 90 కోట్లు ను ఇమాములు, మౌజనులకు వేతనాలకు, హజ్ యాత్రికుల కు రూ. 14 కోట్లు, ఉర్దూ అకాడమీకి రూ.10.80 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అలాగే క్రైస్తవ మైనారిటీల ఉపాధి ఆర్థిక చేయూత కోసం రూ. 20 కోట్లు,రూ. 30.49 కోట్లు పాస్టర్లకు కేటాయించడం జరిగిందన్నారు. జెరూసలేం యాత్రికులకు రాయితీ కోసం రూ. 1.50 కోట్లు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ పథకానికి రూ. 1.50 కోట్లు, ఆర్టిఎఫ్ అండ్ ఎంటిఎఫ్ కు రూ. 12 కోట్లు మొత్తాన్ని ప్రధానంగా కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న హజ్ భవనాల పూర్తి, మసీదులు,ఈద్గాలు, శాదిఖానాలు, చర్చిలు తదితర వాటికి మరమ్మతుల కోసం నిధులు విడుదల చేసి పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు కార్యాచరణ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

**సబ్ ప్లాన్ ద్వారా మరింత లబ్ధి**

మైనారిటీ సబ్ ప్లాన్ అమలు ద్వారా ఇతర శాఖల ద్వారా మైనార్టీలకు మరింత మేలు చేకూరుతుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు కోసం 2024-205 ఆర్థిక సంవత్సరంలో రూ. 2808.75 కోట్లు బడ్జెట్లో కేటాయించగా, ప్రస్తుత 2025-2026 బడ్జెట్లో అదనంగా రూ. 112.70 కోట్లు కేటాయించి మొత్తం రూ. 2921.98 కోట్లు మొత్తంతో మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపేట వేసిందని అన్నారు. మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా రూ. 2512.98 కోట్లు, మైనార్టీ సంక్షేమ విభాగం ద్వారా రూ. 2921.45 కోట్లు, మొత్తం రూ. 5434.43 కోట్లు బడ్జెట్ తో 2025-2026 వార్షిక ప్రణాళిక అమలు చేయబోతున్నామని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చి నిధుల కేటాయింవు చేయడంపై మైనార్టీ వర్గాల ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు మైనార్టీ వర్గాల తరవున కృతజ్ఞతలు తెలువుతున్నట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# రూ.2,010 కోట్ల విలువైన 7,797 జె.జె.ఎల్.పనులకు క్యాబినెట్ ఆమోదం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జల్ జీవన్ మిషన్ క్రింద రూ.2,010 కోట్ల విలువైన 7,797 పనులను చేపట్టేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపినట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఈ పనులన్నింటినీ తొమ్మిది మాసాల కాలంలో పూర్తి చేయాలనే లక్ష్యాన్ని కూడా నిర్ధేశించడం జరిగిందన్నారు. శుక్రవారం రాష్ట్ర శాసన సభ మీడియా పాయింట్ వద్ద మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ బడ్జెట్ సమావేశాల ప్రారంభంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్.అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం మధ్య సమతుల్యత ప్రతిబింబించే విధంగా నేడు వార్షిక బడ్జెట్ను ఉభయ సభల్లో ప్రవేశ పెట్టడమైందన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని అధిగమించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారాం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. పేదవాడి ఆకలి తీర్చే విధంగా అన్న క్యాంటీన్లను ఇప్పటికే ప్రారంభించడం జరిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నెలకు రూ. 28 వేల కోట్లను ఫించన్లకు వెచ్చించడం జరుగుచున్నదన్నారు. గత ప్రభుత్వంలోని నాయకులు ఢిల్లీకి లెక్కలేనన్నిసార్లు వెళ్లి ఏం సాధించారో చెప్పలేని పరిస్థితి నెలకొందని, అయితే కూటమి ప్రభుత్వం అమరావతి పోలవరం ప్రాజెక్టులకు నిధులు తీసుకురావడంలో సఫలీకృతమైందన్నారు. కూటమి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తూ పెట్టుబడులు ఆకర్షించేలా కృషి చేస్తుందని, అయితే గత ప్రభుత్వం అన్ని రంగాల్లో విశ్వసనీయతను కోల్పోవడమే కాకుండా పారిశ్రామికవేత్తల విశ్వాసాన్ని కూడా గత ప్రభుత్వం కోల్పోయిందన్నారు. గృహ నిర్మాణానికి సంబంధించి గత ప్రభుత్వం యూనిట్ కాస్టుగా రూ.1,80,000 చెల్లిస్తే ప్రస్తుతం యూనిట్ కాస్ట్ ను రెండు లక్షల 50 వేలు గా నిర్ణయిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఎస్సీలకు 50 వేల రూపాయలు, ఎస్టీలకు 75 వేల రూపాయలు, బీసీలకు లక్ష రూపాయలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెల్పిందన్నారు. గత ప్రభుత్వం చెల్లించిన రూ.1,80,000 లో కూడా రూ.30 వేలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి మిగిలిన మొత్తం కేంద్ర ప్రభుత్వం నుంచే ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఇళ్ళనిర్మానాన్ని పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదన్నారు. గత ప్రభుత్వం పేదవారికి పెత్తందారులకు పోటీ అని ఎన్నికల ముందు చెప్పి ఎస్సీ, ఎస్టీలకు అదనంగా ఇచ్చే గృహ నిర్మాణ వ్యయాన్ని రద్దు చేసిందన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలకు సంబంధించి ఇంకా రాష్ట్రంలో 5.5 లక్షల గృహాలు మొదలు కావాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం, యూనిట్ కాస్ట్ తక్కువగా ఉండటం, సిమెంటు ధరలు, అదనవు భారము తదితర కారణాలుగా నిర్మాణాలు అనుకున్న విధంగా పూర్తి చేయలేక పోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పేదల పక్షాన నిలబడటమే కాకుండా అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణ పూర్తికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇళ్ళ నిర్మాణానికి అదనవు సాయం అందించటం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై 4,135 కోట్ల భారం పడిందన్నారు. వైసీపీ నాయకులు రాష్ట్రం కోసం పనిచేయటం లేదని, బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనకుండా ప్రతిపక్ష హోదా కోసం ఒక నాయకుడు మెప్పుకోసం పనిచేస్తున్నారన్నారు. దేశంలో మొదటిసారిగా ప్రతిపక్ష హోదా ఇవ్వాలని అడగటం ఇదే మొదటిసారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడటం వైసిపి డిఎన్ఏ లోనే లేదన్నారు. సంక్షేమం పేరుతో గత ప్రభుత్వం 10 లక్షల కోట్ల అప్పును రాష్ట్ర ప్రజలపై భారాన్ని మోపిందన్నారు. సంక్షేమం పేరుతో నిధులను దారి మళ్ళించిందన్నారు.

FORM IV

**Statement about ownership and other particulars about Newspaper "NEETI DINAPATRIKA SURYA" to be published in the first issue every year after the last day of February**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Warangal Karimnagar, Nalgonda and Ananthapur |
| 2. Periodicity of its publication | : | Daily (M) |
| 3. Printer's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Address | : | SPR Publications Pvt. Ltd., PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyaappa Society, MADHAPUR, HYD-500081. |
| 4. Publisher's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Address | : | SPR Publications Pvt. Ltd., PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyaappa Society, MADHAPUR, HYD-500081. |
| 5. Editor's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Address | : | SPR Publications Pvt. Ltd., PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyaappa Society, MADHAPUR, HYD-500081. |
| 6. Names and Address of Individuals who own the News Papers and partners or Shareholders holding more than one percent of the total capital. | : | 1.NUKARAPU PADMAJA, PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyaappa Society, MADHAPUR, HYD-500081. SPR Publications Pvt. Ltd., 2. NUKARAPU GRISHMA PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyaappa Society, MADHAPUR, HYD-500081. SPR Publications Pvt. Ltd., |

I, NUKARAPU PADMAJA, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

sd/-
NUKARAPU PADMAJA
Publisher.

Date: 01-03-2025

# బీసీల బడ్జెట్

## మంత్రి ఎస్.సవిత హర్షం



● రూ.47,456 కోట్లు కేటాయింపు ● 5 ఏళ్లలో బీసీలకు జగన్ వెచ్చించింది రూ.1,36,379 కోట్లే ● 2 ఏళ్లలో రూ. 86,464.17 కోట్లు కేటాయించిన సీఎం చంద్రబాబు ● వెయ్యి కోట్లతో ఆదరణ పథకం పునరుద్ధరణ ● కాపులకు రూ.4,890 కోట్లు...ఈడబ్ల్యూఎస్ కు రూ.10,619 కోట్లు ● నేతన్నలకు, నాయీబ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ ● సీఎం చంద్రబాబుకు, మంత్రి పయ్యావులకు ధన్యవాదాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం చంద్రబాబు నేతృత్వంలో అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బీసీలకు వెన్నుదన్నుగా నిలిచే బడ్జెట్ అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షే మ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. రూ.వెయ్యి కోట్లతో ఆదరణ పథకాన్ని వునరుద్ధరిస్తున్నట్లు వెల్లడిం చారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బీసీ లకు అత్యధిక కేటాయింపులు చేసిన బడ్జెట్ ఇదేనంటూ సీఎం చంద్ర బాబుకు, మంత్రి పయ్యావుల కేశవ్‌కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలి పారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటి సారిగా రూ. 3,22,359 కోట్లు భారీ బడ్జెట్ ను మంత్రి పయ్యావుల ప్రవేశపెట్టా రన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, ఎన్ని కల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాల కోసం భారీ ఎత్తున నిధులు కేటాయి ంచారన్నారు. పాఠశాల విద్యకు రూ.31, 805 కోట్లు, తల్లికి వందనం పథకం అమ లుకు 9,407 కోట్లు కేటాయించార న్నారు. వ్యవసా యానికి 48,340 కోట్లు కేటాయిస్తూ, రైతులతో పాటు బీసీలకూ బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. ఉమ్మడి ఏపీలోనూ ఇంత పెద్ద మొత్తంలో బీసీలకు బడ్జెట్ కేటాయి ంపులు చేయలేదన్నారు. గతేడాది రూ.39, 007 కోట్లు కేటా యిస్తే, ఈ ఏడాది రూ.47,456 కోట్లు కేటా యించారని, గతేడాది కంటే 8,450 కోట్లు అదనమని తెలి పారు. ప్రస్తుత బడ్జెట్‌లో రూ.47, 456 కోట్లు, గతే డాది రూ.39,007 కోట్లు...ఇలా రెండేళ్లలో రూ. 86,464.17 కోట్లు కేటాయి ంచారని మంత్రి సవిత తెలిపారు. జగన్ 5 ఏళ్లలో బీసీలకు రూ.1,36,379 కోట్లు కేటాయిస్తే, తమ ప్రభుత్వం రెండేళ్లలోనే 86,464.17 కోట్లు బీసీల అభ్యు న్నతికి వెచ్చిస్తోం దన్నారు. బీసీల పట్ల సీఎం బాబుకు ఉన్న చిత్త శుద్ధికి నిదర్శనమని మంత్రి తెలిపారు. కనుమరుగవుతున్న కులవృత్తు లకు సీఎం చంద్రబాబు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. రూ.1000 కోట్ల తో ఆదరణ పథకాన్ని వునరుద్ధ రిస్తున్నట్లు తెలిపారు. 2019 తరవాత అధికారం లోకి వచ్చిన జగన్ ఆదరణ పథకాన్ని నిలిపేసి బీసీల కడుకొట్టారని మండి పడ్డారు. సీఎం చంద్ర బాబు రాకతో మరోసారి ఆదరణ పథకం వునరు ద్ధరిస్తు న్నామని, కుల వృత్తులకు మంచి రోజులు వచ్చాయని మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. బీసీలతో పాటు ఆర్థికంగా ఉన్న వెనుకబడిన కులా లకు కూడా సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తు న్నారని మంత్రి సవిత కొనియాడారు. దీనిలో భాగ ంగా ఈడబ్ల్యూఎస్ వర్గాల కు రూ. 10,619 కోట్లను బడ్జెట్‌లో కేటా యించారన్నారు. ఇందులో కాపులకు రూ.4.890 కోట్లు కేటా యించి, ఆ సామాజిక వర్గం అభివృద్ధికి కట్టు బడి ఉన్నట్లు సీఎం చంద్రబాబు మరో సారి రుజు వు చేసుకున్నార న్నారు. ఈబీసీ కార్పొ రేషన్‌కు రూ.916.77 కోట్లు, బ్రాహ్మణ కార్పొరేషన్ కు రూ.345.45 కోట్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్ కు రూ.545.05 కోట్లు, క్షత్రియ కార్పొరేషన్ కు రూ. 260.18కోట్లు, కమ్మ కార్పొరేషన్ కు రూ.1,711.42 కోట్లు, రెడ్డి కార్పొరేషన్‌కు రూ.1,946.56 కోట్లు కేటాయించినట్లు మంత్రి సవిత వెల్లడించారు.

## బడ్జెట్‌లో ఇరిగేషన్‌కు నిధులు కేటాయించడం పట్ల

# మంత్రి నిమ్మల సంతృప్తి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అణుబాంబు విస్ఫోటనం నుండి హిరోషిమా, నాగసాకి తట్టుకుని మళ్లీ ఎలా అభివృద్ధి చెందిందో, అదేవిధంగా జగన్ విధ్వంసం నుండి నిర్మాణం వైపు నడిపించేలా రాష్ట్ర బడ్జెట్ స్ఫూర్తి దాయకంగా ఉందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. రాష్ట్ర శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం మీడియాతో మాట్లాడారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి బడ్జెట్ లో ఇరిగేషన్ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు గోదావరి జలాలు ప్రవహించేలా బడ్జెట్ కేటాయుంపులు ఉన్నాయని చెప్పారు. రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు పెద్ద పీట వేస్తూ నిధులు కేటాయుంపు జరిగిందన్నారు. అత్యంత వెనుకబడిన, ఫ్లోరైడ్ భాదితులున్న ప్రకాశం జిల్లా కు వెలిగొండ పూర్తి చేయడం ద్వారా, ఈ ప్రాంత వాసుల చిరకాల కోరిక నెరవేరుతుందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం లో గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్ది, బడ్జెట్ లో ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి ప్రాధాన్యత ఇచ్చి పనులు ప్రారంభించేవిధంగా బడ్జెట్ కేటాయుంపులు ఉన్నాయన్నారు. నీరు చెట్టు నుండి ఇరిగేషన్ పనుల వరకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి ప్రభుత్వంపై విశ్వసనీయత పెంచామని మంత్రి రామానాయుడు వెల్లడించారు. నాటి ఎన్టీఆర్ నుండి నేటి చంద్రబాబు వరకు రాష్ట్రంలో ఇరిగేషన్ కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.

1 MAIN 7 TS_Layout 1 28-02-2025 22:51 Page 1





# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యల్లో పురోగతి!

: హైదరాబాద్ : శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం (ఎస్ఎల్బీసీ)లో చిక్కుకున్న వారి కోసం ముమ్మరంగా చేపట్టిన సహాయక చర్యల్లో కీలక పురోగతి కనిపించింది. టన్నెల్లో చిక్కుకున్న వారి ఆచూకీని గుర్తించేందుకు పలువిధాలా గాలింపు చర్యలు చేపట్టారు.

ఇందులో భాగంగా గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ టెక్నాలజీ ద్వారా సొరంగం స్కానింగ్ చేస్తుండగా.. ఐదుచోట్ల మెత్తని భాగాలు ఉన్నట్లు స్కానింగ్లో గుర్తించారు. టీబీఎం ముందు భాగం, దెబ్బతిన్నభాగంలో ఐదు మెత్తని భాగాలను గుర్తించారు. దీంతో చిక్కుకుపోయిన వారు అక్కడే ఉన్నట్లుగా సహాయక సిబ్బంది భావిస్తున్నారు.మరోవైపు, ఆ మెత్తని భాగాలు మానవ దేహాలు కావచ్చు.. కాకపోవచ్చు అని అధికారులు పేర్కొంటున్నారు. మెత్తని భాగాలు ఉన్నచోట తవ్వకాలు జరపనున్నారు. తవ్విన తర్వాత మానవ దేహాలా కాదా అనేది స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అలాగే, ఈ ఘటనలో గల్లంతైనవారి పరిస్థితిపై కాసేపట్లో అధికారిక సమాచారం వచ్చే అవకాశం ఉంది.

**తప్పుడు వార్తల్ని నమ్మొద్దు: కలెక్టర్**

టన్నెల్లో మృతదేహాలు లభించాయనేది అవాస్తవమని నాగర్కర్నూలు కలెక్టర్ సంతోష్ స్పష్టంచేశారు. తప్పుడు వార్తలను ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఏదైనా సమాచారం ఉంటే.. తామే వెల్లడిస్తామన్నారు.

# తెలంగాణ పాలిట కిషన్ రెడ్డి సైంధవుడు

■ ఆతని వల్లే రాష్ట్రానికి ప్రాజెక్టులు రావడంలేదు ■ రాష్ట్రానికి కేంద్రమంత్రిగా ఏం సాధించి తెచ్చారు
■ భాషను బలవంతంగా రుద్దటం సరికాదు ■ మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి హాట్ హాట్ కామెంట్స్'ఎక్స్' వేదికగా



హైదరాబాద్: కేంద్రమంత్రి కిషన్రెడ్డి వల్లే రాష్ట్రానికి ప్రాజెక్టులు రావడంలేదని.. తెలంగాణ పాలిట ఆయన సైంధవుడిలా మారారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం గాంధీభవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వం తీరుపైనా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కిషన్ రెడ్డి వల్లే రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు అనుమతి లభించడంలేదన్నారు. "మీరు ప్రత్యేకంగా తెలంగాణకు తీసుకొచ్చిన ప్రాజెక్టు ఏంటో చెప్పండి కిషన్ రెడ్డి గారూ.. నోరు వేసుకొని బెదిరిస్తే భయపడేవారు ఇక్కడెవరూ లేరు. మెట్రో, ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టులను కిషన్ రెడ్డి అడ్డుకొంటున్నారు. సబర్మతి సుందరీకరణను ప్రశంసించిన కిషన్ రెడ్డి మూసీ ప్రక్షాళన ప్రాజెక్టును మాత్రం వ్యతిరేకిస్తున్నారు. మేం ప్రధాని మోదీ వ్యక్తిగత ఆస్తుల్ని అడగడంలేదు. రాష్ట్రం నుంచి కేంద్రానికి భారీగా పన్నులు వెళ్తున్నాయి. తెలంగాణ చెల్లించిన పన్నుల్లో పావలా కూడా రాష్ట్రానికి రావట్లేదు. కేంద్ర ప్రభుత్వం నిధులన్నీ యూపీ, బిహార్లకే ఇస్తోంది" అని విమర్శించారు.

**రాష్ట్రానికి మీరేం సాధించారో చెప్పండి?**

"తెలంగాణలో ప్రాజెక్టుల గురించి కేంద్రమంత్రి వర్గంలో ఎప్పుడైనా ప్రస్తావించారా?ఇప్పటివరకు ఎన్ని ప్రాజెక్టులను మీరు రాష్ట్రానికి సాధించారు. తెలంగాణ కోసం కేంద్రాన్ని ఏం అడిగారో చెప్పండి. మీరు ప్రస్తావించినవేంటో చెప్పండి. మీకు చిత్తశుద్ధి లేదు. సైంధవ పాత్ర పోషిస్తున్నారు. మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే ఈ ప్రాజెక్టులన్నింటికీ అనుమతులు తీసుకొని హైదరాబాద్కు రావాలి. గతంలో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎన్ని కోట్ల మందికి ఇచ్చారో చెప్పండి. తెలంగాణలో కేంద్రం ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పండి. రైతులకు నల్ల చట్టాలు తీసుకొచ్చి కేంద్రం వందల మందిని బలితీసుకుంది. మెట్రో నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు ఉన్నాయా అని కిషన్ రెడ్డి అవహేళన చేస్తున్నారు. మేం దిల్లీకి వెళ్లి లిక్కర్ దందాలు చేయడంలేదు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం వెళు తున్నాం" అన్నారు.

**భాషను బలవంతంగా రుద్దొద్దు..**

ఏ రాష్ట్రంపైనా ఒక భాషను బలవంతంగా రుద్దొద్దు. మన మాతృభాష తెలుగు పరిరక్షణకు మేం కట్టుబడి ఉన్నాం. ప్రభుత్వం అన్ని జీవోలను తెలుగులో కూడా ఇస్తోంది. డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో ఎంపీ సీట్లు తగ్గవని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెబుతున్నారు. సీట్లు తగ్గవు అంటున్నారు.. కానీ పెరుగుతాయని మాత్రం ఎక్కడా చెప్పట్లేదు. డీలిమిటేషన్ పేరిట దక్షిణాదికి అన్యాయం చేసేందుకు భాజపా కుట్ర చేస్తోంది. ఉత్తరాదిలో సీట్లు పెంచుకొని ఆ రాష్ట్రాల సీట్లతోనే అధికారంలోకి రావాలని భాజపా చూస్తోంది. ఇప్పటికే నిధులన్నీ ఉత్తరాది రాష్ట్రాలకు ఇస్తూ.. దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారు. సీట్లు రాని దక్షిణాది రాష్ట్రాలను మాత్రం నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తున్నారు" అని విరుచుకుపడ్డారు.

**రాష్ట్రానికి మీరేం సాధించారో చెప్పండి?**

"తెలంగాణలో ప్రాజెక్టుల గురించి కేంద్రమంత్రి వర్గంలో ఎప్పుడైనా ప్రస్తావించారా?ఇప్పటివరకు ఎన్ని ప్రాజెక్టులను మీరు రాష్ట్రానికి సాధించారు. తెలంగాణ కోసం కేంద్రాన్ని ఏం అడిగారో చెప్పండి. మీరు ప్రస్తావించినవేంటో చెప్పండి. మీకు చిత్తశుద్ధి లేదు. సైంధవ పాత్ర పోషిస్తున్నారు. మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే ఈ ప్రాజెక్టులన్నింటికీ అనుమతులు తీసుకొని హైదరాబాద్కు రావాలి. గతంలో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని

హామీ ఇచ్చారు. ఎన్ని కోట్ల మందికి ఇచ్చారో చెప్పండి. తెలంగాణలో కేంద్రం ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పండి. రైతులకు నల్ల చట్టాలు తీసుకొచ్చి కేంద్రం వందల మందిని బలితీసుకుంది. మెట్రో నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు ఉన్నాయా అని కిషన్ రెడ్డి అవహేళన చేస్తున్నారు. మేం దిల్లీకి వెళ్లి లిక్కర్ దందాలు చేయడంలేదు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం వెళు తున్నాం" అన్నారు.

**భాషను బలవంతంగా రుద్దొద్దు..**

ఏ రాష్ట్రంపైనా ఒక భాషను బలవంతంగా రుద్దొద్దు. మన మాతృభాష తెలుగు పరిరక్షణకు మేం కట్టుబడి ఉన్నాం. ప్రభుత్వం అన్ని జీవోలను తెలుగులో కూడా ఇస్తోంది. డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో ఎంపీ సీట్లు తగ్గవని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెబుతున్నారు. సీట్లు తగ్గవు అంటున్నారు.. కానీ పెరుగుతాయని మాత్రం ఎక్కడా చెప్పట్లేదు. డీలిమిటేషన్ పేరిట దక్షిణాదికి అన్యాయం చేసేందుకు భాజపా కుట్ర చేస్తోంది. ఉత్తరాదిలో సీట్లు పెంచుకొని ఆ రాష్ట్రాల సీట్లతోనే అధికారంలోకి రావాలని భాజపా చూస్తోంది. ఇప్పటికే నిధులన్నీ ఉత్తరాది రాష్ట్రాలకు ఇస్తూ.. దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారు. సీట్లు రాని దక్షిణాది రాష్ట్రాలను మాత్రం నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తున్నారు" అని విరుచుకుపడ్డారు.

# పార్టీకి సేవ చేసిన వారికే పదవులు

## కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో సిఎం రేవంత్



హైదరాబాద్ : తెలంగాణ వచ్చిన తర్వాత మన రాష్ట్రమే గొప్పగా ఉండాలని అనుకున్నాము. ఇల్లు జాగా ఉన్న వాళ్లకు ఎంతో కొంత డబ్బులు ఇస్తే వాళ్ళే ఇల్లు కట్టుకుంటారు అనుకున్నాము.. కానీ ఆనాడు గవర్నమెంట్ వినలేదు. ప్రభుత్వమే కట్టి ఇస్తుందని సంతోషపడ్డాం. పది సంవత్సరాల కాలంలో కేంద్రం ఇచ్చింది రెండున్నర లక్షల ఇళ్లు అయితే వీళ్ళు కట్టింది ఒక లక్ష యాభై వేలు మాత్రమే. అదే మోడీ గారు దేశవ్యాప్తంగా మూడున్నర కోట్ల ఇల్లు కట్టించి ఇచ్చారు. ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ దగ్గర వెళ్లడానికి రోడ్డు లేవు, తాగే నీరు లేదు, పెట్టిన లిఫ్ట్ ఎవరో ఎత్తుకుపోయారు. ఎవరికి చెప్పినా, ఎక్కడకు వెళ్లినా పట్టించుకునే నాథుడు లేదు అని వాపోయిన అపార్మెంట్ వాసులు.

# పెట్టుబడులకు స్వర్గధామం తెలంగాణ

## దావోస్ లో రికార్డు స్థాయిలో పెట్టుబడులు

**పెట్టుబడులకు స్వర్గధామం తెలంగాణ దావోస్ లో రికార్డు స్థాయిలో పెట్టుబడులు**
**కొత్త క్లీన్ అండ్ గ్రీన్ పవర్, ఎంఎ స్ఎంఈ పాలసీలకు అద్భుతమైన స్పందన**
**రాష్ట్రంలో పెట్టుబడులకు రారండి ఉర్సుల ఓన్ డెర్ లీఎన్ బృందానికి**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విజ్ఞప్తి**



హైదరాబాద్: పెట్టుబడులకు యువ రాష్ట్రమైన తెలంగాణ స్వర్గధామం లాంటిదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.యూరోపియన్ యూనియన్ అధ్యక్షుడు ఉర్సుల ఓన్ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఢిల్లీలో కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విందు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హాజరై భారతదేశ వాణిజ్య అభివృద్ధిలో తెలంగాణ పాత్రను, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అతిథులకు వివరించారు. సమావేశములో యూరోపియన్ యూనియన్ కమిషన్ సభ్యులు, యూరప్ దేశాల రాయబారులు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భారతదేశంలోని 28 రాష్ట్రాల్లో వ్యాపార అనుకూల విధానాలు రూపొందించడం, క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో విశేష ప్రతిభ కనబరుస్తూ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందని విందు సమావేశానికి హాజరైన యూరోపియన్ యూనియన్ ప్రతినిధి బృందానికి వివరించారు.

పాలకులు మారడం సాధారణం, కానీ కొన్నిసార్లు కేవలం మార్పు కోసమే పాత విధానాలు రద్దు చేస్తారు. అయితే తెలంగాణలో పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉందని తెలిపారు. గత రెండు, మూడు దశాబ్దాలుగా ఒక ప్రభుత్వం తర్వాత మరో ప్రభుత్వం వచ్చినప్పటికీ రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడే విధానాలు కొనసాగించబడుతున్నాయి అన్నారు. గత సంవత్సరం క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ గత సర్కారు అమలు చేసిన మంచి విధానాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా కొన్ని కీలకమైన పాలసీల్లో లోటును గుర్తించి అభివృద్ధికి అనుకూలమైన కొత్త విధానాలను అమలు చేస్తున్నాం అన్నారు.

ఇందుకు ఉదాహరణగా చూస్తే.. గ్రీన్ ఎనర్జీ పై ఒక క్లీన్ అండ్ గ్రీన్ పాలసీని ప్రారంభించాము. గత ప్రభుత్వం ఇలాంటి విధానాన్ని రూపొందించలేదు, అయితే ప్రపంచం మొత్తం గ్రీన్ పవర్ వైపు అడుగులు వేస్తూ ఉండడంతో మేము సమగ్ర గ్రీన్ ఎనర్జీ పాలసీని రూపొందించాం. ఈ విధానానికి పరిశ్రమలు, డేటా సెంటర్లు, వినియోగదారుల నుంచి విశేష ప్రశంసలు అందాయి అని వివరించారు.

తెలంగాణలో "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. పరిశ్రమలకు అవసరమైన నీరు, విద్యుత్తు, పారిశుద్ధ్య వ్యవస్థ, రవాణా వంటి నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దావోస్ లోని ప్రపంచ ఆర్థిక వేదిక (%ఔజుఫీ%) సమీట్లో పాల్గొనడం ప్రారంభించాం, గత రెండు ఎడిషన్లలో తెలంగాణ రికార్డు స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం రూపొందిస్తున్న పాలసీలకు పెట్టుబడిదారుల నుంచి విశేష మద్దతు, విశ్వాసానికి దావత్ లో కుదిరిన వ్యాపార ఒప్పందాలు నిదర్శనం అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలంటే వారికి అంతర్జాతీయ ప్రమాణాల స్థాయిలో ప్రతిభావంతులైన మానవ వనరులు అందుబాటులో ఉండాలి. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే భారత దేశంలోనే మొదటిసారి యువతకు ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ అందించేందుకు "యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ"ని స్థాపించాం అన్నారు. యూనివర్సిటీలో ప్రతి కోర్సును పరిశ్రమల భాగస్వామ్యంతో రూపొందించాం, వాళ్లే పాఠాలు బోధిస్తారు, ఇది మా స్కిల్ యూనివర్సిటీ ప్రత్యేకత అని తెలిపారు.

# అంబేద్కర్ చరిత్ర పాఠ్యాంశంలో చేర్చాలి

## మంత్రులకు విజ్ఞప్తి చేసిన దళిత సంఘం నేతలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత రాజ్యాంగం పరిరక్షణ జరగాలని పాఠ్యపుస్తకాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు పాఠ్యపుస్తకాలలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రచురించాలని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిని ఐటీ అండ్ ఇండస్ట్రీస్ మినిస్టర్ దుద్దుల శ్రీధర్ బాబు, ట్రాన్స్పోర్ట్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లను తెలంగాణ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, పట్నం సునీత మహేందర్ రెడ్డి మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు లను తెలంగాణ టూరిజం హోటల్లో దళిత సంఘాల నాయకులు కలవడం జరిగింది. కార్యక్రమంలో కాంటెస్ట్ ఎమ్మెల్యే బి. సంజీవరావు మరియు బూదాల అమర్ బాబు నేషనల్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఐలయ్య, జనార్దన్, దళిత నాయకులు జేమ్స్, బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ పూలే జీవిత చరిత్రను విద్యార్థులకు ప్రజలకు తెలియజేయాలని వారు కోరారు.



Arcil

**వేలం ప్రకటన**

GSTN - 37AAKTA2811R1ZA

Registered Office: Arcil-Retail Loan Portfolio-091-A-Trust, The Ruby, 10th Floor,29 Senapati Bapat Marg, Dadar (West), Mumbai- 400028.

**ఈ కింద తెలియపరిచిన గోల్డ్ లోన్ లను ఆర్సిల్-రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో-091-A-ట్రస్ట్ (ఆర్సిల్)కి ట్రస్టీగా వ్యవహరిస్తున్న అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్‌కు అనుకూలంగా MFL ద్వారా కేటాయించబడ్డాయి. అలాగే 27.09.2023 నాటి అసైన్‌మెంట్ ఒప్పందం ప్రకారం తాకట్టు పెట్టిన బంగారాన్ని యొక్క అన్ని హక్కులు, టైటిల్ మరియు ఆసక్తి అంతర్లీన భద్రత తో కేటాయించబడ్డాయి. కింద పేర్కొన్న శాఖలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల రుణాలు గడువు ముగిసిన విషయమై తెలియపరుస్తూ రిడెంప్షన్ కోసం పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రీడీమ్ చేసుకోనందున శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ ద్వారా వేలం వేయబడతాయని సంబంధిత అందరి సమాచారం కోసం నోటీసు ఇవ్వబడింది. ,(SAMIL) వారి ఆన్‌లైన్ వేలం ప్లాట్‌ఫారమ్ https://gold.samil.inలో 05.03.2025 మధ్యాహ్నం 12:30 నుండి 3:30 వరకు**

(ANANTPUR District) అనంతపురం(623)- MAL- 15268, MHL- 1033, 1077, MHP- 180, MSL- 71813, SRS- 554, అనంతపురం-రామచంద్ర నగర్(3571)- MAL- 5350, MSL- 14617, అనంతపురం-పిడియుత్ నగర్(4011)- MHL- 1477, SRS- 174, 273, అనంతపురం-రామ్ నగర్(2450)- SRS- 459, 545, అనంతపురం-సప్తగిరి సర్కిల్(2451)- MDL- 574, MHL- 1322, SRS- 321, అనంతపురం-DCMS రోడ్(3376)- MAL- 4541, ధర్మవరం-RTC బస్టాండ్(3372)- MHL- 1466, గోరంట్ల(AP)(5171)- MDD- 6, గుంతకల్-(4152)- MAL- 7186, MDL- 189, హిందూపురం(678)- MAL- 23216, 23518, 23534, 23658, 23673, MDL- 419, 585, SRS- 216, TMS- 21, హిందూపురం-స్టేషన్ రోడ్(4400)- MAL- 13807, 13830, MHL- 289, 292, SRS- 376, 377, 378, 379, 380, కదిరి(AP)(1940)- MHL- 1417, 1815, 1955, SRS- 539, 586, 763, 773, కళ్యాణదుర్గం(AP)(2617)- MAL- 34006, 36700, 36996, MDD- 171, MDL- 297, 442, 1116, MHL- 767, 2136, SRS- 775, కొత్తచెరువు(AP)(5106)- MHL- 269, మడకశిర(AP)(4215)- MAL- 14365, MDL- 264, MHL- 552, 750, SRS- 389, 556, పామిడి(AP)(3900)- MAL- 16182, MDL- 499, MSL- 19350, SRS- 367, పెనుకొండ(AP)(2620)- MAL- 15914, రాయదుర్గం(AP)(2326)- MAL- 18358, MDD- 156, MDL- 465, MHL- 1251, తాడిపత్రి-తాలూకా ఆఫీస్ రోడ్(4466)- MHL- 221, SRS- 177, తాడిపత్రి(AP)(1935)- MAL- 17629, MHL- 762, 787, SRS- 100,

(CHITTOR District) అరగొండ(AP)(2861)- MHL- 303, ఓ.కొత్తకోట - రంగసముద్రం రోడ్(5075)- MAL- 2047, MDD- 47, MHL- 438, చిత్తూరు-(3462)- SRS- 182, చిత్తూరు-(4034)- SRS- 56, కలికిరి(AP)(3755)- MAL- 13288, 13479, SRS- 85, కుప్పమ్-కొత్త బైపాస్ రోడ్డు(5041)- MAL- 639, MSL- 2710, కుప్పమ్(AP)(1578)- MAL- 15823, 16224, MHL- 634, 656, 673, SRS- 250, మదనపల్లె-మార్కెట్ స్ట్రీట్(3756)- MSL- 27438, మదనపల్లె(1065)- MAL- 13703, MDL- 622, SRS- 325, WBP- 208, పలమనేరు-(3810)- MSL- 20851, SRS- 244, పలమనేరు(1116)- MDD- 119, 120, MSL- 48159, పిచ్చటూర్(AP)(4214)- MDD- 36, పీలేరు(1586)- SRS- 253, 490, 501, రాయచోటి 2(4222)- MDD- 68, SBS- 45, రాయచోటి(AP)(2320)- MHL- 502, MSL- 39120, SRS- 156, శ్రీకాళహస్తి - పానగల్(3420)- MAL- 4551, MSL- 7797, SRS- 91, తిరుపతి-బైరాగి పట్టెడ(4387)- MAL- 7333, MHL- 592, తిరుపతి-కోర్లగుంట(3192)- MHL- 223, తిరుపతి-కరకంబాడి రోడ్(4695)- MHL- 185, 187, MSL- 4711, వెంకటగిరికోట(1995)- MDD- 10, MDL- 605, వాయల్పాడు(AP)(3981)- MAL- 11279, MSL- 15239,

(CUDDAPAH District) బద్వేల్(AP)(2911)- SRS- 187, జమ్మలమడుగు(2133)- SBS- 41, కడప-కృష్ణ సర్కిల్(2507)- MDD- 86, MHP- 82, కడప(AP)(1572)- MAL- 9491, SRS- 31, పోరుమామిళ్ల(AP)(3188)- MHL- 163, ప్రొద్దటూరు-గాంధీ రోడ్డు(4307)- MSL- 11381, SRS- 89, పులివెందుల(AP)(1992)- SRS- 112, కోడూరు(AP)(1832)- MDD- 126, రాజంపేట(AP)(1663)- MHL- 231, SBS- 30, 31, T. సుండుపల్లి(AP)(3532)- MHL- 1129, MSL- 19283, SRS- 322, యర్రగుంట్ల(AP)(4070)- MAL- 14899, 15101, SBS- 37, 38,

(EAST GODAVARI District) అమలాపురం(722)- MDL- 476, SBS- 97, అంబాజీపేట(AP)(2629)- MAL- 10329, అనపర్తి(AP)(3143)- SBS- 8, దేవి చౌక్ - రాజమండ్రి(911)- MAL- 9994, MHL- 587, MSL- 23071, SRS- 162, 163, 164, గొల్లప్రోలు(AP)(3512)- MDD- 267, జగ్గంపేట(AP)(2285)- MAL- 8907, కడియం(AP)(3395)- MDD- 174, MHL- 274, కాకినాడ-అశోక్ నగర్(3261)- SRS- 37, 38, 120, కాకినాడ-మున్సిపల్ జంక్షన్(4759)- MAL- 2053, కాకినాడ-వెంకట్ నగర్(3663)- MHP- 20, కొత్తపేట(AP)(1953)- MAL- 12611, MHL- 481, మండపేట(842)- TON- 14, ముక్తేశ్వరం(AP)(3491)- MAL- 12690, ముమ్మిడివరం(AP)(1956)- MDL- 357, MHL- 686, వరిసిపాడు-ఈస్ట్ గోదావరి(3653)- MAL- 13713, MDD- 193, పెద్దాపురం(AP)(1599)- MAL- 6876, WBP- 632, రాజమహేంద్రవరం-అల్కట్ గార్డెన్స్(3397)- MAL- 7094, 7095, రాజమహేంద్రవరం-కోరుకొండ రోడ్డు(3267)- MDL- 423, రాజమహేంద్రవరం-మోరంపూడి జంక్షన్(3263)- MDL- 80, రాజమహేంద్రవరం-RTC కాంప్లెక్స్ రోడ్(3303)- SRS- 181, 261, రాజమహేంద్రవరం-సీతంపేట(3510)- MSL- 8375, రాజమహేంద్రవరం-AV అప్పారావు రోడ్(2822)- MAL- 10719, రాజమహేంద్రవరం-దానవై పేట(2356)- TMS- 33, రాజమహేంద్రవరం-ధవళేశ్వరం(2337)- MHL- 469, రాజనగరం(AP)(3040)- MAL- 12699, రామచంద్రపురం(1363)- MAL- 6480, రామలపాలెం-(4076)- MDL- 209, 431, SBS- 44, TWS- 24, రామలపాలెం(1040)- MAL- 22815, 23548, MDL- 643, MHL- 167, TON- 28, రాయవరం(AP)(4787)- MAL- 1478, తాటిపాక(AP)(2483)- MAL- 16497, తుని-బాలాజీ రోడ్(3531)- TMS- 14, తుని(1154)- MDL- 90, 293,

(GUNTUR District) అమరావతి(AP)(4548)- TMS- 9, TON- 8, TTB- 96, బాపట్ల(701)- MHL- 171, 234, MHP- 56, SRS- 126, చెరుకుపల్లి(AP)(3353)- MAL- 13255, 13334, SRS- 392, గుజ్జనగుండ్ల(AP)(5052)- MHL- 533, MSL- 1720, గుంటూరు-అమరావతి రోడ్(3650)- MHL- 564, గుంటూరు-బృందావన్ గార్డెన్స్(4063)- MAL- 3347, MDD- 174, SRS- 162, గుంటూరు-కొత్తపేట్(3398)- MHL- 677, SRS- 217, గుంటూరు-నెహ్రూ నగర్(AP)(3998)- MDD- 12, 15, MHL- 378, SBS- 78, SRS- 127, 136, గుంటూరు(526)- MAL- 9650, 9785, 9786, గుంటూరు-ఏటుకూరు రోడ్డు(637)- MDL- 147, MHL- 94, SBS- 46, 78, 79, గుంటూరు-పట్టాభిపురం(2014)- MAL- 5053, MDL- 485, MHL- 635, TWS- 8, కారెంపూడి(AP)(5104)- SBS- 19, మాచెర్ల(AP)(3561)- MAL- 6792, MBL- 2234, 2251, MDL- 42, MHL- 908, 1028, SRS- 235, 269, TON- 8, మంగళగిరి(AP)(2366)- MDD- 105, MDL- 348, MHL- 1109, SRS- 334, మంగళ దాస్ నగర్(AP)(5092)- MHL- 254, నరసరావుపేట(734)- MAL- 5704, SRS- 98, 165, 243, 244, నరసరావుపేట-పల్నాడు బస్టాండ్(2670)- MAL- 4873, TMS- 81, 83, పొన్నూరు(816)- MAL- 13274, MHP- 82, MSL- 28834, రేపల్లె(AP)(1819)- MDL- 244, సత్తెనపల్లి(714)- SBS- 34, 59, SRS- 256, తెనాలి - వరకాశం రోడ్(1801)- MAL- 5264, SRS- 295, తెనాలి(528)- MAL- 8521, SRS- 161, 427, 460, వినుకొండ(1009)- MAL- 9374, MHL- 125, SRS- 140, 204,

(KRISHNA District) చల్లపల్లి(1994)- SRS- 220, గొల్లపూడి(AP)(4846)- MAL- 2403, గన్నవరం (కృష్ణా జిల్లా)(AP)(3846)- MDL- 250, MHL- 622, 623, 652, గుడివాడ(711)- MAL- 3503, MDL- 240, గుడివాడ-ఏలూరు రోడ్డు(2321)- MHL- 268, SRS- 233, గుడ్లవల్లేరు(AP)(3834)- MHL- 570, గుంటూరు-కోరిటిపాడు మార్కెట్ సెంటర్(1584)- MHL- 549, 551, హనుమాన్ జంక్షన్(AP)(1514)- MAL- 5983, 5988, MHL- 31, 727, 772, ఇబ్రహీంపట్నం(AP)(2048)- MAL- 10443, MHP- 85, MSL- 30066, SRS- 544, జగ్గయ్యపేట(1023)- MDL- 203, MHP- 32, కైకలూరు(AP)(1928)- SRS- 115, కంకిపాడు(AP)(4752)- MDL- 38, MHL- 290, మచిలీపట్నం(1347)- MAL- 6793, 6973, 6984, మైలవరం(AP)(2286)- MHL- 1188, నందిగామ(AP)(3753)- MAL- 8772, 8785, 8807, MHL- 473, SRS- 118, నుజివీడు(1173)- MHL- 15, MHP- 40, పెదన(AP)(3280)- MAL- 8243, MHL- 813, MSL- 14250, 14661, విజయవాడ-కేదరేశ్వరపేట(3829)- MAL- 8983, MDL- 149, 356, 360, 443, MHL- 75, SRS- 201, 243, విజయవాడ-కృష్ణలంక(3667)- TTB- 48, విజయవాడ-పిన్నకోతపారిచౌక్(3216)- SRS- 176, విజయవాడ 1 టౌన్(750)- MAL- 4590, MDD- 62, 81, విజయవాడ-బెంజ్ సర్కిల్(2007)- MHL- 473, విజయవాడ-చిట్టినగర్(1910)- MHL- 841, 886, 915, 953, TMS- 43, విజయవాడ - M G రోడ్(1647)- MAL- 5888, MHL- 929, SRS- 259, విజయవాడ -సత్యనారాయణపురం(1892)- MAL- 9352, SRS- 238, గవర్నర్ పేట(667)- MAL- 6687, MDL- 208, విజయవాడ-భవానీపురం(751)- MAL- 11991, MSL- 47289, SBS- 58, SRS- 125, 548, విజయవాడ-గురునానక్ నగర్(2770)- MDL- 193, SBS- 9, విజయవాడ-కామయ్య తోపు(2118)- MAL- 6489, MDL- 282, MHL- 889, 1141, విజయవాడ-మారుతీ నగర్(2215)- MHL- 1094, 1173, 1286, 1416, 1417, SRS- 61, విజయవాడ-పటమట(1044)- MAL- 8485, 8495, విజయవాడ-రామవరప్పాడు(1454)- MDD- 49, MDL- 374, MHL- 537, 575, 923, 924, 942, 970, విజయవాడ - సింగ్ నగర్(1744)- MAL- 15331, MHL- 1441, 1690, 1696, 1699, SRS- 89, 368, 393,

(KURNOOL District) ఆదోని(AP)(2887)- MBL- 3590, SRS- 225, 253, ఆత్మకూర్(AP)(2547)- TOS- 14, బనగానపల్లి(AP)(3542)- MHL- 472, బేతంచెర్ల(AP)(3701)- MHL- 452, SRS- 290, ధర్మవరం(AP)(2202)- MAL- 16274, గూటి(AP)(2437)- MAL- 11410, MDL- 372, MHL- 573, SRS- 150, గుంతకల్(AP)(1752)- MHL- 1253, SRS- 313, కల్లూర్(AP)(2694)- MHL- 279, 280, కోయిలకుంట్ల(AP)(4571)- MHL- 1150, 1151, SRS- 104, 429, కర్నూలు-N R పేట(2023)- MHL- 580, SRS- 116, 229, కర్నూలు-వెంకటరమణ కాలనీ(3640)- MSL- 15921, SBS- 14, కర్నూలు(706)- MHL- 1551, MSL- 63961, 63972, SRS- 144, 319, 339, WBP- 315, కర్నూలు-(2352)- MAL- 9406, SRS- 81, కర్నూలు-UCON దుకాణం(2618)- MHL- 283, MSL- 13845, నందికొట్కూరు(AP)(2619)- MAL- 14493, 15127, MDD- 134, MHL- 531, SBS- 17, 18, నంద్యాల(688)- MAL- 11375, 12481, 12543, MDL- 65, MHL- 1201, MSL- 53284, SBS- 41, నంద్యాల-సంజీవ్ నగర్(2302)- MSL- 18893, ఒంగోలు-కర్నూల్ రోడ్(2104)- TMS- 32, పేములేటి(3971)- MDL- 184, NCA- 29, శిరనగర్ కాలనీ(AP)(4717)- MHL- 608, 614, 638, 639, MSL- 5843, 5844, SRS- 229,

(NELLORE District) అల్లూరు(AP)(2767)- MDD- 11, ఆత్మకూర్-లక్ష్మణరామ పల్లె(3423)- SRS- 316, BV నగర్(AP)(4684)- MHL- 534, బుచిరెడ్డిపాలెం(AP)(2369)- MAL- 11629, 12068, SRS- 218, కలిగిరి(AP)(5065)- MDL- 12, కొండపి(AP)(5008)- MHL- 187, MSL- 2169, 2191, కోవూరు(AP)(2090)- MSL- 23487, ముత్తుకూరు(AP)(3816)- SRS- 363, TMS- 48, 98, నాయుడుపేట(AP)(1603)- MAL- 10653, 10682, MDD- 97, MHL- 341, SBS- 36, 42, నెల్లూరు-చిన్న బజార్(3534)- MHL- 451, 459, నెల్లూరు-దర్గామిట్ట(3463)- MDL- 44, SRS- 208, 326, నెల్లూరు-పద్మావతి కేంద్రం(3237)- MAL- 6091, MDL- 358, SRS- 273, నెల్లూరు-స్టోన్ హౌస్‌పేట్(2160)- MHL- 565, నెల్లూరు(597)- MAL- 10304, SRS- 341, 468, 524, నెల్లూరు-కోటా(2317)- MAL- 17120, 18411, MDD- 64, MDL- 516, MHL- 415, నెల్లూరు-రామలింగ పురం(2230)- MAL- 9430, MHL- 628, నెల్లూరు-వేదాయపాలెం(1548)- MHL- 80, పొదలకూరు(AP)(2342)- MAL- 9083, SRS- 105, TMS- 34, రాపూర్(AP)(5091)- MAL- 1354, 1379, MDL- 154, సూళ్లూరుపేట(AP)(1805)- SRS- 340, 556, 560, 563, 699, TMS- 10, వెంకటగిరి(AP)(2216)- SRS- 360, వింజమూర్(AP)(3606)- MAL- 3182,

(PRAKASAM District) అద్దంకి(AP)(2471)- MAL- 16097, SRS- 60, చీమకుర్తి(AP)(3961)- MAL- 11197, కంభం(AP)(3785)- MHL- 380, NCA- 16, దర్శి(AP)(1747)- MHL- 150, MSL- 24200, గిద్దలూరు(AP)(2077)- SBS- 10, కందుకూర్(805)- MAL- 13553, 13971, MHL- 171, MHP- 64, కనిగిరి(AP)(3461)- MHL- 219, 527, మార్కాపురం మండలం(744)- MAL- 13792, 14415, SRS- 234, ఒంగోలు-కోర్ట్ సెంటర్(4220)- MDL- 36, SRS- 183, ఒంగోలు(598)- MAL- 18321, MDL- 322, పొదిలి(AP)(2254)- MDD- 4, SRS- 402,

(SRIKAKULAM District) ఆముదాలవలస(AP)(3454)- MDL- 104, MHL- 782, 836, SRS- 37, TOS- 82, నరసన్ననపేట(1161)- MAL- 6611, MDL- 332, MHL- 523, 728, 796, 811, SRS- 180, పాలకొండ(AP)(3201)- MHL- 819, 914, TON- 16, పొందూరు(AP)(4745)- MDD- 14, రాజాం(AP)(1568)- MBL- 4214, రణస్థలం(AP)(3422)- BTB- 217, MAL- 10929, NCA- 48, సోంపేట(AP)(2486)- MAL- 10978, 11861, MBL- 4756, MDL- 360, MHL- 392, SBS- 58, SRS- 17, శ్రీకాకుళం(1335)- MAL- 11253, MDL- 153, 303, MSL- 25772, SRS- 386, TMS- 35, శ్రీకాకుళం-డే నైట్ జంక్షన్(2512)- SRS- 287, 296, శ్రీకాకుళం-GT రోడ్(2434)- MAL- 5600, MDD- 13, MHL- 336, MSL- 14629, SRS- 90, TMS- 22, 49, TON- 2, TOS- 43, 44, టెక్కలి(AP)(3356)- MAL- 4530, 4531, MHL- 434, MSL- 8397, వీరఘట్టం(AP)(3520)- MHL- 557, SRS- 260, 291, 295,

(VISHAKAPATNAM District) అనకాపల్లి(825)- MAL- 10877, SRS- 228, 248, 473, అనకాపల్లి-గుల్లపల్లివారి వీధి(2149)- MAL- 6786, 6852, 6901, MHL- 866, MHP- 170, SRS- 353, అచ్యుతాపురం(AP)(4744)- SRS- 202, చోడవరం(1529)- MAL- 8647, MHL- 848, SRS- 29, 30, 31, 447, 448, 449, TMS- 50, 51, దాబా గార్డెన్స్-విశాఖపట్నం(818)- MHL- 697, 823, SRS- 337, గాజువాక-కణితి రోడ్(4457)- MAL- 5963, 5964, MHL- 547, 697, SRS- 358, కోటంకోట(AP)(3519)- MAL- 6164, 6339, 6353, MHL- 154, 347, లంకెలపాలెం(AP)(4993)- MHP- 66, TMS- 17, నక్కపల్లి(AP)(3470)- MAL- 19604, 20791, MDL- 350, MHL- 1447, SBS- 32, 91, 92, SRS- 357, 495, నర్సీపట్నం(821)- MAL- 12095, 13586, MHL- 465, 543, SRS- 284, 323, 506, TMS- 73, నర్సీపట్నం-ABID సెంటర్(2143)- MDL- 83, SRS- 67, 377, SSM- 1, TON- 18, పెందుర్తి(AP)(1604)- MAL- 8317, 8704, MDL- 206, TON- 14, 21, రావికమతం(AP)(4700)- MAL- 2043, MHL- 140, SRS- 67, సబ్బవరం(AP)(4458)- MAL- 7838, 9430, SRS- 327, సుజాత నగర్(AP)(3851)- MBL- 2107, MSL- 16314, SRS- 435, తగరపువలస(830)- MAL- 15169, 15288, 15536, MDL- 362, 614, MHL- 1108, 1234, 1242, 1274, 1275, SRS- 25, 411, విశాఖపట్నం-ద్వారకా నగర్(558)- MHL- 967, SRS- 78, 306, విశాఖపట్నం-గాజువాక(594)- MDL- 690, MHL- 1590, MSL- 83187, 83505, TOS- 46, విశాఖపట్నం-కంచరపాలెం(815)- MAL- 7762, SRS- 440, 441, 442, విశాఖపట్నం-నాడ్ కోతా రోడ్(1852)- MAL- 4629, MDD- 92, MHL- 847, MSL- 20427, NCA- 16, SBS- 1, SRS- 278, విశాఖపట్నం-శంకరమఠం రోడ్(3999)- MAL- 3438, 3464, 3543, MSL- 12886, SRS- 40, 43, విశాఖపట్నం-మధురవాడ(1907)- MAL- 10039, SRS- 425, 441, విశాఖపట్నం-చిన్న వాల్తేర్(3139)- MHL- 1115, 1159, SRS- 190, విశాఖపట్నం-హెచ్ బి కాలనీ(3103)- MAL- 5986, MHL- 568, 632, 651, విశాఖపట్నం-జగదాంబ సెంటర్(3362)- MDL- 179, MHL- 567, 773, SRS- 221, 222, 223, TTB- 42, విశాఖపట్నం-మాధవధార(3543)- MAL- 3651, MDD- 142, 143, MHL- 763, MSL- 19503, SRS- 129, 227, 228, 322, విశాఖపట్నం-పెదగంట్యాడ(3370)- MAL- 10203, 10776, 11157, 11209, 11289, MDD- 127, MDL- 153, 668, MSL- 30457, SBS- 151, SRS- 31, 292, విశాఖపట్నం-సీతమ్మధార(3071)- MHL- 481, 669, 670, MHP- 187, SRS- 33, 367, విశాఖపట్నం-సింహాచలం రోడ్(3228)- MAL- 5761, MHL- 868, 1117, SRS- 355, 357, 406, TON- 22, విశాఖపట్నం-గోపాలపట్నం(689)- MDD- 117, 118, MHL- 724, 1122, MSL- 63602, విశాఖపట్నం-కూర్మన్నపాలెం(1704)- MAL- 10948, MHL- 780, 1230, 1663, 1763, 1782, MSL- 46154, SRS- 180, 419, 460, విశాఖపట్నం(1818)- MHL- 858, 1189, 1192, 1253, 1254, SBS- 18, SRS- 72, 283, 426, 507, విశాఖపట్నం-అక్కయ్యపాలెం(1489)- MDL- 409, MSL- 27117, SRS- 377, 425, విశాఖపట్నం-మద్దిలపాలెం(2412)- MAL- 5588, 5948, MHL- 822, 901, 1027, విశాఖపట్నం-పెద్ద వాల్టాయిర్(1644)- MAL- 7837, 8047, MDL- 33, 445, MHL- 1054, 1354, SRS- 157, 160, 538, విశాఖపట్నం-ఎంవీపీ కాలనీ(1342)- MHL- 1062, 1193, SRS- 470, విశాఖపట్నం-టౌన్ కోతా రోడ్(1463)- MDL- 294, MHL- 674, TTB- 72, ఎలమంచిలి(AP)(1790)- MDL- 402, 565, SRS- 308,

(VIZIANAGARAM District) బొబ్బిలి(1503)- MAL- 6015, MHL- 183, 227, చీపురుపల్లి(AP)(3229)- MHL- 666, గజపతినగరం(AP)(3556)- MAL- 9907, MHL- 701, WBP- 163, జామి(AP)(4971)- MAL- 2275, కొత్తవలస(AP)(2313)- MDL- 218, MHL- 711, నెల్లిమర్ల(AP)(5134)- MDL- 7, పార్వతీపురం(1380)- MAL- 7940, 8072, MDD- 7, SRS- 277, సాలూరు(AP)(1583)- MAL- 8440, MHL- 210, 233, SRS- 194, శృంగవరపు కోట(1449)- MAL- 12587, MHL- 1025, MSL- 21852, WBP- 286, విజయనగరం(817)- MDL- 6, SBS- 19, విజయనగరం-కోట(1997)- MAL- 8843, 8983, 9165, 9180, 9187, MDL- 282, MHL- 917, SRS- 10, 11, 27, 190, 222, TWS- 4, 5, 8,

(WEST GODAVARI District) భీమవరం(622)- MAL- 11400, MDL- 339, MHL- 279, భీమవరం-జువ్వలపాలెం రోడ్డు(2225)- MSL- 17085, చాగల్లు(AP)(2862)- MAL- 8958, చింతలపూడి(AP)(4210)- MAL- 10854, దేవరపల్లి(AP)(3523)- MDD- 88, ఏలూరు(656)- MDL- 535, SRS- 219, గోపాలపురం(AP)(3118)- MSL- 17642, జంగారెడ్డిగూడెం(851)- SRS- 315, కొవ్వలి(AP)(3739)- SRS- 233, కొవ్వూరు(AP)(4659)- MHL- 374, కొయ్యలగూడెం(AP)(1786)- MHL- 174, మారుటేరు(AP)(2158)- MSL- 13258, తడికలపూడి(AP)(3936)- SBS- 54, తాళ్లపూడి(3516)- MAL- 13647, తణుకు - వేల్పూర్ రోడ్(3541)- MAL- 4098, MSL- 9416, తణుకు(786)- MAL- 6206, MHL- 948, MSL- 29631, SBS- 26,

**ఏదేని కారణము వలన 05.03.2025 న వేలం పూర్తి కానట్లయితే, తదుపరి నోటీసు లేకుండా అదే నిబంధనలు మరియు షరతులపై 7 పని దినాలలోపు తిరిగి వేలం వేయబడుతుంది. మరింత సమాచారం కోసం, నిబంధనలు & షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి నమోదు చేసుకోవడం కోసం, ఆసక్తిగల కొనుగోలుదారులు వెబ్‌సైట్‌కి లాగిన్ చేయవచ్చు లేదా వేలం పోర్టల్‌ను సంప్రదించవచ్చు.**
**గమనిక: వినియోగదారులు బంగారు ఆభరణాలను వేలం తేదీ 28.02.2025లోపు విడుదల చేయవచ్చు**

Place : ANDHRA PRADESH
Date : 01.03.2025

For ARCIL,
Shriram Auto mall India Ltd.,
Board approved Auctioneer

## విపత్తు సమయంలో రక్షణ గొడుగులు సివిల్ డిఫెన్స్ వ్యవస్థలు

*ఎస్ఎల్బిసి సొరంగంలో చిక్కుకొని పోయిన ఎనిమిది మందిని కాపాడడానికి దేశంలోని ప్రముఖ విపత్తు నిర్వహణ నిష్ణాత సంస్థలు సమన్వయంతో పనినచేస్తున్నప్పటికీ గత కొన్ని రోజులుగా ఎలాంటి ఫలితం దొరకడం లేదు. టనెల్ కూలి లోపల చిక్కుకుపోయిన ఎనిమిది మంది బతికి ఉన్నారనే గ్యారంటీ కూడా లేకుండా ఉన్న సమయంలో విపత్తుల నిర్వహణకు పలు అడ్డంకులు వచ్చిపడుతున్నాయి. బురద, మట్టి, తుక్కు లాంటి గుట్టలు సహాయ చర్యలకు అడ్డుగా నిలుస్తున్న వేళ విపత్తు నిర్వహణ సేనలు తమ చర్యలను కొనసాగిస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లోనే పౌర రక్షణ లేదా సివిల్ డిఫెన్స్ విభాగాలు అమూల్య సేవలను అందిస్తాయి.*

*అంతర్జాతీయ పౌర రక్షణ సంస్థ చొరవతో నిర్వహిస్తున్న "ప్రపంచ పౌర రక్షణ దినం లేదా వరల్డ్ సివిల్ డిఫెన్స్ డే" 1990 నుంచి ప్రతి ఏట 01 మార్చిన పాటించడం ఆనవాయితీగా మారింది. పౌర రక్షణ సంస్థలు లేదా సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్లు ఆపద కాలాలు, ఆకస్మిక విపత్తులు, అత్యవసర సేవలను అందించడం, పలు సంస్థల సమన్వయ సహకారాలు, ప్రజల చొరవ, మెరుగైన విపత్తు స్పందన అనాదిగా కొనసాగుతూ వస్తున్నది వరదలు, భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, యుద్ధాలు, ఆకస్మిక ప్రమాదాలు లాంటివినజరిగినపుడు పౌర రక్షణ సేవలు అందించడం జరుగుతుంది. పౌర రక్షణ సేవకుల శిక్షణ, అవగాహన, ప్రచారం, అత్యవసర అభ్యాసాలు లాంటివి నిర్వహించడం జరుగుతుంది. 2025 ప్రపంచ పౌర రక్షణ దినం ఇతివృత్తంగా "పౌర రక్షణ - ప్రజల సురక్షిత భద్రత(సివిల్ డిఫెన్స్, గ్యారంటీ ఆఫ్ సెక్యూరిటీ ఫర్ ది పాప్యులేషన్)" అనబడే అంశాన్ని నిర్ణయించి అవగాహన కల్పిస్తున్నారు. విపత్తుల సమయంలో పౌర రక్షణ విభాగాలు ముందస్తు హెచ్చరికలు చేయడం,ప్రాణ ఆస్తి నష్టాలను తగ్గించడం, వైద్య సేవలు- ప్రథమ చికిత్స సేవలతో ఈపదల్లో కూరుకు పోయిన వారిని కాపాడడం, సమాజాన్ని జాగృత పరచడం, విపత్తు నిర్వహణ సంస్థల సమన్వయ సహకార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.*

*మానవాళికి ఆకస్మికంగా వచ్చిపడే విపత్తుల నుంచి తక్కువ నష్టాలతో బయట పడడానికి మనకి మనమే రక్షణ కల్పించుకోవాలి. ప్రతి పౌర సమూహంలో ఒక విపత్తు నిర్వహణ సంఘం ఏర్పడి తగు శిక్షణను పొంది ఉండడం మంచిది.*

## మూఢనమ్మకాలు పెంచుతున్న ప్రసారసాధనాలు

శాస్త్రసాంకేతిక రంగాలలో ప్రపంచం ఒకవైపు దూసుకుపోతుంది. అందులోభాగమే టీవి చానల్స్ , పత్రికలూ. ఎప్పటికపుడు వార్తలు అందించేదానికి , ప్రజలనుచైతన్యం చేసేందుకు పత్రికలూ , రేడియోలు , టీవి చానల్స్ ఏర్పడ్డాయి. అవి ఆభాద్యతను మరచి ప్రజలను మూరు లుగాను , మూఢనమ్మకాలలో మునిగిపోయేవిధంగాను అవిపనిచేస్తున్నై. టీవి గాని , రేడియో గాని , చానల్స్ గాని తెరిస్తే శుక్లాం భరధరాలు, సుప్రభాతశృంగారాలు , జాతకలు , వాస్తూ , సంఖ్యాశాస్త్రాలు , భక్తి ఇవితప్పవేరే లేనట్లుగా ప్రసారం చేస్తున్నాయి. భక్తిచాన్సల్స్ కు ప్రభుత్వము అనుమతులుఇవ్వరాదు. దొంగబాబాలు , బాబాల ప్రవచనాలు ప్రసారంచేయ్యటంలో ముందుంటున్నాయి.. పెరుమార్చుకుంటే జీవితాలుబాగుపడతాయి అంటు కొంతమంథి , మేమిచ్చిన రుద్రాక్షలుదరిస్తే కోటేశ్వరులౌతారని , రంగురాళ్లకు మహాత్యముందని వేళ్ళకు రంగురాళ్లు , శాస్త్రీయజ్ఞానంద్వారా కనుగొన్నప్రసారసాధనాలు ప్రజలను అజ్ఞానంలో ముంచుతున్నాయి. ఆలోచించాలి.అంతేకాదు ఎంతపెద్దదేవుడైనా , వందడుగులైనా , రెండొందల అడుగులైనా విగ్రహాలను మనిషి తయారుచెయ్యాల్సిందే. అందంగా తయారుచేసి ఏదోకపేరుపెట్టి దన్నాలు పెట్టడం. వాటికిఏదో మహిమయున్నట్లు పూజారివర్గం ప్రచారం. ఎటుపోతున్నాము మనం ? కొన్ని టీవి ఛానళ్ళువారు ఇంకొంచం ముందుకుపొయ్యి వారే భక్తి పెంచేందుకు "భక్తి " చానల్స్ మొదలుపెడుతున్నారు. శాస్త్రీయ ఆలోచనను చంపేందుకు కంకణం కట్టుకున్నారా ?? వీటికి అనుమతులు ఇవ్వకూడదు. సైన్సు ను పెంచేవాటికే అనుమతులు ఇవ్వాలి.డబ్బుందికదా అని ప్రజలను చైతన్యరహితులుగా చెయ్యకూడదు. ప్రభుత్వం కూడా అలోచించాలి. రాజ్యంగం అర్టికల్ 51 ఏ (హెచ్) లోవ్రాసుకున్న సూత్రాలను అమలుపరచేవిధంగాఉండాలి. కనుక భక్తిచాన్సల్స్ కు ఫ్రభుత్వం అనుమతులు ఇవ్వకూడదు .

**నార్నెవెంకటసుబ్బయ్య .**
**9290627819**

## ఆందోళన అర్ధవంతమే

దక్షిణాది రాష్ట్రాలు రానున్న నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియలో నష్టపోవచ్చుననే భయం అర్ధరహితం కాదు. సహేతుకమే.అలా ఎవరూ భయపడనక్కర లేదంటూ, పార్లమెంటులో ఈ రాష్ట్రాలు ఏమాత్రం సీట్లు కోల్పోవడం జరగదంటూ నిన్న తమిళనాడులో కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు.ఆయన, ప్రభుత్వం ఈ పద్ధతిలో,ఇలా చేయొచ్చు అని చూచాయగా నైనా చెప్తే తప్ప ఈ ఆందోళన సమసిపోదు.దానికి ముఖ్య కారణం ఇప్పుడు అమల్లో ఉన్న ఏ విధానం తీసుకున్నా,ఫలితాలు వ్యతిరేకంగానే వస్తాయి. నూతనంగా,సృజనాత్మకంగా ఆలోచించాలి.వాస్తవానికి పదేళ్లకోసారి జరిగే ప్రతీ జనాభా లెక్కల తర్వాత పార్లమెంటు స్థానాల డిలిమిటేషన్ ప్రక్రియ జరగాలి.కానీ మూడు సార్లు మాత్రమే జరిగాయి.కారణం జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచినప్పుడు, జనాభా నియంత్రణ చక్కగా అమలుపరిచిన రాష్ట్రాలు నష్టపోతున్నాయి.అలా జరగరాదని 1971 జనాభా లెక్కల ప్రకారమే సంఖ్య నిర్ధారించి,మరి 2026 వరకూ పెంచకుండా పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ద్వారా ఫ్రీజ్ చెయ్యడం జరిగింది.2026 తర్వాత వచ్చే జనాభా లెక్కల ప్రాతిపదికన కొత్తగా డీలిమిటేషన్ జరగాల్సి ఉంది.అది 2031 సెన్సస్ కి వర్తించాల్సింది.కానీ 2021 లో కరోనా కారణంగా వాయిదాపడిన లెక్కలు 2026 కి అందుబాటులోకి వస్తాయి కనుక అవే తాజా ప్రాతిపదిక అవుతాయి.పార్లమెంటు ద్వారా ఏర్పడబోయే డీ లిమిటేషన్ కమిషన్ వాటినే గమనంలోకి తీసుకోవాల్సి ఉంటుంది.ఇక్కడ సమస్య ఏమిటంటే పెరిగిన జనాభా ట్రెండ్ పరికిస్తే ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా విపరీతంగా పెరిగి, దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ పెరిగింది. పార్లమెంటు సీట్లను అలాగే ఉంచి,543 గానే ఉంచి,నియోజక వర్గాలను జనాభా నిష్పత్తి ప్రకారం మారిస్తే తమిళనాడు,ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్,కేరళ చెరో ఎనిమిదేసి సీట్ల చొప్పున కోల్పోతాయి.అలా కాకుండా ఇంత జనాభా ఒక నియోజక వర్గం అంటూ మొత్తం సీట్లను 840 కి పైగా పెంచాల్సి వస్తే, దక్షిణాది రాష్ట్రాలకు పది చొప్పున పెరిగితే,ఉత్తర ప్రదేశ్ కు ఏకంగా 65 పెరుగుతాయి. ఏ రకంగా చూసినా నష్టమే కనబడుతుంది.కాబట్టి కేంద్రం,పార్లమెంటు ఈ అసమానతలు లేకుండా మార్గాంతరం చూడాలి.వీలైతే సీట్ల పెంపుదల పై ఫ్రీజింగ్ కొనసాగించి,రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్లు పెంచుకోవాలి.అప్పుడు కూడా రాజ్యసభ కి రాష్ట్రాల ప్రాతినిధ్యం లో అసమానతలు ఏర్పడకుండా చూడాలి.సామాజిక న్యాయం,ప్రాంతాల ప్రాతినిధ్యం సరిగ్గా ఉన్నపుడే ప్రజాస్వామ్యానికి అందం.బలం.

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.: 9440836931.**

# ఊబకాయంపై మోది శంఖారావం

■ ప్రముఖ వ్యక్తులను అంబాసిడర్లుగా నియామకం ■ జన్యుపరంగా ఊబకాయానికి గురయ్యే అవకాశం ■ ఊబకాయంతో ముడిపడిన టైప్ 2 డయాబెటీస్ ■ ఆధునిక ఆహారపు అలవాట్లు, ఫాస్ట్ ఫుడ్, అధిక క్యాలరీలే కారణం ■ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలలో పోషకాహార లోపం



**తేజస్వి**
**హైదరాబాద్**

భారతదేశం అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితిలో, ఊబకాయం ఒక ప్రధాన ఆరోగ్య సంక్షోభంగా మారుతోంది. ఒకప్పుడు పేదరిక సమస్యతో పోరాడిన దేశం, ఇప్పుడు ఆహారపు అలవాట్ల మార్పులు, జీవనశైలి సమస్యల కారణంగా ఊబకాయం అనే కొత్త ఆరోగ్య ముప్పును ఎదుర్కొంటోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఊబకాయం నియంత్రణ కోసం ప్రముఖ వ్యక్తులను అంబాసిడర్లుగా నియమించడం అన్నది ఈ సమస్య ఎంత తీవ్రంగా ఉన్నదో అన్న విషయాన్ని స్పష్టం చేస్తుంది.

ఊబకాయం అనేది శరీరంలోని కొవ్వు పెరిగిపోవడంతో ఏర్పడే పరిస్థితి. ఇది ముఖ్యంగా బాడీ మాస్ ఇండెక్స్ (బి ఎం ఐ ) ద్వారా కొలుస్తారు. సాధారణంగా బి ఎం ఐ 25-30 మధ్య ఉంటే అదిక బరువు, 30 కంటే ఎక్కువ ఉంటే ఊబకాయంగా పరిగణిస్తారు. భారతదేశంలో ఊబకాయం పెరగడానికి గల కారణాలను గమనిస్తే ఆధునిక ఆహారపు అలవాట్లు, ఫాస్ట్ ఫుడ్, అధిక క్యాలరీల ఆహారం వినియోగం పెరగడం మొదటి కారణంగా అనుకోవచ్చు. ఉద్యోగాల్లో ఎక్కువ సమయం కూర్చొని పనిచేయడం, మారిన జీవనశైలి వల్ల శారీరక చురుకుదనం తగ్గడం ఇంకో కారణం. అధిక చక్కెర, సోడియం, ఫ్యాట్ కలిగిన ఆహారాలు వంటివి ఎక్కువ వాడటం బీఅవి ఎక్కువ ప్రాసేసేడ్ ఫుడ్స్ కావడం వల్ల కూడా ఊబకాయ బారిన పడుతున్నారు. సరైన నిద్ర లేకపోవడం కూడా ఊబకాయానికి కారణంగా మారుతోంది. హార్మోనల్ సమస్యలైన థైరాయిడ్, మెటబాలిజం సమస్యలు కూడా ఒక కారణం. కొంతమంది వ్యక్తులు జన్యుపరంగా ఊబకాయానికి గురయ్యే అవకాశం ఉంటుంది.ఇవన్నీ ఊబకాయానికి కొన్ని ముఖ్య కారణాలు.

ఇక అధిక బరువు వల్ల అనేక ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతాయి. అధిక బరువు వల్ల రక్తపోటు, గుండెపోటు వచ్చే అవకాశం పెరుగుతుంది. టైప్ 2 డయాబెటీస్ ప్రధానంగా ఊబకాయంతో ముడిపడి ఉంటుంది. ఊబకాయం కొంతమంది వ్యక్తుల్లో కొన్ని రకాల క్యాన్సర్‌లకు దారితీస్తుంది. డిప్రెషన్, తక్కువ ఆత్మవిశ్వాసం వంటి మానసిక సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంటుంది. అధిక బరువు వల్ల మోకాళ్ళ నొప్పులు, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఏర్పడతాయి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం, 2020 నాటికి భారతదేశంలో 135 మిలియన్ల మందికి పైగా ఊబకాయం సమస్య ఎదురవుతోంది. పట్టణ ప్రాంతాల్లో 20% మందికి పైగా అధిక బరువు మరియు ఊబకాయంతో బాధపడుతున్నారు. చిన్న పిల్లల్లో ఊబకాయం కూడా పెరుగుతుండడం పెద్ద ఆందోళన. 2015-16 నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే ప్రకారం, భారతదేశంలో 15-49 ఏళ్ల వయస్సు గల 20% మంది మహిళలు మరియు 18% మంది పురుషులు అధిక బరువుతో ఉన్నట్లు నివేదిక చెబుతోంది.

2021 నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే ప్రకారం, ఊబకాయం పెరుగుతున్న ట్రెండ్ స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా పిల్లలు మరియు టీనేజ్ యువతలో ఈ సమస్య వేగంగా విస్తరిస్తోంది.ఊబకాయంతో ముడిపడిన వ్యాధుల కారణంగా ప్రతి సంవత్సరం వేలాది మరణాలు సంభవిస్తున్నాయి.2030 నాటికి భారతదేశంలో ఊబకాయం మరింత తీవ్రస్థాయికి చేరుకుంటుందనే అంచనాలు ఉన్నాయి, ఇది ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై భారీ భారం మోపే అవకాశం ఉంది.

భారతదేశంలో ఊబకాయం ఇతర దేశాలతో పోలిస్తే మరింత తీవ్రమైన సమస్య. ఇది ఇలా పరిణమించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. ఒక వైపు పిల్లలు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పోషకాహర లోపంతో బాధపడుతుండగా, మరోవైపు పట్టణ ప్రాంతాల్లో అధిక బరువు, ఊబకాయం సమస్య పెరుగుతోంది. భారతీయ ఆహారం సాధారణంగా అధిక కార్బోహైడ్రేట్లు, తక్కువ ప్రోటీన్ కలిగి ఉంటుంది. ఇది శరీర బరువు పెరిగేందుకు దోహదం చేస్తుంది. చాలా మంది ప్రజలు ఊబకాయాన్ని తీవ్రమైన ఆరోగ్య సమస్యగా భావించడం లేదు. భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ ఇప్పటికీ సరిపడా అభివృద్ధి చెందలేదు. దీని కారణంగా ఊబకాయంతో సంబంధిత వ్యాధులకు సరైన చికిత్స అందడం కష్టమవుతోంది.

భారతదేశం ఈ సమస్యను ఎదుర్కోవడానికి, ప్రధాని నరేంద్ర మోదీ కొన్ని కీలక మార్గాలను ఎంచుకున్నారు. అందులో భాగంగా, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 10 మంది ప్రముఖులను అంబాసిడర్లుగా నియమించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం, వ్యాయామం మరియు యోగాను ప్రోత్సహించడం, విద్యార్థుల్లో సరైన పోషణపై అవగాహన కల్పించడం, సోషల్ మీడియాలో ఆరోగ్యంపై ప్రచారం చేయడం వంటి ప్రధాన బాధ్యతలను వీరికి అప్పగించారు. జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఆనంద్ మహేంద్ర, ప్రముఖ నటుడు మోహన్ లాల్, భోజ్‌పురి గాయకుడు నటుడు నిరాహువా హిందుస్తానీ, షూటింగ్ ఛాంపియన్ ఒలంపిక్ విజేత మను భకర్, వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నిలేకని, గాయని శ్రేయ ఘోషల్, ఎంపీ రచయిత్రి సుధా మూర్తి, నటుడు ఆర్ మాధవన్ లే ఆ ప్రముఖులు.

భారతదేశంలో ఊబకాయం ఒక తీవ్రమైన సమస్యగా మారుతోంది. ప్రభుత్వ చర్యలు, మోదీ తీసుకున్న నిర్ణయాలు ఈ సమస్యను తగ్గించడంలో ఎంతవరకు విజయవంతమవుతాయో చూడాలి. అయితే, వ్యక్తిగత స్థాయిలో ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టి, సరైన జీవనశైలిని అనుసరిస్తే ఊబకాయాన్ని తగ్గించుకోవచ్చు. తగిన మార్పులు తీసుకుంటే, దీర్ఘకాలికంగా భారతదేశ ఆరోగ్య భద్రతను మెరుగుపర్చుకోవడం సాధ్యమయ్యే విషయమే.

తక్కువ క్యాలరీలు కలిగిన, అధిక పోషకాహారంతో కూడిన ఆహారం తీసుకోవడం, రోజుకు కనీసం 30-45 నిమిషాలు వ్యాయామం చేయడం, ప్రాసెస్ చేసిన ఆహారాలను తగ్గించడం, ఎక్కువగా తాజా కూరగాయలు, పండ్లు తీసుకోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం వంటి వాటి ద్వారా ఈ ఊబకాయాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుంది.

# త్రిభాష సూత్రం... సెంటర్ వర్సెస్ తమిళనాడు

**కిరణ్ ఫిషర్**
**7989381219**

■ భిన్నత్వం లో ఏకత్వం భారతీయ మార్గం ■ ప్రథమ భాషగా మాతృ భాష ఉంటే తప్పేంటి? ■ బలవంతంగా హిందీని రుద్దడం సరికాదు ■ నాన్ హిందీ రాష్ట్రాల్లో హిందీ ను ప్రమోట్ చేస్తున్నారన్నది ఆరోపణలు ■ భాష ను ఐశ్చికంగా తీసుకునే హక్కు విద్యార్థికే ఇవ్వాలి

భారతదేశం ముఖ్యంగా భిన్నత్వం లో ఏకత్వం అని తెలుసు, ఇక్కడ వివిధ రకాల ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులు, ఉంటాయి, అదేవిధంగా భాష ప్రయుక్త రాష్ట్రాలు కూడా ఉన్నాయి, అయితే ఇప్పుడు దేశంలో భాష యుద్ధం మొదలయ్యింది, జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం త్రి భాష సూత్రం ని తీసుకువచ్చింది, అయితే హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో హిందీ మరియు ఇంగ్లీష్ మరల వేరే సౌత్ రీజినల్ భాష నేరుకోవాలి, అదేవిధంగా నాన్ హిందీ రాష్ట్రాల్లో కూడా ప్రథమ భాషగా మాతృ భాష మరియు రెండో భాషగా ఇంగ్లీష్ మరియు మూడో భాషగా తప్పకుండా " హిందీ" నేర్చుకోవాలి అని పెట్టడం జరిగింది, అయితే ఇదే విషయం పై తమిళనాడు వ్యతిరేకిస్తున్నారు, హిందీ భాష మేము నేర్చుకోము,మీరు బలవంతంగా హిందీని మాపై రుద్దడం సరికాదు అని వాళ్ల వాదన.

**భాష యుద్ధం పాతదే: :** వాస్తవానికి తమిళనాడు లో భాష యుద్ధం ఇప్పుడే మొదలయ్యింది కాదు, 1937 లోనే రాజగోపాలాచారి హిందుస్థానీ భాష పెట్టాలని అన్నారు దానికి అప్పట్లోనే 1937-38 జస్టిస్ పార్టీ మరియు ఇవి పెరియార్ రామస్వామి దానిని వ్యతిరేకించారు, అప్పట్లోనే భాష పై తిరుగుబాటు చేపట్టారు, తరువాత కాలంలో 1965 ప్రాంతంలో కూడా మళ్ళీ భాష యుద్ధం మళ్ళీ తెరపైకి వచ్చింది, అక్కడ ఆగిపోయిన తిరుగుబాటు,1968 వరకు కొనసాగింది, అయితే, అధికార భాష రూల్స్ 1976 లో తమిళనాడును మినహాయింపు ఇవ్వడం జరిగింది, 1976 రూల్స్ మొత్తం దేశ వ్యాప్తంగా అమల్లో ఉంది, తమిళనాడు మాతృ, కేవలం ద్విభాషా మాత్రమే పాటిస్తున్నారు, అయితే ఇటీవల కాలంలో మళ్ళీ బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం ద్వారా త్రి భాష పక్క అమలు చేయాలని చెప్తుంది, అయితే దీనికి కేంద్ర విద్యా మంత్రి కౌంటర్ ఇస్తూ సర్వ శిక్ష అభియాన్ పథకం కింద సుమారు 2152 కోట్ల రూపాయలు విడుదల కావాల్సిన డబ్బులు, నేటివిద్యా విధానం కు లింక్ పెట్టి డబ్బులు ఆపేస్తమని చెప్పారు అని మనం విన్నాం.

**కేంద్రం స్టాండ్ ఏమిటి:** అయితే మనం ఇటీవల కాలంలో



చూస్తున్నాము, కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే , ఒకే నేషన్ -ఒకే ఓటు, ఒకే నేషన్ -ఒకే భాష, ఒకే నేషన్ - ఒకే టాక్స్, ఒకే నేషన్ - ఒకే రిలీజియన్, వంటి విధానం చూస్తున్నాం, అంటే ఇవన్నీ గమనిస్తే ఒక రకంగా కేంద్రం రాష్ట్రాల అస్తిత్వాన్ని దెబ్బ తీసే యోచనలో ఉన్నట్టు మనకి స్పష్టంగా కనిపిస్తుంది, ఒకే రకంగా హిందీ భాష ను బలవంతంగా రుద్దడం అని మనకు తెలుస్తుంది, అయితే బీజేపీ ప్రభుత్వం దక్షిణ భారతదేశంలో హిందీ బలంగా రుద్దుతున్నట్టు మనకి స్పష్టంగా కనిపిస్తుంది, 2019-20 బడ్జెట్ లో తమిళనాడు రాష్ట్రంలో కేంద్రీయ విద్యాలయాల్లో హిందీ టీచర్లు కు సుమారు 50 కోట్ల రూపాయలు కేటాయించింది, అదే తమిళ భాష కి ఏవి? నాన్ హిందీ రాష్ట్రాల్లో హిందీ ను ప్రమోట్ చేస్తున్నారు అని తమిళ నాడు ప్రభుత్వం కరాఖండిగా తేల్చి చెప్పేసింది, మనం నిజానికి చూస్తే ఏ భాష ద్వారా అయిన విద్య ను నేర్చుకోవచ్చు తమిళ నాడు అక్షరాస్యత చూస్తే 82 శాతం పైనే ఉంటుంది,జాతీయ అక్షాస్యత కేవలం 77 శాతం వరకూ ఉంటుంది, ఎంతో మంది మేధావులు, సైంటిస్ట్ లు, న్యాయమూర్తులు, గొప్ప గొప్ప వాళ్ళు వచ్చిన నెల అది, వాళ్ళు అందరూ మాతృ భాష, మరియు ఇంగ్లీష్ నేర్చుకొని వచ్చిన వాళ్ళే! నేడు హిందీ మాకు అవసరం లేదు అని తమిళ నాడు తేల్చి చెప్పేస్తుంది, స్వతంత్రం రాక పూర్వమే వాస్తవానికి భాష ప్రయుక్త రాష్ట్రాలుగా ఏర్పడాలని వాదన ఉండే, అయితే భాష పరంగా చూస్తే,1956 మొట్టమొదటి సారిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది, తరువాత రోజుల్లో కన్నడ, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, 1960 లో మహారాష్ట్ర నుండి గుజరాత్, 1966 హర్యానా నుండి పంజాబ్ లు ఏర్పడ్డాయి, మా భాష మా అంటూ పోరాటం చేసి మరి ఏర్పాటు చేసుకున్న రాష్ట్రాలు అవి, అలాంటి భాష పై మరో భాషను రుద్దాలని చూస్తే తిరుగుబాటు చేయడం కొత్తేమీ కాదు.

**బలవంతంగా రుద్దొద్దు:** వాస్తవానికి భిన్నత్వంలో ఏకత్వం గా ఉన్న మన దేశంలో హిందీ భాష ఎక్కువగా మాట్లాడడం జరుగుతుంది, ఇదే తరహా లో హిందీ నీ దక్షిణాది రాష్ట్రాల లో కూడా రుద్దాలని చూస్తున్నది నేడు ఉన్న కేంద్ర ప్రభుత్వం, అయితే భాష అనేది నేర్చుకునే వారికి ఐచ్చికంగా ఉండాలి, భాష అవసరం అనుకుంటే నేర్చుకోవాలి, ఉదాహరణ మన తెలుగు రాష్ట్రం లో చూస్తే హైదరాబాద్ లో తెలుగు వారు కూడా అత్యధికంగా హిందీ మాట్లాడటం మనం చూస్తూ ఉంటాము, బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ నుండి వలస వచ్చి ఇక్కడ స్థిర పడిన కుడా వాళ్ళు ద్రావిడ భాషలు అయిన , తెలుగు, తమిళ, మలయాళీ, వంటివి నేర్చుకోరు, కానీ మనం మాత్రం అన్నీ నేర్చుకోవాలి? హిందీ అతను తెలుగు రాష్ట్రం ఉంది కూడా తెలుగు నేర్చుకోడు? కానీ మనం వాడికి తెలుగు రాదు కాబట్టి మనమే హిందీ నేర్చుకొని వాళ్ళతో మాట్లాడటం చేస్తున్నాము, నిజానికి బలవంతంగా ఏ భాష ను వేరే వారిపై రుద్దటం సమంజసం కాదు అని చెప్పొచు, అవసరం వస్తే పొరుగు భాష నేర్చుకోవడం పెద్ద విషయం ఏమీ కాదు, నేడు ఆధునిక కాలంలో స్మార్ట్ కాలంలో క్షణాల్లో అన్నీ భాషలో సినిమాలు, భాషా లు నేర్చుకోవచ్చు, కాబట్టి వారి వారి రాష్ట్రాలు వారి ఐశ్చికంగా తీసుకునే హక్కు వారికి ఇస్తే బాగుంటుంది,

**జై హింద్**

# ఎమ్మెల్సీ సీట్ దక్కేదెవరికి?

■ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ ■ సొంత బలంతో 3 స్థానాలు గెలుచుకోనున్న కాంగ్రెస్ ■ ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెస్ నేతలు కూడా రేసులో కి ■ అవగాహనలో భాగంగా ఎంఐఎంకి ఒక స్థానం ఇచ్చే అవకాశం ■ పోటీ పడుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులలో సీటు దక్కేదెవరికి?



**విద్య వెంకట్**
**93916 18181**

తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఐదు ఖాళీ అవుతున్నాయి. వాటి ఎన్నికలకు ఎన్నికల షెడ్యూల్ కూడా విడుదలైంది. ఖచ్చితంగా ఆ అయిదు స్థానాల్లో నాలుగు కాంగ్రెస్ మద్దతు దారులకు దక్కనున్నాయి. ఆ నాలుగు స్థానాలు కోసం ఏకంగా 40 మంది వరకు ఆశావహులు క్యూ కడుతున్నారు. సామాజిక సమీకరణ వారీగా ఆ పోస్టుల కోసం కాంగ్రెస్లో విపరీతమైన పోటీ నెలకొంది. ఇప్పటి వరకు అవకాశం రాని నేతలు, ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన నేతలు, సీనియర్లు ముమ్మర ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఆ క్రమంలో అదృష్టం ఎవరిని వరిస్తుందనేది ఆసక్తి రేపుతోంది.

తెలంగాణలో అయిదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. మార్చి 3 న నోటిఫికేషన్ వెలువడనుండగా, మార్చి 20 న ఎన్నికలు, అదే రోజు ఫలితాలు వెలువడతాయి. అసెంబ్లీలో సంఖ్యాబలాలను బట్టి వాటి ఒక స్థానం బీఆర్ఎస్ ఖాయమైనా.. మిగిలిన నాలుగు కాంగ్రెస్ మద్దతుదారులకు దక్కనున్నాయి. దాంతో పలువురు ఆశావహులు ఎవరి స్థాయిల్లో వారు లాబీయింగ్ చేసుకుంటున్నారు.. బీసీ కులగణనను హైలెట్ చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఎమ్మెల్యేల నియామకంలో సామాజిక సమీకరణలకు ప్రాధాన్యత ఇవ్వడం ఖాయంగా కనిపిస్తుంది.

అసెంబ్లీలో కాంగ్రెస్ సంఖ్య బలం ఆధారంగా.. ఎమ్మెల్యే కోటా కింద ఉన్న ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో కాంగ్రెస్ మూడు స్థానాలను సులభంగా గెలుచుకోగలదు. మరో అదనపు సీటు గెలవాలంటే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోని చేరిన 10 మంది ఎమ్మెల్యేల మద్దతు కీలకం కానుంది. అయితే ఎంఐఎం, సీపీఐలు ఒక సీటును ఆశిస్తున్నాయి. కాంగ్రెస్తో పొత్తులో భాగంగా సీపీఐ ఒక్క సీటు కాంగ్రెస్ను అడుగుతుంది. దీనిపై కాంగ్రెస్ ఎలా స్పందిస్తుందనేది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ప్రస్తుతం ఖాళీ అవుతున్న ఒక్క స్థానంలో తమ అభ్యర్థికి సహకరించాలని ఎంఐఎం పట్టుబడితే% అవగాహనలో భాగంగా కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా? అనేది కూడా చూడాల్సి ఉంది.

ఎమ్మెల్సీలుగా ఉన్న మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, షేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్ల పదవీకాలం ఈ ఏడాది మార్చి 29తో ముగియనుంది. మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, షేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశంలు బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీలుగా గెలుపొందగా.. ఎంఐఎం నేత మీర్జా రియాజుల్ హాసన్ మాత్రం బీఆర్ఎస్ మద్దతుతో ఎంఐఎం సభ్యుడిగా శాసనమండలికి ఎన్నికయ్యారు. అసెంబ్లీలో కాంగ్రెస్కు సీపీఐ సభ్యుడితో కలిపి అధికారికంగా 66 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలను మినహాయిస్తే బీఆర్ఎస్కు 28 మంది ఎమ్మెల్యేలున్నారు. ఒక్క ఎమ్మెల్సీ సీటు గెలవడానికి 20 మంది ఎమ్మెల్యేల మొదటి ప్రాధాన్యత ఓట్లు అవసరం.

కాంగ్రెస్ ఈ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికకు సంబంధించి ఈ నెల 28న గాంధీ భవన్ లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనుంది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల కొత్త ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్లు ఈ కీలక సమావేశంలో ఏ నిర్ణయం తీసుకొంటారో అని నేతల్లో ఉత్కంఠ నెలకొంది. పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంఐఎం మద్దతుతో ఖాళీ కానున్న ఐదు స్థానాలలో నాలుగింటిని కచ్చితంగా కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ పావులు కదుపుతోంది .. అయితే ఎవరికి ఇవ్వాలని కాంగ్రెస్ తర్జన భర్జన పడుతుంది. మొత్తమ్మీద నాలుగు ఎమ్మెల్సీ స్థానాలకు తీవ్ర పోటీ నెలకొందని చెప్పొచ్చు, ఎందుకంటే కాంగ్రెస్ అధికారంలో కి రావడానికి కష్టపడ్డవారు కావొచ్చు, కార్పొరేషన్ పదవులలో అవకాశం రాని వారు, పార్టీ పదవులలో చోటు దక్కని వారు ఇలా చాలా మంది ఆశలు పెట్టుకున్నారు. అన్ని జిల్లాలలోని సీనియర్ నేతలు, పాత, కొత్త భేదం లేకుండా అందరూ సీరియస్ గా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేసి ఓడి పోయిన వారికి ఏడాది వరకు ఎలాంటి అవకాశాలు లేవని పార్టీ కండిషన్ పెట్టింది. కానీ ఇప్పటికే ఏడాది పూర్తి అయింది కాబట్టి వారు కూడా రేసులోకి వస్తున్నారు.

సామాజిక వర్గాల వారిగా నాలుగు స్థానాలకు 40మంది వరకు పోటీ పడుతున్నారని తెలుస్తుంది. అయితే బీసీ కులగణన జరగడం, తెలంగాణ లో 50 శాతం పైగా బీసీలు ఉన్న నేపథ్యంలో, బీసీలకే ఎక్కువ అవకాశం ఇవ్వాలని ఆ సామాజిక వర్గ నేతలు ఒత్తిడి తెస్తున్నారు. ఎస్సీ లకే అవకాశం ఇవ్వాలని ఆ సామాజిక నేతలు పట్టు పడుతున్నారు. ఎస్టీ నేతలకు ఇప్పటివరకు ప్రాధాన్యత దక్కలేదని, ఖచ్చితంగా చాన్స్ ఇవ్వాలని ఆ వర్గం నేతలు డిమాండ్ చేస్తున్నారు. మరో వైపు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు కూడా హై కామాండ్ పై ప్రెజర్ తెస్తుండటంతో హై కమాండ్ ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉందంట.

ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్ వంటి సీనియర్లు కూడా ఎమ్మెల్సీ పదవులు రేసులోకి రావడం ఉత్కంఠ రేపుతోంది. ఈ ముగ్గురు సీఎంకు అత్యంత సన్నిహితులు. హైకమాండ్ దగ్గర తమకున్న పలుకుబడితో వారు లాబీయింగ్ చేసుకుంటున్నారంట. ఇక మాజీ ఎమ్మెల్యేలు జగ్గారెడ్డి , జీవన్ రెడ్డి లాంటి వారు కూడా ట్రై చేస్తున్నారంట. మొత్తానికి 4 ఎమ్మెల్సీ పదవుల కోసం 40 మంది పోటీ పడుతుండటంతో.. ఆ లక్కీ ఫోర్ ఎవరనేది చూడాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## హెచ్‌డిఎఫ్‌సి లైఫ్‌కు ఎల్ ఏ సిపి విజన్ అవార్డ్

ముంబై భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థలలో ఒకటైన హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఎల్‌ఏసిపి విజన్ అవార్డ్స్ 23/24 ఆర్థిక ఏడాది లో దాని ఇంటిగ్రేటెడ్ రిపోర్ట్ మరియు వార్షిక నివేదికకు అవార్డును పొందినట్లు ప్రకటించింది. లీగ్ ఆఫ్ అమెరికన్ కమ్యూనికేషన్స్ ప్రొఫెషనల్స్ ఎల్‌ఎల్‌సి అందించే ఎల్‌ఏసిపి విజన్ అవార్డులు, వార్షిక నివేదికల కోసం అత్యంత ప్రజాదరణ పొందిన పోటీ వేదికలలో ఒకటి. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ నివేదికలను ఇంటిగ్రేటెడ్ రిపోర్ట్ మరియు వార్షిక నివేదిక విభాగాలు రెండింటిలోనూ నిర్ణయించి ప్రదానం చేశారు. ప్రతిష్టాత్మక సంస్థ ద్వారా కంపెనీకి ఇంటిగ్రేటెడ్ రిపోర్ట్ కోసం వరుసగా ఆరవ ప్లాటినం మరియు వార్షిక నివేదిక కోసం ఏడవ బంగారు అవార్డు లభించింది.

హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ & చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ నీరాజ్ షా మాట్లాడుతూ, "మేము ఈ అవార్డును వినయంతో అంగీకరిస్తున్నాము మరియు మా ప్రయత్నాలను గుర్తించినందుకు LACP విజన్ అవార్డులకు ధన్యవాదాలు. మాకు, ఇది మా ఉన్నతమైన ప్రమాణాలు మరియు ఆర్థిక నివేదికల అభ్యాసాన్ని కొనసాగించడానికి మరియు అన్ని వాటాదారులతో పారదర్శకతను కొనసాగించడానికి ఒక జ్ఞాపిక. ఈ ద్వంద్వ గుర్తింపుతో జీవిత బీమాదారుగా మా ప్రయాణం మరింత బలపడింది. ఇన్సూరెన్స్ ఇండియా వైపు మా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నప్పుడు ఇది మమ్మల్ని ప్రేరేపించడంలో చాలా దూరం వెళ్తుందని మేము విశ్వసిస్తున్నాము." అన్నారు.




### ఈవారంలో సామ్‌సంగ్

## మూడు గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు



గురుగ్రామ్ సామ్ సంగ్ వచ్చే వారం భారత దేశంలో మూడు కొత్త గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్ ఫోన్ లను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. గెలాక్సీ ఎ భారతదేశంలో సామ్సంగ్ యొక్క అత్యంత విజయవంతమైన స్మార్ట్ ఫోన్ సిరీస్, సామ్ సంగ్ ప్రతి సంవత్సరం లక్షలాదిగా ఈ ఫోన్లను విక్రయిస్తుంది. కొత్త గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్ ఫోన్‌లు గత సంవత్సరం విడుదల చేసిన గెలాక్సీ ఎ 35 మరియు గెలాక్సీ ఎ 55 స్మార్ట్ ఫోన్ లకు వారసులుగా ఉంటాయి. యువ వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్ ఫోన్ లు కొత్త డిజైన్, మెరుగైన మన్నిక మరియు అధునాతన భద్రతను కలిగి ఉంటాయి, ఇవి సౌకర్యవంతమైన మరియు సురక్షితమైన వినియోగదారు అనుభవాన్ని నిర్ధారిస్తాయి. సంవత్సరాలుగా, సామ్సంగ్ గెలాక్సీ ఎ సిరీస్కు తమవైన రీతిలో ప్రతిష్టాత్మక ఫీచర్లను పరిచయం చేసింది, దాని తాజా ఆవిష్కరణలను విస్తృత శ్రేణిలో వినియోగదారులకి చేరువ చేయటంలో సహాయపడుతుంది. మూడు కొత్త గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్ ఫోన్ ల విడుదల, సంప్రదాయాన్ని కొనసాగించటంతో పాటుగా భారతీయ వినియోగదారులకు ఎంచుకునేందుకు మరిన్ని అవకాశాలను అందిస్తుంది.

## అధిక ప్రోటీన్ కలిగిన చిరుతిండి బాదంపప్పులు




ప్రపంచ ప్రోటీన్ దినోత్సవం సందర్భంగా, ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా సహకారంతో నిర్వహించిన కొత్త యు గోవ్ సర్వేలో, ఎక్కువ మంది భారతీయులు శక్తిని అందించడంలో మరియు బలమైన రోగనిరోధక వ్యవస్థను నిర్వహించ డంలో ప్రోటీన్ యొక్క ముఖ్యమైన పాత్రను గుర్తించారని తేలింది. భారతదేశంలోని 17 నగరాల్లో 4,300 మంది స్పందనదారులతో నిర్వహించిన ఈ సర్వేలో, ప్రతి ముగ్గురు భారతీయులలో ఇద్దరు (65%) బాదంపప్పులను అధిక ప్రోటీన్ కలిగిన చిరుతిండిగా గుర్తించారని, లక్నో (38%), తిరువనంతపురం (37%), కోయంబత్తూర్ (34%), గౌహతి (34%) మరియు ఇండోర్ (31%) వంటి టైర్ 2 నగరాల్లో సైతం ఈ గుర్తింపు ఉందని తేలింది.

ఆసక్తికరంగా, ఈ నగరాల్లో గుర్తింపు స్థాయిలు మెట్రోపాలిటన్ ప్రాంతాలలో ఉన్న వాటి కంటే ఎక్కువగా ఉన్నాయి, ఇది పట్టణ కేంద్రాలకు మించి ప్రోటీన్-అధికంగా కలిగిన స్నాక్ గా బాదం యొక్క విస్తృత ఆమోదాన్ని సూచిస్తుంది. భారతదేశంలోని టాప్ ఐదు ప్రోటీన్ ఎంపికలలో బాదం స్థానం పొందిందని సర్వే వెల్లడించింది. ప్రోటీన్ యొక్క సహజ వనరుగా బాదంను గుర్తించారు. ముఖ్యంగా కాలిఫోర్నియా బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, డైటరీ ఫైబర్, మెగ్నీషియం, పొటాషియం మరియు జింక్ తో సహా 15 ముఖ్యమైన పోషకాలు ఉంటాయి.

కొత్త సర్వే ఫలితాలపై పోషకాహార నిపుణురాలు డాక్టర్ రోహిణి పాటిల్ మాట్లాడుతూ "ఈ ప్రపంచ ప్రోటీన్ దినోత్సవం నాడు, ప్రోటీన్ ఒక కీలకమైన పోషకం అని నేను నొక్కి చెప్పాలనుకుంటున్నాను. భారతీయ వినియోగదారులు దాని ప్రయోజనాల గురించి ఎక్కువగా తెలుసుకుంటున్నారు. బాదం, ప్రోటీన్ యొక్క అత్యంత సహజ వనరులలో ఒకటి, కండరాల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది, బ్రేక్ ఫాస్ట్ బౌల్స్, సలాడ్ లు, స్మూతీలు లేదా ఇంట్లో తయారుచేసిన ఎనర్జీ బార్ లలో సులభంగా జోడించవచ్చు" అని అన్నారు.

కండరాల పునరుద్ధరణలో బాదం పాత్ర గురించి న్యూఢిల్లీలోని మ్యాక్స్ హెల్త్ కేర్, డైటెటిక్స్ రీజినల్ హెడ్ రితికా సమద్దర్ మాట్లాడుతూ, " కండరాలు కోలుకోవడానికి, కండరాల నొప్పిని తగ్గించడానికి మరియు ఇంటెన్సివ్ వ్యాయామం సమయంలో కండరాల పనితీరును మెరుగుపరచడానికి బాదం సహాయపడుతుందని ఒక అధ్యయనం తెలిపింది. బాదం పప్పులను దాని గొప్ప పోషక ప్రొఫైల్ కోసం మాత్రమే కాకుండా, చిరుతిండిగా దాని ఆరోగ్యకరమైన ప్రయోజనాల కోసం కూడా సిఫార్సు చేస్తున్నాను.." అని అన్నారు.

## ఎనర్జీ యమహా ఐకానిక్ లోగో - "ది కాల్ ఆఫ్ ది బ్లూ"



2025 సీజన్ కోసం మాన్స్టర్ ఎనర్జీ యమహా మోటోజీపి జట్టుకు అధికారిక స్పాన్సర్ గా తన నిరంతర భాగస్వామ్యాన్ని ప్రకటించడానికి ఇండియా యమహా మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ సంతోషిస్తోంది. దేశంలో మోటోజీపి రేసింగ్‌కు పెరుగుతున్న ప్రజాదరణకు ఇండియా యమహా మోటార్ నిబద్ధతను ఈ నిర్ణయం నొక్కి చెబుతుంది, అదే సమయంలో ఈ ఎలైట్ క్రీడకు తన మద్దతును పునరుద్ఘాటిస్తుంది.

2024 సీజన్లో ప్రారంభమైన ఈ సహకారం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మోటార్ సైకిల్ ఔత్సాహికులలో "ది కాల్ ఆఫ్ ది బ్లూ" బ్రాండ్ ప్రచారాన్ని స్థాపించడానికి కంపెనీ వ్యూహాత్మక బ్రాండ్ నిర్మాణ వ్యాయామంలో ఒక భాగం.

ఈ భాగస్వామ్యానికి నిదర్శనంగా, యమహా యొక్క ప్రశంసలు పొందిన బ్రాండ్ ప్రచారం ఐకానిక్ లోగో – "ది కాల్ ఆఫ్ ది బ్లూ" లోగో ఈ సీజన్ అంతటా ఫాబియో క్వార్టరారో మరియు అలెక్స్ రిన్స్ బైక్ ల ముందు ఫెండర్లపై ప్రముఖంగా కనిపిస్తుంది. 2025 లివరీతో పాటు, ప్రఖ్యాత లోగో యూనిట్ మాన్స్టర్ ఎనర్జీ యమహా మోటోజీపి రైడర్స్ రేసింగ్ సూట్లు, జట్టు జెర్సీలు మరియు అధికారిక మర్చండైజ్ లతో సహా ఇతర ప్రమోషనల్ మెటీరియల్లపై కూడా కనిపిస్తుంది.

'ది కాల్ ఆఫ్ ది బ్లూ' బ్రాండ్ ప్రచారం ఇప్పటికే భారతదేశం అంతటా యువ యమహా అభిమానులతో లోతుగా ప్రతిధ్వనించింది, వారి ఆకాంక్షలు మరియు స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. మోటోజీపి యొక్క ప్రపంచ వేదికపై ప్రచార లోగోను ప్రదర్శించడం ద్వారా, ఇండియా యమహా మోటార్ తన అభిమానులతో సంబంధాన్ని పెంచుకోవడం, రేసింగ్ యొక్క థ్రిల్ ను మరియు యమహా వారసత్వాన్ని మరింత ఉత్సాహంతో స్వీకరించడానికి వారిని ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుంది.

మోటోజీపి అనేది ప్రీమియర్ మోటార్ సైకిల్ రేసింగ్ ఛాంపియన్షిప్ మరియు ప్రపంచంలోని అతిపెద్ద క్రీడా దృశ్యాలలో ఒకటి. రేసింగ్ ఔత్సాహికులకు అత్యంత శక్తివంతమైన మరియు వేగవంతమైన బైక్‌లను అలాగే గ్రహం మీద అత్యంత నైపుణ్యం కలిగిన రైడర్లను చూడటానికి ఇది ఒక ఉత్తేజకరమైన వేదిక.

మోటోజీపిలో యమహాకు సుదీర్ఘమైన మరియు విజయవంతమైన చరిత్ర మరియు 500 కంటే ఎక్కువ గ్రాండ్ ప్రిక్స్ విజయాల గొప్ప వారసత్వం ఉంది.

## బ్లాక్ ఫ్రైడే: భారీ నష్టాల్లో సూచీలు

### సెన్సెక్స్ 1400 పాయింట్లు, నిఫ్టీ 400 పాయింట్ల నష్టం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, బ్యాంకింగ్, ఐటీ స్టాక్స్లో అమ్మకాల ఒత్తిడి కారణంగా సూచీలు భారీగా పతనమయ్యాయి. సెన్సెక్స్ 1400 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 22,200 దిగువకు చేరింది. స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ షేర్లలోనూ అమ్మకాలు వెల్లువెత్తాయి. ఆసియా మార్కెట్లలో సియోల్, టోక్యో, షాంఘై, హాంకాంగ్ షేర్లు భారీ నష్టాల్లో ముగిశాయి. మదుపర్ల సంపద దాదాపు రూ.9 లక్షల కోట్లు ఆవిరైంది. బీఎస్ ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.384 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 74,201.77 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,612.43) నష్టాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 73,141.27 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1414.33 పాయింట్ల నష్టంతో 73,198.10 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 420.35 పాయింట్ల నష్టంతో 22,124.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 33 పైసలు కోల్పోయి 87.51 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంక్ మినహా మిగిలిన అన్ని షేర్లు నష్టాల్లో ముగిశాయి. టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్టెల్, ఇన్ఫోసిస్ షేర్లు భారీగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2874 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**నష్టాలకు కారణాలు ఇవే..**

అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైనప్పటినుంచి స్టాక్ మార్కెట్ లో అనిశ్చితి కొనసాగుతోంది. ఎప్పటికప్పుడు ట్రంప్ చేస్తున్న టారిఫ్ ప్రకటనలు వాణిజ్య యుద్ధ భయాలు రేపుతున్నాయి. మెక్సికో, కెనడాపై విధించిన సుంకాలు మార్చి 4 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తాజాగా చైనాపై అదనంగా మరో 10 శాతం సుంకం విధిస్తానని ట్రంప్ ప్రకటించడం గమనార్హం. చైనాపై సుంకాలూ అదేరోజు నుంచి అమలవుతాయని పేర్కొన్నారు. ఈయూపైనా 25 శాతం సుంకాలు వేస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనలు మదుపర్లలో ఆందోళనకు కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

దేశీయ బ్యాంకుల నాలుగో త్రైమాసిక ఫలితాలు బలహీనంగా నమోదుకావొచ్చన్న అంచనాలు కూడా మార్కెట్ పతనానికి మరో కారణమని



అనలిస్టులు చెబుతున్నారు. ఇప్పటికే క్యూ3 ఫలితాలు నిరాశపరిచిన నేపథ్యంలో క్యూ4కు సంబంధించిన తాజా అంచనాలు మరింత ఆందోళనలోకి నెట్టేశాయి.

ఈక్విటీ మార్కెట్లో విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతు న్నాయి. ఇన్నాళ్లూ ఎఫ్ఐఐలు అమ్మకాలకు దిగినా.. డీఐఐలు మన మార్కెట్లను నిలబెట్టాయి. అయితే, ఎఫ్ ఐఐల విక్రయాలు కొనసాగుతుం డడంతో డీఐఐలు సైతం కొనుగోళ్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారని విశ్లేషకులు చెబుతు న్నారు. చైనా ఈ మధ్య ప్రైవేటు వ్యాపారులకు అనుకూలంగా వ్యవహరిస్తుండడంతో ఎఫ్ఐఐలు చైనాకు తరలిపోతున్నాయని అనలిస్టులు అభిప్రాయపడుతున్నారు. చైనా స్టాక్స్ తక్కువ వాల్యూయేషన్స్‌లో లభిస్తుండడం, చైనా ఎకానమీ బలంగా పుంజుకొంటుందన్న అంచనాలు ఇందుకు కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## 'పీపుల్స్ ఎయిర్ లైన్ ఆఫ్ ది ఇయర్'గా శ్రీలంకన్ ఎయిర్ లైన్స్




కొలంబో: భారతదేశంలోని తెలంగాణలోని ప్రీమియర్ డిజిటల్ బిజినెస్ ఛానల్ అయిన హైబిజ్ టీవీ అందిస్తోన్న హైబిజ్ టీవీ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025లో శ్రీలంకన్ ఎయిర్ లైన్స్ 'ఉత్తమ పీపుల్స్ ఎయిర్లైన్ ఆఫ్ ది ఇయర్'గా ఎంపికైంది. ఈ అవార్డులు తెలంగాణలోని వివిధ రంగాలలో వ్యాపారాలు సాధించిన అద్భుతమైన విజయాలను గుర్తిస్తాయి, దీనికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ మద్దతు ఇస్తున్నాయి.

ఈ తాజా ప్రశంస భారతదేశంలో మరియు దాని భారతీయ కస్టమర్లలో శ్రీలంకన్ ఎయిర్లైన్స్‌కు ఉన్న అపూర్వ ప్రజాదరణను ప్రతిబింబిస్తుంది. శ్రీలంకన్ ఎయిర్ లైన్స్ యొక్క భారతదేశం, బంగ్లాదేశ్ & నేపాల్ రీజినల్ మేనేజర్ ఫవ్జాన్ ఫరీద్ ఈ అవార్డు గురించి తన సంతోషాన్ని పంచుకుంటూ, "తెలంగాణ రాష్ట్రంలో పీపుల్స్ ఎయిర్‌లైన్ ఆఫ్ ది ఇయర్‌గా గుర్తింపు పొందడం కంటే మా సేవా నైపుణ్యానికి మెరుగైన ధృవీకరణను మేము అడగలేము.

శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్ భారతదేశం నుండి అతిపెద్ద అంతర్జాతీయ క్యారియర్‌లలో ఒకటిగా తన స్థానాన్ని బలోపేతం చేసుకుంటూనే ఉంది, ఈ గుర్తింపు మాకు సేవల యొక్క ప్రతి అంశంలో, అంటే కనెక్టివిటీ, సౌలభ్యం లేదా భారతదేశంలోని మా కస్టమర్లకు అసాధారణమైన ఆన్బోర్డ్ అనుభవం అయినా మా పరిమితులను అధిగమించడానికి స్ఫూర్తినిస్తుంది" అని అన్నారు.

## హ్యుందాయ్ మోటర్ ఇండియా ఫౌండేషన్ 'ఆర్ట్ ఫర్ హోప్ - సీజన్ 4'




న్యూఢిల్లీ 5: హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ సీఎస్ఆర్ విభాగం అయిన హ్యుందాయ్ మోటర్ ఇండియా ఫౌండేషన్ దాని ప్రధాన కళా కార్యక్రమం – 'ఆర్ట్ ఫర్ హోప్' యొక్క నాల్గవ సీజన్ను ప్రారంభించింది.

మూడు రోజుల కళ మరియు సంస్కృతి ఉత్సవంలో భారతదేశం అంతటా 15 రాష్ట్రాల నుండి గ్రాంట్ గెలుచుకున్న 50 మంది కళాకారులు మరియు ఆర్ట్ కలెక్టివ్స్ కు మొత్తం రూ. 60 లక్షల గ్రాంట్‌తో సత్కరి స్తారు. కళాత్మక వ్యక్తీకరణను ప్రోత్సహించే 'ఆర్ట్ ఫర్ హోప్' కార్యక్రమం, కళాత్మక ప్రతిభను పెంపొందించడం, దేశం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటం మరియు సృజనా త్మకత సామాజిక పురోగతికి తోడ్పడే బ,ˇవి ష్ˇ య తˇ ు న ు పెంపొందించడంలో నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

గ్రాంట్ గ్రహీతలలో 40మంది వ్యక్తిగత కళాకారులు ఉన్నారు, వీరిలో 5 దివ్యాంగుల గ్రాంట్లు మరియు 10 కళా కలెక్టివ్స్ ఉన్నాయి.

'ఆర్ట్ ఫర్ హోప్' నాల్గవ సీజన్ను న్యూఢిల్లీలోని ట్రావెన్ కోర్ ప్యాలెస్‌లో హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్సూ కిమ్, హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ ట్రస్టీ గోపాలకృష్ణన్ సిఎస్ హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్యా కార్పొరేట్ వ్యవహారాల ఫంక్షన్ హెడ్ శ్రీ జియోంగిక్ లీ మరియు హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ కార్పొరేట్ కమ్యూనికేషన్ & సోషల్ వర్టికల్ హెడ్ శ్రీ పునీత్ ఆనంద్ సమక్షంలో భారత ప్రభుత్వ సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెఖావత్ ప్రారంభించారు. 'ఆర్ట్ ఫర్ హోప్' ప్రాముఖ్యత గురించి భారత ప్రభుత్వ కేంద్ర సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ మాట్లాడుతూ, "కళకు సంస్కృతులు మరియు సమాజాలను ప్రేరేపించే, విద్యావంతు లను చేసే మరియు ఏకం చేసే శక్తి ఉంది. 'ఆర్ట్ ఫర్ హోప్' అనేది హ్యుందాయ్ మోటర్ ఇండియా ఫౌండేషన్ చేపట్టిన ప్రశంసనీయమైన కార్యక్రమం, ఇది కళాకారులకు మద్దతు ఇవ్వడమే కాకుండా భారత దేశ విభిన్న సాంస్కృతిక వ్యక్తీకరణలను సంరక్షిస్తుంది మరియు ప్రోత్సహిస్తుంది. ఉద్భవిస్తున్న మరియు తక్కువ ప్రాతినిధ్యం ఉన్న కళాకారులకు సాధికారత కల్పించడం ద్వారా, ఈ కార్యక్రమం సాంప్రదాయ మరియు సమకాలీన కళలు అభివృద్ధి చెందుతూనే ఉంటాయని నిర్ధారిస్తుంది. కళను పెంపొందించడంలో హ్యుందాయ్ మోటర్ ఇండియా అంకితభావం దేశ నిర్మాణం పట్ల వారి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని అన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఎలక్ట్రామా 2025

గ్రేటర్ నోయిడా – ఇండియన్ ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రోనిక్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ నిర్వహించిన ఎలక్ట్రామా 2025 16వ ఎడిషన్ ఎలక్ట్రికల్ మరియు అనుబంధ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ కోసం ప్రీమియర్ అంతర్జాతీయ ప్లాట్ ఫాంగా తన స్థానాన్ని పునః శక్తివంతం చేసి విజయవంతంగా ముగించింది. ఈ ఎడిషన్ గత రికార్డ్స్ ను బద్దలు కొట్టింది, 1,000ం ఎగ్జిబిటర్స్, 400,000ం వ్యాపార సందర్శకులను ఆకర్షించింది. $20 బిలియన్ వ్యాపార సందేహాలను ఉత్పన్నం చేసింది– ఇది కార్యక్రమం యొక్క స్థాయి, ప్రభావం మరియు అంతర్జాతీయ ఆకర్షణకు నిదర్శనంగా నిలిచింది.

ఎలక్ట్రామా2025 పరిశ్రమ పాల్గొనడానికి ఒక ముఖ్యమైన వేదికగా అభివృద్ధి చెందింది, ప్రభావవంతమైన B2B సమావేశాలను, అవగాహనతో కూడిన నాయకత్వపు సమావేశాలను మరియు అంతర్జాతీయ మరియు భారతదేశపు భాగస్వాములను ఐక్యం చేసే నిర్మాణాత్మకైన పాలసీ సంభాషణలను చూపించింది.

ఈ కార్యక్రమం 15,000కి పైగా B2B సమావేశాలను విజయవంతంగా నిర్వహించింది మరియు 80 దేశాల నుండి 500కి పైగా అంతర్జాతీయ బయ్యర్లను ఆకర్షించింది, అంతర్జాతీయ ఎలక్ట్రికల్ వ్యవస్థలో నమ్మకమన భాగస్వామిగా భారతదేశపు హోదాను దృఢతరం చేసింది.

న్యూ ఎనర్జీస్ పెవిలియన్ విడుదల చేయడం ఈ ఏడాది అతి పెద్ద ఆకర్షణగా చెప్పవచ్చు. బ్యాటరీ స్టోరేజ్, EV ఛార్జింగ్ మౌలిక సదుపాయం, డిజిటల్ ఎనర్జీ, సోలార్ మాడ్యూల్స్, సోలార్ ఇన్వెర్టర్స్, మరియు ఇంకా ఎన్నో వాటిలో కొత్త టెక్నాలజీలను చూపించింది.

సుస్థిరమైన మరియు భవిష్యత్తుకు సంసిద్ధమైన ఎనర్జీ పరిస్థితి వైపుగా భారతదేశం వేగంగా అడుగులు వేయడాన్ని ఈ ప్రత్యేకమైన పెవిలియన్ చూపించింది.




ఎలక్ట్రామా 2025లో మంత్రి బచీర్ కామారా, ఉప మంత్రి, గినియా మాట్లాడుతూ "శక్తి మరియు డిజిటలీకరణలో భారతదేశపు పురోగతులు గినియా వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల కోసం విలువైన అవగాహనను అందిస్తు న్నాయి. భారతదేశంతో సహకారాలను శక్తివంతం చేయడం మా ఎలక్ట్రిసిటి వ్యవస్థను మెరుగు పరచడంలో సహాయపడటానికి మరియు వినూత్నమైన పరిష్కారాలను అనుసరించడానికి మాకు సహాయపడతాయి. ELECRAMA వంటి ప్లాట్ ఫాంస్ ఆధునిక టెక్నాలజీలను అన్వేషిం చడానికి, పరిశ్రమ నాయకులతో పాల్గొనడానికి, పునరుత్పాదక శక్తిలో ఉత్తమమైన పద్ధతులను, విద్యుద్దీకరణ, మరియు కార్బన్ ఫుట్ ప్రింట్ తగ్గింపును అర్థం చేసుకోవడానికి అమోఘమైన అవకాశాన్ని అందిస్తాయి. ఇటువంటి కార్య క్రమాలు అంతర్జాతీయ భాగస్వామాలను ప్రోత్సహించడంలో కీలకం, భారతదేశపు నైపుణ్యత నుండి నేర్చుకోవడానికి మరియు మన దేశపు వృద్ధిని ప్రోత్సహించే సుస్థిరమైన శక్తి పరిష్కారాలను అమలు చేయడానికి మాకు అవకాశం ఇస్తాయి. భారతదేశపు విజయాలను వినియోగించడానికి మరియు ఉజ్జ్వలమైన, మరింత శక్తి-సురక్షితమైన భవిష్యత్తు కోసం కలిసికట్టుగా పని చేయడానికి ఇది సరైన సమయంగా మేము విశ్వసిస్తాం." అని అన్నారు.

ELECRAMA 2025లో నాలుగు అంగీకార పత్రాల పై సంతకాలు కూడా జరిగాయి, శక్తి మరియు ఎలక్ట్రికల్ రంగంలో పరివర్తనతో కూడిన సహకారాలకు ఇవి పునాది వేసాయి.

వినూత్నత, పరిశ్రమ భాగస్వామాలు మరియు ఆధునిక శక్తి పరిష్కారాలను ప్రోత్సహించడంలో ఈ ఒప్పందాలు గణనీయమైన చర్యను సూచిస్తున్నాయి.

## మెడ్ట్రానిక్ మరియు ఫిలిప్స్ భాగస్వామ్యం




గుర్గావ్ - వైద్య సాంకేతికతలో అగ్రగామి అయిన మెడ్ట్రానిక్, ఆరోగ్య సాంకేతికతలో అగ్రగామి అయిన ఫిలిప్స్, స్ట్రక్చరల్ హార్ట్ డిసీజెస్ కోసం అధునాతన ఇమేజింగ్ టెక్నిక్‌లపై కార్డియాలజిస్టులు, రేడియాలజిస్టులకు అవగా హన కల్పించడానికి, శిక్షణ ఇవ్వడానికి భారతదేశంలో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేస్తున్నట్లు ప్రకటించాయి. ముఖ్యంగా ఎండ్-స్టేజ్ రీనల్ డిసీజ్ (ఈఎస్ఆర్డీ) రోగులకు సేవలందించడంలో ఎకోకార్డియో గ్రఫీ (ఎకో), మాగ్నెటిక్ రెసొనెన్స్ ఇమేజింగ్ (ఎంఆర్ఐ) వంటి మల్టీ-మోడాలిటీ ఇమేజింగ్లో 300 మందికి పైగా వైద్యుల నైపుణ్యాన్ని పెంచడాన్ని ఈ భాగస్వామ్యం లక్ష్యంగా పెట్టుకుంది,.

ఈ శిక్షణ కార్యక్రమం ప్రఖ్యాత అంతర్జాతీయ, భారతీయ నిపుణుల మార్గదర్శ కత్వంలో ఫిలిప్స్ అత్యాధునిక అల్ట్రాసౌండ్, ఎంఆర్ ఐ వ్యవస్థలపై అందించే ఆచరణాత్మక అనుభవంతో కూడిన బోధనా సెషన్లను మిళితం చేస్తుంది.

ఈ విద్యాత్మక వర్క్షాప్లకు సంబంధించి స్ట్రక్చరల్ హార్ట్ విధానాలలో స్పెషలైజేషన్ కలిగిన 15 కీలక వైద్య సంస్థలు గుర్తించబడ్డాయి. ఈ భాగస్వామ్యం గురించి మెడ్ట్రానిక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, వైస్ ప్రెసిడెంట్ మన్దీప్ సింగ్ కుమార్ మాట్లాడుతూ, "ఈ వినూత్న శిక్షణా కార్యక్రమాన్ని అమలులోకి తీసుకురావడానికి ఫిలిప్స్తో భాగస్వామ్యం కుదుర్చుకోడానికి మేం సంతోషిస్తున్నాం.

ఈ భాగస్వామ్యం రోగుల ఫలితాలను మెరుగు పరచడంలో, ముఖ్యంగా దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి, ఈ ఎస్ ఆర్డీ ఉన్నవారికి మా నిరంతర నిబద్ధ తలో ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది.

ప్రత్యేక శిక్షణ, అధునాతన ఇమేజింగ్ పరిష్కారాలను అందించడం ద్వారా, ఆరోగ్య సంరక్షణ నిపుణులకు టీఏవీఐ (ట్రాన్స్కా థెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్) విధానాల కచ్చితత్వాన్ని పెంచడానికి, అంతిమంగా రోగి సంరక్షణను మెరుగుపరచడానికి అవసరమైన సాధనాలతో సన్నద్ధం చేయడమే మా లక్ష్యం" అని అన్నారు.

## ఏకమైన ఏఎస్‌ఏఐ, ఏఐజిఎఫ్‌లు

ముంబై : ఆఫ్‌షోర్ సంస్థల అక్రమ బెట్టింగ్ మరియు జూదం ప్రకటనలపై పెరుగుతున్న ఆందోళనలను పరిష్కరించడానికి ఒక ముఖ్యమైన చర్యగా, అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జనవరి 2, 2025 నుండి అమలులోకి వచ్చేలా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్, ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ మరియు ఈ-గేమింగ్ ఫెడరేషన్ తో ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది.

ఏఎస్‌ఏఐ మరియు ఆన్ లైన్ గేమింగ్ పరిశ్రమ సమాఖ్యల మధ్య ఒప్పందం, ఆఫ్ షోర్ బెట్టింగ్ మరియు జూదం ప్రకటనలను సంబంధిత మంత్రిత్వ శాఖలకు స్క్రీనింగ్ చేయడం మరియు నివేదించడంపై దృష్టి పెడుతుంది. ఏఎస్‌ఏఐ కోడ్ ను ఉల్లంఘించే అవకాశం ఉన్న రియల్-మనీ గేమింగ్ ప్రకటనలను కూడా సెల్ స్క్రీన్ చేసి ప్రాసెస్ చేస్తుంది.

ఏఎస్‌ఏఐ సీఈఓ మరియు సెక్రటరీ జనరల్ మనీషా కపూర్ మాట్లాడుతూ "దేశంలోని చాలా ప్రాంతాలలో జూదం ప్రకటనలు నిషేధించబడినందున, అలాంటి ప్రకటనలపై అవసరమైన చర్యల కోసం నియంత్రణ సంస్థలకు ఏఎస్‌ఏఐ నివేదించాలనుకుంటోంది. స్వీయ-నియంత్రకంతో కలిసి పనిచేయడం అనే గేమింగ్ అసోసియేషన్ల చురుకైన కార్యక్రమాన్ని మేము స్వాగతిస్తున్నాము" అని అన్నారు.

ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్ సీఈఓ నీల్ కాస్టెలినో మాట్లాడుతూ "ఆన్‌లైన్ గేమింగ్ ముసుగులో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు నిర్వహిస్తోన్న ప్లాట్‌ఫారమ్‌ల బారిన పడకుండా భారతీయార్ ఎంజి పరిశ్రమలో బాధ్యతా యుతమైన ప్రకటనల పద్ధతులను భారతీయ వినియోగదారులు ప్రోత్సహి స్తారని మేము ఆశిస్తున్నాము" అని అన్నారు.

## వ్యవసాయ సామర్థ్యాలను వెలికితీసేలా మహిళా సాధికారత



వ్యవసాయంలో చురుగ్గా పాలుపంచుకుంటున్నప్పటికీ భారతదేశంలోని చాలా మటుకు గ్రామాల్లో మహిళలు తమ కుటుంబ వ్యవసాయ భూముల నుంచి గౌరవప్రదమైన ఆదాయాన్ని అందుకునే పరిస్థితి ఎక్కువగా ఉండదు. అయినప్పటికీ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చడానికి తమ తమ భర్తలు నగరాలకు వలస వెళ్లినప్పుడు, కుటుంబ సాగుభూముల భారంలో అత్యధిక భాగాన్ని మోస్తూ వారు భారతదేశపు అగ్రి ఎకానమీలో గుర్తింపు లేని హీరోలుగా పాటుపడుతూనే ఉన్నారు. భారతదేశంలో కీలకమైన వ్యవసాయ రంగం గత దశాబ్దకాలంగా గణనీయంగా వృద్ధి చెందింది. సాగు రంగానికి దేశ జీడీపీలో సుమారు 20 శాతం వాటా ఉంది.

దేశీయంగా పనిచేస్తున్న వారిలో దాదాపు 45 శాతం మందికి ఉపాధి కల్పిస్తోంది. ఇందులో దాదాపు సగం మంది మహిళలే ఉంటారు. ఉద్యోగాలు చేస్తున్న మహిళల్లో దాదాపు 80 శాతం మంది మహిళలు వ్యవసాయంలోనే ఉంటున్నారు.

కుటుంబపు ఆదాయాలను మెరుగుపర్చుకోవడంతో పాటు ఈ మహిళలకు ఇంటి పనులను నిర్వర్తించాల్సిన బాధ్యతలు కూడా ఉంటాయి. ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తున్నప్పటికీ లింగపరమైన చిన్న చూపు, సామాజిక ఆంక్షలు, సాంప్రదాయకంగా పోషించాల్సిన బాధ్యతల భారాలు మొదలైన వాటి కారణంగా వ్యవసాయ పరిజ్ఞానం, సాంకేతికత మహిళలకు అంతగా అందుబాటులో ఉండటం లేదు.

దీంతో ఉత్పాదకత తక్కువగా ఉంటోంది. 2023-24 పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) ప్రకారం 7 ఏళ్లు పైబడిన గ్రామీణ ఆడవారిలో అక్షరాస్యత రేటు 70.4 శాతంగా ఉండగా, గ్రామీణ పురుషుల్లో 84.7 శాతం, పట్టణ ప్రాంత మహిళల్లో 84.9 శాతంగా ఉంది.

2020 మే నాటి అగ్రికల్చరల్ వేజెస్ ఇన్ ఇండియా (ఏడబ్ల్యూఐ) నివేదిక ప్రకారం వ్యవసాయంలో మహిళల భాగస్వామ్యం పెరుగుతున్నది.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
GHMC
సరూర్ నగర్ సర్కిల్-5
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.26/EE5/SRNR/GHMC/2024-25, తేది: 28-02-2025
పని పేరు: (9) పనుల సంఖ్య కోసం "సిసి, బిటి రోడ్లు, మరియు ఎస్‌డబ్ల్యుడి పనులు" అంచనా వ్యయం : 423.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 07-03-2025 మ॥ 3.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ కె. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్ నగర్ సర్కిల్ - 5, GHMC, సెల్: 9989930602. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా http://www.eprocurement.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్ నగర్ సర్కిల్-5, GHMC
DIPR.RO.No.10736-PP/CL/Advt/1/2024-25 , Dt: 28-02-2025

# అమెరికాను కుదిపేసిన సెక్స్ కుంభకోణం

వాషింగ్టన్ అమెరికాను కుదిపేసిన సెక్స్ కుంభకోణాన్ని ట్రంప్ సర్కారు మరోసారి తెర పైకి తెచ్చింది. ప్రముఖ పెట్టుబడిదారుడు జెఫ్రీ ఎప్ స్టీన్ పాల్పడిన ఈ దారుణానికి సంబంధించిన కీలక పత్రాలను ఆ దేశ జస్టిస్ డిపార్ట్మెంట్ విడుదల చేసింది. దీనికి 'ది ఎప్ స్టీన్ ఫైల్స్: ఫేజ్ 1' అని పేరు పెట్టింది. ఇప్పటికే పలు విడతలుగా ఈ కుంభకోణంలోని ఫైల్స్ బహిర్గతం అయ్యాయి. తాజాగా వెల్లడైన వాటిలో కొన్ని కొత్త అంశాలున్నాయి. కాంటాక్ట్ లిస్ట్ జాబితా, ఫ్లైట్ లాగ్ సమాచారం, అతడికి వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలు ఉన్నాయి. తాజా జాబితాలో ఇంగ్లిష్ రాక్బ్యాండ్ రోలింగ్ స్టోన్ సభ్యుడు మైక్ జాగర్, ప్రముఖ పాప్ గాయకుడు మైఖేల్ జాక్సన్, యాక్టర్ అలెక్ బాల్డ్ విన్, అమెరికా ఆరోగ్యశాఖ మంత్రి ఆర్ఎఫ్ కెన్నడీ జూనియర్ తల్లి ఎథెల్ కెన్నడీ, న్యూయార్క్ మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమో, సూపర్ మోడల్ నవోమీ క్యాంప్బెల్ వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. ఇక కెన్నడీ కుటుంబానికి చెందిన కెర్రీ, టెడ్, డొనాల్డ్ ట్రంప్ మాజీ భార్య ఇవాన ట్రంప్, కుమార్తె ఇవాంక ట్రంప్ పేర్లు కూడా ఉన్నాయి. వీరంతా ఎప్ స్టీన్ కస్టమర్లు కాదని.. కాంటాక్ట్ లిస్టోని పేర్ల జాబితాగా అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు ఎప్ స్టీన్ వినియోగించే ప్రైవేట్ జెట్ 'లోలితా ఎక్స్ప్రెస్' ఫ్లైట్ లాగ్ జాబితాను బహిర్గతం చేసింది. వీటిల్లో అన్ని పేర్లు గతంలో లీకైన వాటిల్లో ఉన్నాయి. ఎప్ స్టీన్ సెక్స్ కుంభకోణం అగ్రరాజ్యాన్ని కుదిపేసిన విషయం తెలిసిందే. పేద, మధ్యతరగతి బాలికలు, యువతులకు భారీ మొత్తం ఆశ చూపించి ఫ్లోరిడా, న్యూయార్క్, వర్జిన్ ఐలాండ్స్, మెక్సికోల్లోని నివాసాలకు పిలిపించి అఘాయిత్యాలకు పాల్పడేవాడనేది ప్రధాన ఆరోపణ. బాధితురాలికి కొంత డబ్బు ఇచ్చి, మరో యువతిని ఆ బంగ్లాకు తెస్తే ఇంకొంత కమీషన్ ఇస్తానని ఆశ చూపేవాడని అప్పట్లో బయటపడింది. దాదాపు రెండు దశాబ్దాల పాటు సాగిన ఈ చీకటి వ్యవహారం 2005లో బట్టబయలైంది.



# భారత్-ఈయూ వాణిజ్య ఒప్పందానికి

- ఇదే సరైన సమయం
- ప్రధాని మోడీతో ఈయూ చీఫ్ ఉర్సులా కీలక భేటీ
- భారత్‌తో రక్షణ భాగస్వామ్యానికి యూరప్ ఆసక్తి
- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపైనా ప్రత్యేక ఫోకస్

న్యూఢిల్లీ: భారత్‌తో భద్రత, రక్షణ భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని భావిస్తున్నామని యూరోపియన్ యూనియన్ (ఈయూ) చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్ అన్నారు. గతంలో తాము ఇలాంటి ఒప్పందాన్ని జపాన్, దక్షిణ కొరియాతో కుదుర్చుకున్నామని తెలిపారు. సైనిక సామర్థ్యాలను పెంచుకునే దిశగా భారత్ వేగంగా పురోగమిస్తోందని- ఈ విషయంలో భారత్-ఈయూ పరస్పరం చేదోడును అందించుకోగలవు అని నేను నమ్ముతున్నానన్నారు. ప్రధాని మోదీతో సమావేశానికి ముందు ఒక సదస్సులో ఈయూ చీఫ్ ఉర్సులా కీలక వ్యాఖ్యలు చేశారు.

**'భారత్‌కు ఆసక్తి ఉంది'**

"రక్షణ రంగ పారిశ్రామిక ప్రాజెక్టులలో ఈయూతో కలిసి పనిచేసేందుకు భారత్ ఆసక్తిగా ఉందని తెలిసి నాకు చాలా సంతోషం కలిగింది. సైనిక సామర్థ్యాలను పెంచుకునే దిశగా భారత్ వేగంగా పురోగమిస్తోంది. ఈ విషయంలో భారత్-ఈయూ పరస్పరం చేదోడును అందించుకోగలవు అని నేను నమ్ముతున్నాను. సీమాంతర ఉగ్రవాదం, సముద్ర జలాల్లో భద్రత, సైబర్ దాడులు, కీలకమైన మౌలిక సదుపాయాలపై ఉగ్ర దాడులు వంటి విషయాల్లో కలిసి పనిచేసేందుకు మేం సిద్ధం" అని ఉర్సులా ప్రకటించారు.

**'ఇదే సరైన సమయం'**

"గత 30 ఏళ్లలో భారత్-ఈయూ చాలా విషయాల్లో సంపూర్ణ విశ్వాసంతో పరస్పర సహకారాన్ని అందించుకున్నాయి. ఈ సహకారానికి పరిమితులు విధించుకునే సమయం కాదు ఇది. ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా స్పందించాల్సిన సమయం ఇది. మాటలు కాదు కీలకమైన చేతల సమయం ఇది" అని ఈయూ చీఫ్ వ్యాఖ్యానించడం గమనార్హం.

**ఉక్రెయిన్‌ ఓడిపోతే ప్రపంచానికే ముప్పు : ఈయూ చీఫ్**

"ఉక్రెయిన్ విషయంలో మేం(ఈయూ) పూర్తి స్పష్టతతో ఉన్నాం. ఉక్రెయిన్ ఒకవేళ ఓడిపోతే, ప్రపంచంలో ఎక్కడైనా అదే తరహా పరిస్థితి పునరావృతమయ్యే ముప్పు ఉంటుంది. అంతర్జాతీయ సరిహద్దును ఉల్లంఘించి పొరుగు దేశంపై దండయాత్ర చేయడం అస్సలు సరికాదు" అని ఈయూ చీఫ్ ఉర్సులా స్పష్టం చేశారు.

**'భారత్-ఐరోపా కారిడార్కు మేం ఓకే'**

"ఇప్పుడు ప్రపంచమంతా ప్రమాదం గుప్పిట్లో ఉంది. శక్తి కోసం జరుగుతున్న ఈ అత్యాధునిక పోరులో భారత్, యూరప్కు గొప్ప అవకాశం దాగి ఉంది. అందుకే ఇరుపక్షాలు భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని ఉర్సులా పేర్కొన్నారు. "ఏ రకంగా చూసుకున్నా, ప్రస్తుత ప్రపంచ సవాళ్లకు స్పందించే విషయంలో వైవిధ్యమైన స్థానంలో భారత్, ఈయూ ఉన్నాయి" అని ఆమె చెప్పారు. కాగా, "భారత్-పశ్చిమాసియా - ఐరోపా రోడ్ కారిడార్కు ఈయూ అనుకూలమే" అని ఈయూ చీఫ్ వెల్లడించారు.

**స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై పీయూష్ గోయల్‌తో చర్చలు**



భారత్, ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై భారత వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్తో యూరోపియన్ వాణిజ్య, ఆర్థిక భద్రతా విభాగం కమిషనర్ మారోస్ సెఫ్కోవిక్ దిల్లీలో చర్చించారు. ఈ సమావేశం వివరాలతో పీయూష్ గోయల్ 'ఎక్స్'లో ఒక ట్వీట్ చేశారు. "స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఎలాంటి దాపరికం లేకుండా, విశాల దృక్పథంతో చర్చలు జరిగాయి. భవిష్యత్తులోనూ ఈయూ-భారత్ విశ్వసనీయమైన వాణిజ్య భాగస్వాములుగా నిలుస్తాయి. పెట్టుబడుల విషయంలో కలిసికట్టుగా ముందుకు సాగుతాయి. మరిన్ని కొత్త శిఖరాలను అధిరోహిస్తాయి" అని ఆయన వెల్లడించారు. ఈ చర్చల్లో ఈయూ సారథి ఉర్సులా కూడా పాల్గొన్నారు.

**మార్చి 10 నుంచి 14 వరకు కీలక సమావేశాలు**

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో ముడిపడిన కీలక అంశాలపై చర్చించేందుకు భారత్, ఈయూకు చెందిన సీనియర్ అధికారులు మార్చి 10 నుంచి 14 వరకు బెల్జియం రాజధాని బ్రస్సెల్స్లో భేటీ కానున్నారు. ఇరు పక్షాల అధికారులు ఈ అంశంపై సమావేశం కావడం ఇది పదోసారి.

## బీసీ ఉద్యమంలో పద్మశాలీలు ముందుకు రావడం అభినందనీయం

- తెలంగాణ ఉద్యమం లో కీలక భూమిక పోషించిన పద్మశాలీలు
- బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు
- బీసీ రిజర్వేషన్ల కోసం ఆమరణ దీక్షకు దిగాం
- మార్చి 6 నుంచి బీసీల పల్లె బాట
- బీసీ ఆజాది ఫెడరేషన్ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన పద్మశాలీలు ప్రస్తుతం జరుగుతున్న బీసీ ఉద్యమంలో కలిసి రావాలని బీసీ ఇంట్రడక్షన ఫోరం అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో జాగృతి కోసం, ఐక్యత కోసం బీసీ ఆజాది ఫెడరేషన్ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో మార్చి 6 నుంచి గ్రామ గ్రామాన బీసీల పల్లె బాట కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టిన సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ మాజీ ఐఏఎస్ చిరంజీవులు, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారై పోస్టర్‌ను ఆవిష్కరించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పోస్టర్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సైతం పద్మశాలీలు కీలక భూమిక పోషించారని ప్రస్తుతం జరుగుతున్న బీసీ ఉద్యమ పోరాటంలో కలిసి రావాలని కోరారు. నిరంతర పోరాట పటిమకు ప్రతిరూపంగా ఉండే పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. బీసీ ఆజాది ఫెడరేషన్ అధ్యక్షులు జక్కని సంజయ్ మాట్లాడుతూ గత 78ఏళ్ల పాలనలో బీసీల బతుకులు చితిలమై పోతున్నాయని, బీసీలను ఐక్యం చేయాలని ఆ ప్రయత్నంలో భాగంగా జక్కని సంజయ్ ప్రయత్నన్ని ప్రతి బీసీ బిడ్డ హాజరై గ్రామ గ్రామాన విజయవంతం చేయాలని కోరారు, బీసీ ఉద్యమ పోరాటంలో భాగంగా

మార్చి 6 నుంచి జనగామ జిల్లా, కడివెండి గ్రామం నుంచి పల్లె బాట యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీ గణన కోసం బీసీ ఆజాది సమితి నిరంతరం పోరాటం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ ఆజాద్ ఫెడరేషన్ నేతృత్వంలో ఆమరణ దీక్షకు దిగడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ వల్లకాటి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్, గుంటి నగేష్, వేముల బాలరాజు, అప్పం శ్రీనివాస్, గోనె ఏళ్ళప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాఖండ్‌లో పెను ప్రమాదం

- బద్రీనాథ్‌లో విరిగిపడ్డ మంచుచరియలు
- చిక్కుకుపోయిన బీఆర్ఓ సిబ్బంది
- 32 మంది సేఫ్ - మరో 25మంది గల్లంతు?
- కార్మికులందరినీ కాపాడుతామన్న సీఎం ధామి
- పరిస్థితి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న హోం మంత్రి అమిత్ షా



చమోలీ : ఉత్తరాఖండ్లోని చమోలీ జిల్లాలో మంచుచరియలు విరిగిపడగా 25 మంది గల్లంతయ్యారు. ఈ ప్రమాదంలో తొలుత 57 మంది బీఆర్ఓ సిబ్బంది చిక్కుకుపోయారు. వారిలో 32 మందిని సహాయక బృందాలు రక్షించాయి. మిగిలిన వారిని కాపాడేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. మంచు దట్టంగా కురుస్తుండటం వల్ల సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. బద్రీనాథ్ సమీపంలోని జాతీయ రహదారిపై భారీగా పేరుకుపోయిన మంచు మేటలను సరిహద్దు రహదారుల సంస్థ-బీఆర్ఓ సిబ్బంది తొలగిస్తున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, బీఆర్వో బృందాలు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. "సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయి. ఎన్డీ ఆర్ ఎఫ్, ఎస్డీ ఆర్ ఎఫ్ తో పాటు ఆర్మీ కూడా రంగంలోకి దిగింది. త్వరలోనే కార్మికులందరినీ కాపాడుతాం" అని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. మంచు చరియల కింద చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు అందుబాటులో ఉన్న ఏ అవకాశాన్నీ వదలొద్దని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామికి కేంద్ర హోంమంత్రి అమిత్షా సూచించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు సీఎంకు షా ఫోన్ చేశారు. అందుకు సంబంధించిన వివరాలతో ఎక్స్ వేదికగా అమిత్ షా ఒక పోస్ట్ పెట్టారు. "నేను ఉత్తరాఖండ్ సీఎం ధామి, ఐటీబీపీ డీజీ, ఎన్ డీ ఆర్ ఎఫ్ డీజీతో మాట్లాడాను. హిమపాతంతో కార్మికులపైకి మంచుచరియలు విరిగిపడిన ఘటనకు సంబంధించిన సహాయక చర్యల గురించి ఆరా తీశాను. బాధిత కార్మికులు అందరినీ రక్షించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్దేశించాను. ఎన్డీఆర్ఎఫ్కు చెందిన మరో రెండు టీమ్ లను కూడా ఘటనా స్థలానికి పంపనున్నాం" అని షా వెల్లడించారు.

**సహాయక చర్యల్లో ఆర్మీ విభాగాలు : రక్షణమంత్రి**

మనా గ్రామంలో మంచుచరియల కింద చిక్కుకున్న కార్మికులను రక్షించడానికి ఆర్మీలోని వివిధ విభాగాలు రంగంలోకి దిగాయని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ ఘటన వల్ల మనా గ్రామం పరిధిలో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (BRO)కు ఉన్న జనరల్ రిజర్వ్ ఇంజినీరింగ్ ఫోర్స్కు శిబిరం దెబ్బతిందన్నారు. చమోలీ, ఉత్తర కాశీ, రుద్ర ప్రయాగ్, పిథోర్గఢ్, బాగేశ్వర్ జిల్లాల్లోని 2,400 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాలకు రాబోయే 24 గంటల్లో హిమపాతం ముప్పు ఉందంటూ గురువారం సాయంత్రం 5గంటలకే అలర్ట్ జారీ అయింది. దీన్ని చండీగఢ్ లోని డిఫెన్స్ జియో ఇన్ఫర్మాటిక్స్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్మెంట్ (DGRE) జారీ చేసింది. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్లో ఉన్న వాతావరణ విభాగం కూడా శుక్రవారం ఉదయం అలర్ట్ ఇచ్చింది. రాష్ట్రంలో 3,500 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న ప్రదేశాలకు వర్ష సూచన ఉందని, మంచు కురుస్తుందని తెలిపింది. దీంతో వెంటనే ఉత్తరాఖండ్ రాష్ట్ర ఎమర్జెన్సీ విభాగం నుంచి ఆయా జిల్లాలకు సమాచారం అందింది. అన్ని అలర్టు జారీ అయినా హిమపాతం కారణంగా మనా గ్రామంలో ప్రమాదం జరిగింది.

## 024లో 171 బిలియన్ యుపిఐ లావాదేవీలు: రాజ్ నాథ్ సింగ్



న్యూఢిల్లీ: భారతదేశం యుపిఐ లావాదేవీలలో అగ్రగామిగా ఉంది అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 2024 లో, భారతదేశంలో మాత్రమే 171 బిలియన్ యుపిఐ లావాదేవీలు జరిగాయి. మొత్తం లావాదేవీల విలువ 2.45 లక్షల కోట్ల రూపాయలు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్‌లో మనం ముందంజ వేయాలి. హార్డ్వేర్ నుండి సాఫ్ట్వేర్ కు సైబర్ నేరాలు పెరుగుతున్నది.ఇక్కడికి వెళ్లాలంటే, మనకు కొత్త విధానం అవసరం. ఈ దృక్కోణం నుండి కూడా, సైన్స్ మరియు టెక్నాలజీలో ముందుకు సాగడం ముఖ్యం. రాజకీయాల్లోకి ప్రవేశించే ముందు సైన్స్ విద్యార్థిగా మరియు సైన్స్ ప్రొఫెసర్ గా పనిచేసాను. యువతి యువకులు శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలి. గ్లోబల్ లీడర్ షిప్ లో యువతదే కీలక పాత్ర. సైన్స్ టెక్నాలజీలో వచ్చే మార్పుల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి. రక్షణ శాఖ చారిత్రాత్మక విజయాల్లో కేంద్రం విశేష పాత్ర పోషిస్తుంది. ఈ శాఖకు గత కొద్ది సంవత్సరాలుగా మంత్రిగా ఉండటం నా అదృష్టం. మానవుని మేధ సంపత్తు చాలా గొప్పది. సైన్స్ అండ్ టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రక్షణ శాఖలో మార్పులు ఉంటున్నాయి. సైన్స్ అండ్ టెక్నాలజీలో కొత్త ఒరవడిని భారతదేశం సృష్టిస్తోంది. పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. అన్ని రంగాల్లో భారత దేశం అగ్రగామిగా ఉంది అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

# హమాస్, లష్కరే గ్రూప్లకు యూఎస్ ఎయిడ్!

- యూఎస్ఎయిడ్ నుంచి ఉగ్ర సంస్థలకు నిధులు
- అందిందని తేల్చి చెప్పిన యూఎస్ హౌస్ కమిటీ

వాసింగ్టన్: అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమా లకు ఆర్థికసాయం అందించే యూఎస్ఎయిడ్ ద్వారా వృథా ఖర్చులు ఎక్కువవుతున్నాయని, అది నేరగాళ్ల సంస్థ అని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఇందులోభాగంగా వేలమంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై ట్రంప్ వేటు వేశారు. అయితే యూఎస్ ఎయిడ్ ఫెడరల్ ఉద్యోగులపై హౌస్ కమిటీ విచారణ సందర్భంగా సమర్పించిన నివేదికలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.

2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్పై హమాస్ దాడి చేసినప్పటినుంచి ఇప్పటివరకు యూఎస్ఎయిడ్ నుంచి ఆ ఉగ్రవాద సంస్థకు 2 బిలియన్ డాలర్ల ఆర్థికసాయం అందినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి.

అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ పాలనలో ఈ నిధులు కేటాయించినట్లు వెల్లడించింది. ఈ సంస్థ నుంచి భారత్ వ్యతిరేకి, యూఎస్ ఉగ్రసంస్థగా ముద్ర వేసిన ఫలా ఎ ఇన్సానియత్ ఫౌండేషన్ కు(ఎఫ్ ఐఎఫ్) సైతం నిధులు వెళ్లాయని.. ఇది పాకిస్థాన్ లోని లష్కరే తోయిబా కోసం పనిచేసే ఓ విభాగమని నివేదికలు వెల్లడించాయి. 26/11 ముంబయి ఉగ్రదాడి సహా దేశవ్యాప్తంగా పలు ఉగ్రదాడులకు ఎల్టీఈ బాధ్యత వహించిన విషయం తెలిసిందే. వీటిపై అగ్రదేశం నిషేధం విధించినప్పటికీ యూఎస్ఎయిడ్ ఈ సంస్థలకు నిధులు సమకూరుస్తుండడం గమనార్హం.

యూఎస్ ఎయిడ్ కు మిషిగాన్లోని ఇస్లామిస్ట్ స్వచ్ఛందసంస్థ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ రిలీఫ్ అండ్ డెవలప్ మెంట్ తో సంబంధాలు ఉన్నాయని దీనిద్వారా ఉగ్రవాద సంస్థ ఎఫ్ ఐ ఎఫ్ సహా పలు జిహాదీ సంస్థలకు నిధులు మంజూరుచేసిందని మిడిల్ ఈస్ట్ నిపుణుడు అమ్జద్ తాహా వెల్లడించారు.

డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఖర్చులను తగ్గించడానికి పనిచేస్తున్న మస్క్ నేతృత్వంలోని డోజ్ అనేకమంది ఉద్యోగులను తొలగించింది. అయితే యుఎస్ ఎయిడ్ ద్వారా అనవసర వృథా ఖర్చులు పెరుగుతున్నాయని మస్క్ ఆరోపించగా ఆయన వ్యాఖ్యలను ట్రంప్ సమర్థించారు.

యూఎస్ ఎయిడ్ ద్వారా ప్రపంచదేశాలకు అమెరికా అందిస్తున్న సాయాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

# 29 మంది డ్రగ్ లార్డ్స్‌ను అమెరికాకు అప్పగించిన మెక్సికో

- ఫలితాన్నిచ్చిన ట్రంప్ బెదిరింపులు
- ఎట్టకేలకు అమెరికా డిమాండ్ల కు మెక్సికో ఆమోదించింది



మెక్సికో: పొరుగుదేశమైన మెక్సికో మాదకద్రవ్యాల పుట్టగా మారిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటినుంచి ఆగ్రహంగా ఉన్నారు. అక్కడినుంచి తమ దేశంలోకి మత్తుమందులు సరఫరా అయితే అదనపు సుంకాలు విధిస్తానని హెచ్చరించారు.

అంతేకాదు.. ఆ ముఠాల పెద్దతలకాయలను తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. దీంతో తాజాగా మెక్సికోలోని 8 నగరాల్లోని జైళ్ల నుంచి మొత్తం 29 మంది కరడుగట్టిన మాదకద్రవ్యాల రవాణాదారులను అమెరికాలోని నగరాలకు పంపించారు. ఈవిషయాన్ని మెక్సికో ప్రభుత్వం వెల్లడించింది. అమెరికా విధించనున్న 25శాతం సుంకాలను అడ్డుకోవడానికే వీరిని అప్పగించారు.

తాజాగా అమెరికాకు అప్పగించిన వారిలో అత్యంత క్రూరమైన రఫెల్ కారో క్వింటెరో కూడా ఉన్నాడు. 1985లో అమెరికా డీఈఏ ఏజెంట్ ఎన్రిక్ కికి కమరెనా హత్య కేసులో ప్రధాన నిందితుడు. ఇక ఆ దేశంలోని ఆరు ప్రధాన ముఠాల్లో ఐదింటికి చెందిన సభ్యులను ట్రంప్ సర్కారు గ్లోబల్ టెర్రరిస్టులుగా ప్రకటించింది. దీనిపై అమెరికా అటార్నీ జనరల్ పామెలా బోండీ స్పందిస్తూ.. "అమెరికా ప్రజలను ఈ ముఠాల నుంచి కాపాడేందుకు ధైర్యవంతులైన అధికారులు తమ కెరీర్ మొత్తం కృషి చేశారు. కొందరు ప్రాణాలు కోల్పోయారు. ఈ నిందితులను చట్టాలకు అనుగుణంగా విచారిస్తాము" అని పేర్కొన్నారు.

మరోవైపు మెక్సికో విదేశాంగ మంత్రి జువాన్ రామన్ డె లామ ఫ్యూంటే అమెరికాలో పర్యటించి సెక్రటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబియోతో భేటీ అయ్యారు. అదే సమయంలో ఈ ముఠా సభ్యులను అమెరికాకు అప్పగించారు. మెక్సికోలో మాదకద్రవ్యాల ముఠాలను, అక్రమ వలసదారులను కట్టడి చేయాలని, ఫెంటెనిల్ తయారీని అడ్డుకోవాలని ట్రంప్ హెచ్చరించారు. ఇవి చేస్తేనే అదనపు సుంకాల అమల్లో కొంత సమయం ఇస్తామని తేల్చిచెప్పారు. అమెరికా డ్రగ్ ఎన్ ఫోర్స్మెంట్ అడ్మినిస్ట్రేషన్ (డీఈఏ) మాజీ చీఫ్ మైక్ విజిల్ మాట్లాడుతూ మెక్సికో చరిత్రలో ఇలా ఎన్నడూ చేయలేదని వెల్లడించారు.

కారో క్వింటెరో అప్పగింత విషయంలో అమెరికా చాలా పట్టుదలగా ఉండటంతో మెక్సికో తలొంచక తప్పలేదు. ఇతడు గ్వాడలనజర ముఠా నాయకుడు. అమెరికా డీఈఏ ఏజెంట్ హత్య కేసుకు సంబంధించిన కేసును 2013లో అక్కడి న్యాయస్థానం కొట్టేయడంతో విడుదలయ్యాడు. మళ్లీ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, ఆధిపత్య పోరులో బిజీగా మారాడు. దీంతో 2022లో ఇతడిని మరోసారి అరెస్టు చేశారు. కానీ, అమెరికాకు అప్పగింత విషయంలో జాప్యం జరిగింది. కానీ, ట్రంప్ అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారిపోయింది.

# ఇందిరా ఫొటో తీసేసిన బంగ్లా

- భారత్ పాత్రను తగ్గించి బంగ్లా పాఠ్యాంశాల్లో మార్పులు
- బంగబంధు ముజిబుర్ రెహమాన్ చిత్రం తొలగింపు



ఢాకా: రానున్న విద్యా సంవత్సరానికి గానూ పాఠశాల విద్య పాఠ్యాంశాల్లో కీలక మార్పులు చేసింది బంగ్లాదేశ్ నేషనల్ కరికులమ్ అండ్ టెక్స్ట్ బుక్ బోర్డు. అన్ని పాఠ్య పుస్తకాల్లో నుంచి మాజీ ప్రధాని షేక్ హసీనా అనే పేరును పూర్తిగా తొలగించింది. దీంతో పాటు బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్, భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రాలను కూడా తొలగించడం చర్చనీయాంశమైంది. అంతేగాక, బంగ్లా స్వాతంత్ర్య ఉద్యమంలో భారత్ పాత్రను తగ్గిస్తూ కొత్త పుస్తకాల్లో మార్పులు చేయడం గమనార్హం.

1972 ఫిబ్రవరి 6న కోల్కతా ర్యాలీలో అప్పటి భారత ప్రధాని ఇందిరాగాంధీ, ముజిబుర్ రెహమాన్ పాల్గొని ప్రసంగించారు. ఆ తర్వాత అదే ఏడాది మార్చిలో ఇందిర ఢాకాలో పర్యటించారు. ఈ రెండు సంఘటనలకు సంబంధించి ఫొటోలు ఇప్పటివరకు చరిత్ర పుస్తకాల్లో ఉండగా.. సవరించిన పాఠ్యాంశాల్లో వీటిని తొలగించారు. అయితే 1971 నాటి యుద్ధంలో భారత ఆర్మీ, ముక్తివాహిని పాల్గొన్న అంశాలు, ఆ ఏడాది డిసెంబరు 16న పాక్ సైన్యం లొంగిపోయిన దృశ్యాలను కొత్త సిలబస్లో కొనసాగించారు.

ఇక, బంగ్లాదేశ్ కు స్వాతంత్ర్యం రావడానికి భారత్ కారణమంటూ గతంలో దేశ చరిత్రలో పేర్కొన్నారు. తాజా సవరణల్లో ఈ అంశాన్ని మార్చారు. తొలుత భూటాన్ తమకు సాయం చేసినట్లు పేర్కొన్నారు. అంతకుముందు అన్ని పాఠ్యపుస్తకాల వెనక పేజీలో మాజీ ప్రధాని షేక్ హసీనా సందేశం ఉండగా.. కొత్త పుస్తకాల్లో దాన్ని తొలగించారు. ఆమె తండ్రి రెహమాన్ నాయకత్వాన్ని కీర్తిస్తూ రాసిన అంశాలను కూడా తగ్గించారు. దాని స్థానంలో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఇతర రాజకీయ నేతల ప్రస్తావనను చేర్చారు.

తాజా సవరణలతో ప్రైమరీ, సెకండరీ, ఉన్నత విద్యకు సంబంధించిన 441 పుస్తకాల్లో మార్పులు చేయాల్సివస్తోంది. 2025 విద్యా సంవత్సరానికి గానూ 40 కోట్లకు పైగా కొత్త పుస్తకాలను ముద్రించనున్నట్లు తాత్కాలిక ప్రభుత్వంలోని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. దీనిపై ఎన్ సీటీబీ ఛైర్ పర్సన్ రీజుల్ హసన్ మాట్లాడుతూ.. 2012 కరికులమ్ ఫ్రేమ్ వర్క్ కు అనుగుణంగా సవరణలు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మార్పులు తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్లో ఆశ్రయం పొందుతున్నారు. అనంతరం నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది.

# అమెరికా 'బ్లాక్‌మెయిల్'

- ఫెంటనిల్ అంశాన్ని వాడుకుంటోంది
- సుంకాల పేరుతో అమెరికా ఒత్తిడి చేస్తోంది
- ట్రంప్ హెచ్చరికలపై డ్రాగన్ ఘాటు స్పందన



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై పలు దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ వ్యవహారంపై తాజాగా చైనా కూడా కీలక వ్యాఖ్యలు చేసింది. ఫెంటనిల్ అంశాన్ని వాడుకుంటూ సుంకాల పేరుతో ఒత్తిడి చేయడంతోపాటు బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతోందని ఆరోపించింది. చైనా దిగుమతులపై 10శాతం అదనపు సుంకాలు విధిస్తామని ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో డ్రాగన్ ఈ విధంగా స్పందించింది. "టారిఫ్ ఒత్తిడిలు, బ్లాక్మెయిల్ కోసం ఫెంటనిల్ అంశాన్ని అమెరికా వాడుకుంటోంది. ఈ పరిణామాలు తీవ్ర ప్రభావం చూపడమే కాకుండా, ఒత్తిడి, నిర్బంధం, మాదకద్రవ్యాల నియంత్రణలో ఇరుదేశాల మధ్య చర్చలు, సంప్రదింపులకు ముప్పుగా మారుతుంది" అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాంగ్ పేర్కొన్నారు. అయితే, పరిస్థితులు మారకుంటే ఈ చర్యలకు ఎదురుదెబ్బ తప్పదని హెచ్చరించారు.

**15 నిమిషాల్లో ఖాళీ చేయండి: యూఎస్ ఎయిడ్ ఉద్యోగులకు అల్టిమేటం**

అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి మార్కో రుబియో కూడా ఇదే అంశంపై మాట్లాడుతూ.. చైనాపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఫెంటనిల్ పై చైనా రివర్స్ యుద్ధం చేస్తోందని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగానే అమెరికాలోకి దానిని పెద్దఎత్తున పంపిణీ చేస్తుండవచ్చనే అనుమానం వ్యక్తం చేశారు. చైనా కామర్స్ మినిస్ట్రీ స్పందిస్తూ.. అత్యంత కఠినమైన మాదక ద్రవ్యాల నిరోధక విధానాలు అమలు చేస్తున్నామని పేర్కొంది. వీలైనంత త్వరగా అమెరికా చర్చలు జరపాలని చూస్తున్నామని, లేదంటే ప్రతీకారం తప్పదని హెచ్చరించింది. మెక్సికో, కెనడాల దిగుమతులపై ప్రతిపాదించిన 25శాతం సుంకాలు మార్చి 4వ తేదీ నుంచి అమల్లోకి రానున్నట్లు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే. అటు మిత్ర దేశాలపైనా త్వరలోనే 25శాతం సుంకాలను విధిస్తానని స్పష్టం చేశారు. ఇక చైనా ఉత్పత్తులపై ఇప్పటికే 10శాతం సుంకాలు విధించిన ట్రంప్.. అదనంగా మరో పది శాతం విధిస్తున్నట్లు ప్రకటించారు. వీటిపై ఇప్పటికే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండగా.. రెండో విడత ప్రతీకార సుంకాలను ఏప్రిల్లో ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ట్రంప్ చెప్పడం గమనార్హం.

## చైనా స్పేస్ స్టేషన్.. తొలి విదేశీ అతిథిగా పాకిస్థానీ!



అంతరిక్ష ప్రయోగాల్లో దూసుకెళ్తున్న చైనా (సొంత అంతరిక్ష కేంద్రం 'తియాంగాంగ్'కు వ్యోమగాములను పంపించడంలో బిజీగా ఉంది. కొన్నేళ్లుగా పాకిస్థాన్ ఉపగ్రహాలను నింగిలోకి పంపిస్తోన్న చైనా.. ఆ దేశ వ్యోమగా ములను ఎంపిక చేసి శిక్షణ ఇచ్చేందు కు సిద్ధమైంది. ఈ క్రమంలో తొలి విదేశీ అతిథిగా పాక్ వ్యోమగామిని అంతరిక్ష కేంద్రానికి పంపించనుంది. ఇందుకు సంబంధించిన ఒప్పందాలపై పాక్-చైనా అంతరిక్ష పరిశోధనా కేంద్రాలు సంతకాలు చేశాయి. అంతరిక్షంలోకి పాక్ వ్యోమగాములను పంపించేందుకు సంబంధించిన ఒప్పందంపై చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ (CMSA), పాకిస్థాన్ స్పేస్ అండ్ అప్పర్ అట్మాస్పియర్ రీసెర్చ్ కమిషన్లు) తాజాగా సంతకాలు చేశాయి.

ఇస్లామాబాద్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని షెహ్బాజ్ షరీఫ్ కూడా పాల్గొన్నారు. అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపగలిగిన, స్పేస్ స్టేషన్ నిర్మించిన మూడో దేశంగా చైనా నిలిచిన విషయం తెలిసిందే. గతంలో సోవియట్ యూనియన్ (ప్రస్తుత రష్యా), అమెరికాలు మాత్రమే ఈ ఘనతను సొంతం చేసుకున్నాయి. ఇటీవల చైనా కూడా సొంతంగా అంతరిక్ష కేంద్రం 'తియాంగాంగ్'ను నిర్మించింది. ప్రస్తుతం అది భూమికి 400 కి.మీ ఎత్తులో పరిభ్రమిస్తోంది.





# కనిపించిన నెలవంక

## నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు

**2025 ఇస్లాం మతాన్ని అనుసరించే ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది. ఈ మాసంలో ప్రపంచవ్యాప్తంగా ముస్లిలందరూ ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. ఈ రంజాన్ మాసం నెలవంక దర్శనం తర్వాతే ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మన దేశంలో మార్చి 1 లేదా మార్చి రెండో తేదీన రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇస్లాం మతం ఆచారాల ప్రకారం, ఉపవాసాన్ని విరమించడానికి, ఉపవాసం ప్రారంభించే ముందు సెహ్రీ, ఇఫ్తార్ నిర్వహిస్తారు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం, రంజాన్ తొమ్మిదో నెలలో.. అది కూడా నెలవంక దర్శనం తర్వాతే ప్రారంభమవుతుంది. ముస్లిం మత విశ్వాసాల ప్రకారం రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలను పాటించాలి. వీటిని మూడు అష్రాలుగా విభజించారు. తొలి పది రోజుల ఉపవాస కాలాన్ని రహ్మత్ అని, రెండోసారి వచ్చే 10 రోజుల కాలాన్ని బర్కత్ అని, చివరి 10 రోజుల్లో వచ్చే ఉపవాస కాలాన్ని మగ్ఫిరత్ అని అంటారు. ఈ సందర్భంగా రంజాన్ మాసాన్ని ముస్లింలు ఎందుకని పవిత్ర మాసంగా పరిగణిస్తారు. సూర్యోదయానికి ముందు సెహ్రీ, సూర్యాస్తమయం తర్వాత ఇఫ్తార్ ఎందుకు పాటిస్తారు.. రంజాన్ ఉపవాస దీక్షల ప్రాముఖ్యతలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...**

సౌదీ అరేబియాలో ఈరోజు అంటే మార్చి 10న రంజాన్ చంద్రుడు కనిపించాడు. కనుక ఇక్కడ మొదటి రోజాను మార్చి 11న ఆచరిస్తారు. భారతదేశం, పాకిస్తాన్లలో, సౌదీ అరేబియా చంద్రుని తర్వాత ఒక రోజు రంజాన్ చంద్రుడు కనిపిస్తాడు.. అందుకే ఈ దేశాలలో సౌదీ అరేబియా తర్వాత ఒక రోజు రంజాన్ ఉపవాసం ప్రారంభమవుతుంది. అంటే భారతదేశంలో మొదటి రోజా మార్చి 12 మంగళవారం నాడు జరుపుకుంటారు. రేపు రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. ముస్లింల పవిత్ర మాసం రంజాన్ రేపటి నుంచి ప్రారంభం కానుంది. సాధారణంగా రంజాన్ చంద్రుడు సౌదీ అరేబియాలో మొదటగా కనిపిస్తాడు. ఒక రోజు తర్వాత భారతదేశంలోని కొన్ని ప్రాంతాలతో పాటు కొన్ని పాశ్చాత్య దేశాలలో ఒక రోజు తర్వాత కనిపిస్తుంది. భారతదేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్ సహా ఇతర దేశాలలో చంద్రుడు ఒకే రోజున కనిపిస్తాడు. అయితే భారత దేశంలో రంజాన్ చంద్రుడు ఈ రోజు సాయంత్రం కనిపిస్తాడని.. దీంతో మార్చి 12 నుంచి రంజాన్ మొదటి ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. సాధారణంగా సౌదీ అరేబియాలో చంద్రుడు కనిపించిన ఒక రోజు తర్వాత భారత్‌లో చంద్రుడు కనిపిస్తాడు. అందువల్ల, భారతదేశం, పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్‌లలో తరచుగా రంజాన్ మొదటి ఉపవాసం సౌదీ అరేబియాలో మొదటి ఉపవాసం తర్వాత ఒక రోజు ప్రారంభమవుతుంది.



### దేశంలో వివిధ నగరాల్లో సహర్ నుంచి ఇఫ్తార్ సమయాలు

హైదరాబాద్: సహర్ ఉ. 05:16 బీ ఇఫ్తార్: సా 06:26
ముంబై: సహర్ ఉ 05:38 ఇఫ్తార్: సా 06:48
ఢిల్లీ: సహర్ ఉ. 05:18 బీ ఇఫ్తార్: సా 06:27
పూణె: సహర్ ఉ 05:34 బీ ఇఫ్తార్: సా 06:44
చెన్నై: సహర్ ఉ 05:08 బీ ఇఫ్తార్: సా 06:20
బెంగళూరు: సహర్ ఉ 05:19 బీ ఇఫ్తార్: సా 06:31



### సౌదీ అరేబియాలో రంజాన్ ప్రారంభమవుతుంది

సౌదీ అరేబియాలో ఈరోజు అంటే మార్చి 10న రంజాన్ చంద్రుడు కనిపించాడు. కనుక ఇక్కడ మొదటి రోజాను మార్చి 11న ఆచరిస్తారు. భారతదేశం, పాకిస్తాన్లలో, సౌదీ అరేబియా చంద్రుని తర్వాత ఒక రోజు రంజాన్ చంద్రుడు కనిపిస్తాడు.. అందుకే ఈ దేశాలలో సౌదీ అరేబియా తర్వాత ఒక రోజు రంజాన్ ఉపవాసం ప్రారంభమవుతుంది. అంటే భారతదేశంలో మొదటి రోజా మార్చి 12 మంగళవారం నాడు జరుపుకుంటారు. దీంతో నేడు రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి.

### నెల పాటు ఉపవాస దీక్ష

ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ అవతరించింది రంజాన్ నెలలోనే. సమస్త మానవాళికి మార్గనిర్దేశంగా ఖురాన్ గ్రంథాన్ని అందించినందుకు కృతజ్ఞతతో ముస్లింలు నెలరోజులు విధిగా ఉపవాసాలు ఆచరిస్తారు. ఉదయం సూర్యోదయానికి ముందు నుంచి సాయంత్రం సూర్యాస్తమయం వరకూ ఈ ఉపవాస దీక్ష ఉంటుంది. ఈ సమయంలో పచ్చి మంచి నీళ్లు కూడా తాగకుండా నిష్టగా ఉంటారు. ఆశలకు, కోర్కెలకు కళ్లెం వేస్తారు. ఆత్మను పరిశుభ్రం చేసుకుంటారు. మంచి పనులు, దానాలతో పుణ్యం సంపాదించుకునేందుకు పోటీ పడతారని చెప్పవచ్చు. రంజాన్ నెలలో ఓ వైపు ఉపవాసాలు, మరోవైపు ఖురాన్ పఠనంతో మనస్సు, శరీరం,



ఆత్మ అన్నీ పరిశుద్ధమౌతాయి. అల్లాహ్‌కు మరింత చేరువయ్యేందుకు రంజాన్ అత్యుత్తమ మార్గమని నమ్ముతారు.

### ఉపవాసాలు ఎప్పుడు ప్రారంభమయ్యాయి

ఇస్లాంలో ఉపవాసాలు రెండవ శకంలో ప్రారంభమైనట్టు తెలుస్తోంది. దీని గురించి ఖురాన్‌లోని రెండవ సూరా అల్ బఖ్రాలో ప్రస్తావన ఉంది. మీ కంటే ముందు తరంపై ఉపవాసాలు ఎలా విధిగా అమలు చేయబడినవో అదే విధంగా మీపై విధిగావించబడిందని సూరహ్ అల్ బఖ్రాలో ఉంది. మొహమ్మద్ ప్రవక్త మక్కా నుంచి మదీనాకు హిజ్రత్ చేసిన ఏడాది తరువాత ముస్లింలపై ఈ ఉపవాసాలు విధిగావించబడ్డాయి. సూర్యోదయానికి ముందు సహరీతో ప్రారంభించి సూర్యాస్తమయం వేళ ఇఫ్తార్‌తో ముగించేది ఉపవాసం. నిత్యం ఆచరించే ఐదు పూట్ల నమాజుతో పాటు రాత్రి వేళ తరావీ నమాజ్ ప్రత్యేకంగా ఉంటుంది. ఈ నమాజ్ ద్వారా 30 రోజులు ఖురాన్ పఠనం ఉంటుంది. ఇస్లామిక్ కేలండర్ ప్రకారం నెలకు 29 లేదా 30 రోజులుంటాయి. ఇస్లామిక్ కేలండర్ చంద్రమానం ప్రకారం ఉంటుంది. షాబాన్ నెల 29వ రోజు చంద్రదర్శనమైతే 30వ రేజు నుంచి రంజాన్ ప్రారంభమౌతుంది. చంద్ర దర్శనం కాకుంటే షాబాన్ 30 రోజులు పూర్తయ్యాక రంజాన్ ఉపవాసాలు ప్రారంభిస్తారు. అదే విధంగా రంజాన్ నెల 29వ రోజు చంద్రదర్శనంతో ఉపవాసాల దీక్ష ముగించి 30వ రోజు ఈదుల్ ఫిత్ర్ పండుగ జరుపుకుంటారు. చంద్రదర్శనం కాకుంటే 30 రోజుల రంజాన్ ఉపవాసాలు పూర్తి చేసి మరుసటి రోజు ఈదుల్ ఫిత్ర్ పండుగ చేసుకుంటారు.

### నమాజ్ చేసే సమయం

రంజాన్ ఉపవాసం చేస్తూనే రోజులో సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ రోజులో ఐదు సార్లు నమాజ్ చేస్తారు. రాత్రి 8.30 గంటల నుంచి రాత్రి 10గంటల మధ్య సమయంలో అంటే సహర్ నుంచి ఇఫ్తార్ సమయం వరకూ రోజులో ఐదు సార్లు నమాజు చేస్తారు. తరావీహ్ నమాజులో రెండు సార్లు ఖురాన్ చదువుతారు. ఈ నెల రోజుల్లో సఫిల్ చదివితే ఫరజ్ చదివినంత పుణ్యమని ఇస్లాం గ్రంథాల్లో ఉంది. రంజాన్ మాసం ముగిసిన తరువాత, ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ జరుపుకుంటారు.

### రంజాన్‌లో ఇవి తాగొద్దు తినొద్దు



**తృణధాన్యాల అల్పాహారం :** సెహ్రీ సమయంలో మీరు తృణధాన్యాల అల్పాహారం తినకుండా ఉండాలి. శరీరానికి కావాల్సిన దానికంటే చాలా ఎక్కువ షుగర్ ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీ రక్తంలో చక్కెర వేగంగా పెరుగుతుంది. ఇది మంచిది కాదు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**వేయించిన ఆహారం :** చికెన్ ఫ్రై, సమోసా, పకోడాలు లేదా చిప్స్ మీకు రుచికరంగా అనిపించవచ్చు, కానీ అవి ఉపవాస సమయంలో మీకు సమస్యగా మారవచ్చు. దీని వల్ల కడుపు ఉబ్బరం, అజీర్తి, ఎసిడిటీ వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అటువంటి పరిస్థితిలో సెహ్రీ సమయంలో వీటిని కూడా తినడం మానుకోండి.

**చక్కెర పానీయాలు :** సెహ్రీ సమయంలో మీరు శీతల పానీయాలు, సోడా వంటి ప్రమాదకరమైన పానీయాలను తీసుకోకూడదు. అవి అధిక చక్కెరను కలిగి ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచుతాయి. అంతేకాకుండా, వీటిని తాగడం ద్వారా రోజంతా ఆకలి, ఇతర కోరికలను ఎదుర్కోవలసి ఉంటుంది.

**అధిక కొవ్వు కలిగిన ఆహారం :** సెహ్రీ సమయంలో పిజ్జా, బర్గర్, చీజ్ మొదలైన కొవ్వు పదార్థాలు కూడా తినకూడదు. ఇది అజీర్ణానికి కారణమవుతుంది. జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది కాబట్టి, మీరు రోజంతా అసౌకర్యంగా ఉండవచ్చు. ఉపవాస సమయంలో భగవంతుడిని ఆరాధించడంలో కూడా ఇది ఆటంకంగా మారుతుంది.

**స్పైసీ ఫుడ్ :** మీరు స్పైసీ ఫుడ్‌ను ఎంతగా ఇష్టపడినా, సెహ్రీ సమయంలో అలాంటి ఆహారాన్ని తినడం వల్ల మీ కడుపు, ఛాతీలో మంట వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల లైట్ ఫుడ్‌ను తీసుకోవడం మంచిది.

**కాఫీలను తీసుకోవద్దు.. :** సెహ్రీ సమయంలో మీరు కెఫీన్ ఉన్న వస్తువులను కూడా తీసుకోకూడదు. ఇది శరీరంలో నిర్జలీకరణానికి కారణమవుతుంది. మీరు రోజంతా దాహంతో బాధపడవచ్చు. మీరు టీ లేదా కాఫీని ఎక్కువగా తీసుకుంటే అవి మీ శరీరం నుంచి నీటిని పీల్చుకుంటాయి.



### రంజాన్ ఎందుకు ప్రత్యేకం?

ఇస్లాం మతంలో రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. ఈ నెల మొత్తం, ముస్లిం మతస్థులు రోజా అంటే ఉపవాసం ఉంటారు . ఎక్కువ సమయం అల్లాను ఆరాధించడంలో గడుపుతారు. ముస్లింలు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ నెల చివరిలో ఈద్-ఉల్-ఫితర్ జరుపుకుంటారు, దీనిని ఈద్ అని కూడా పిలుస్తారు. ముస్లిం విశ్వాసాల ప్రకారం రంజాన్ మాసం చాలా పవిత్రంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే ఈ నెలలో ప్రవక్త మహమ్మద్ సాహిబ్ 610వ సంవత్సరంలో లైలతుల్-ఖద్ర్ సందర్భంగా ఇస్లాం పవిత్ర గ్రంథం ఖురాన్ షరీఫ్‌ను అందుకున్నారు.

### రంజాన్ నెలలో చేసే దానం

రంజాన్ ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొమ్మిదవ నెల. ఈ మాసం 720 గంటలు అంటే నాలుగు వారాలు, రెండు రోజులు ఉంటుంది. ఈ సమయంలో ముస్లింలు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉపవాసం ఉంటారు. దీనిని దయ, ఆశీర్వాదాల నెల అని పిలుస్తారు. ఈ నెలలో ఎక్కువ సమయం ఆరాధనకు వెచ్చిస్తారు. ఈ నెలలో ఎక్కువగా దానం చేయడం వలన పుణ్యం అని నమ్మకం. ఏదేమైనప్పటికీ ఉపవాసం, తేదీ ప్రతి సంవత్సరం మారుతూ ఉంటుంది. ఎందుకంటే ఇస్లామిక్ క్యాలెండర్ చంద్రుని వీక్షణపై ఆధారపడి ఉంటుంది. కనుక రంజాన్ ప్రారంభం, ముగింపు నెల వంక వీక్షణపై ఆధారపడి ఉంటుంది.

సూర్య
విజయవాడ
శనివారం
1 మార్చి 2025



suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## 'వీరమల్లు' తేల్చేదెప్పుడు



చూస్తుండగానే ఫిబ్రవరి నెల కూడా పూర్తైపోయింది. మార్చి వచ్చేసింది.. అంటే హరిహర వీరమల్లు రిలీజ్‌కు మరో 28 రోజులు మాత్రమే టైముంది. వీరమల్లును ఎలాగైనా ఈ డేట్ కే తీసుకొస్తామని చెప్పిన తర్వాత దర్శక నిర్మాతలు నుంచి మరో అప్డేట్ వచ్చింది లేదు. కానీ వీరమల్లు కు ఇంకా కొంత షూటింగ్ బ్యాలెన్స్ ఉన్నట్టు తెలుస్తోంది. పవన్ నాలుగైదు డేట్స్ అడ్జస్ట్ చేస్తే షూటింగ్ అయిపోతుందంటున్నారు కానీ ప్రస్తుతం ఆయన ఆరోగ్యం, రాజకీయ పరిణామాల దృష్ట్యా అది కుదిరేలా కనిపించడం లేదు కాబట్టి వీరమల్లు వాయిదా తప్పేలా లేదు. పవన్ రాడనే ఉద్దేశంతోనే మార్చి 28న రాబిన్‌హుడ్, 29న మ్యాడ్ స్క్వేర్ సినిమాలు వస్తున్నాయి. వీరమల్లు పోస్ట్ పోన్ ఖాయమని డిసైడయ్యే తమ సినిమాలకు సంబంధించిన ప్రమోషన్స్ ను స్పీడప్ చేయనున్నాయి ఆ రెండు సినిమాలు. వీరమల్లు మార్చి 28 నుంచి వాయిదా పడితే ఏప్రిల్ 11 లేదా ఏప్రిల్ 18లో రిలీజ్ చేయాలని మేకర్స్ చూస్తున్నారట. కానీ అనుష్క ఘాటీ ఏప్రిల్ 18న రిలీజ్ కానున్నట్టు ఇప్పటికే అనౌన్స్ చేశారు. ఘాటీ పోస్ట్ పోన్ అయితే వీరమల్లుకు ఆ డేట్స్ అనుకూలంగానే ఉంటాయి. కానీ ఇప్పటివరకు ఘాటీ వాయిదా గురించి ఎలాంటి వార్తలు రాలేదు. చెప్పిన టైమ్ కే సినిమాను రిలీజ్ చేయాలని ఘాటీ టీమ్ భావిస్తోంది. ఒకవేళ ఏప్రిల్ 11నే రావాలనుకుంటే మార్చి 27కు దానికి మధ్య ఉన్నది రెండు వారాల గ్యాపే. ఈ రెండు వారాల్లో వీరమల్లును పూర్తి చేయగలరా అనేది మరో డౌట్. దానికి తోడు ఇప్పటివరకు వీరమల్లు నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ ఏదీ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకోలేదు.

## బైలింగ్వల్ యాక్షన్ డ్రామా 'డకాయిట్'



అడివిశేష్ మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా యాక్షన్ డ్రామా 'డకాయిట్' ఎక్సయిటింగ్ సినిమాటిక్ ఎక్సపీరియన్స్ ని అందించబోతోంది. మృణాల్ ఠాకూర్ ఈ చిత్రంలో కథానాయికగా ప్రకటించిన మేకర్స్ ఇప్పుడు తారాగణంలో మరో స్పెషల్ ఎట్రాక్షన్ ని రివిల్ చేశారు. ప్రముఖ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ ఈ ప్రాజెక్ట్‌లో ఒక పవర్ ఫుల్ పాత్రలో చేరారు, నిజాయితీ, ధైర్యవంతుడైన అయ్యప్ప భక్తుడైన ఫియర్ లెస్ ఇన్‌స్పెక్టర్‌గా నటించనున్నారు. చమత్కారం, వ్యంగ్యంతో కూడిన అతని పాత్ర యాక్షన్, ఎమోషన్, డ్రామాతో అలరించే కథనానికి డెప్త్ ని యాడ్ చేస్తుంది. క్యురియాసిటీని పెంచుతూ మేకర్స్ ఇంటెన్స్, యాక్షన్-ప్యాక్డ్ న్యూ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. తనకు ద్రోహం చేసిన తన మాజీ ప్రియురాలిపై ప్రతీకారం తీర్చుకునే ఓ వ్యక్తి ప్రయాణాన్ని ప్రజెంట్ చేస్తూ కథ ప్రేమ, ద్రోహం, ప్రతీకారం, భావోద్వేగ కథగా వుండబోతోంది. సినిమాలో చేరడం పట్ల అనురాగ్ కశ్యప్ మాట్లాడుతూ.. "అయ్యప్ప భక్తుడైన పోలీసు అధికారిగా నటించడం ఫన్ తో పాటు సవాలుతో కూడుకున్నది. విధికి వ్యతిరేకంగా ధర్మంతో పాటు తన పనిని హ్యూమర్‌తో చేయడం అద్భుతంగా ఉంది. ఈ పాత్రను రెండు భాషలలో పోషించడానికి ఎదురు చూస్తున్నాను, హిందీలో, తెలుగులో షూటింగ్ చేస్తున్నాను.

## కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ లో శ్రీ విష్ణు



కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు యూనిక్ అండ్ ఎక్సయిటింగ్ సబ్జెక్ట్స్ చేస్తూ ప్రతి సినిమాతో ప్రేక్షలకు అద్భుతమైన ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమా అనౌన్స్ చేశారు. కొత్త దర్శకుడు యదునాథ్ మారుతీ రావు దర్శకత్వం వహించనున్న ఈ చిత్రాన్ని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 3గా సుమంత్ నాయుడు జి నిర్మిస్తారు. హేమ %డ% షాలిని ఈ చిత్రాన్ని సమర్పిస్తారు, సుబ్రహ్మణ్యం నాయుడు జి, రామాచారి ఎం సహ నిర్మాతలు. అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమా స్టయిల్ అండ్ టోన్ ని సెట్ చేసింది. హీరో హొండా సిడి100 బైక్ ఐదు టైర్లతో ప్రజెంట్ చేయడం ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. 'క్రేజీ రైడ్ కోసం రండి - బ్రేక్‌లు లేవు, నవ్వులు మాత్రమే!" అనే కోట్ సినిమా ఎసెన్స్ ని హెల్తీ హొల్సమ్ ఎంటర్‌టైన్మెంట్ ప్రజెంట్ చేస్తోంది. ఈ చిత్రం ఒంగోలు పట్టణం నేపథ్యంలో సాగుతుందని హోర్డింగ్‌లు రివిల్ చేస్తున్నాయి.

## ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించే మ్యాడ్ స్క్వేర్




బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా రూపొందుతోన్న 'మ్యాడ్ స్క్వేర్' కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు ఓఐ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. 2025, మార్చి 29న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్ కు విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఐటీసీ కోహినూర్ లో ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర బృందం, సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది.నార్నే నితిన్ మాట్లాడుతూ, "మ్యాడ్-1 కి అద్భుతమైన స్పందన లభించింది. ఈసారి మ్యాడ్-2 దానికి మించి ఉంటుంది. థియేటర్లలో ఎవరూ సీట్లలో కూర్చొని ఉండరు. అంతలా నవ్వుతారు సినిమా చూస్తూ. ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను." అన్నారు.

## కాలమేగా కరిగింది ఫస్ట్ సింగిల్




వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది". ఈ సినిమాను సింగార క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. సింగార మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో "కాల మేగా" కరిగింది సినిమా థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి 'ఊహలోన ఊసులాడే..' పాటను విడుదల చేశారు.'ఊహలోన ఊసు లాడే..' పాటను మ్యూజిక్ డైరెక్టర్ గుడప్పన్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా..సింగార మోహన్ క్యాచీ లిరిక్స్ రాశారు. సాయి మాధవ్, ఐశ్వర్య దరూరి ఆకట్టుకునేలా పాడారు. ఊహలోన ఊసులాడే పాట ఎలా ఉందో చూస్తే - 'పూల వాననా వాలుతుంది మీన, రాగమేళమా కూయమంది కూన, వాయు వేగమా తరుముతుంది లోన, ఈ వేళలో.. గాలి వానలే రాలుతున్న బాట, నీలి వెన్నెలే తాకుతున్న పూట, వాలు కన్నులే లాగుతున్న చోట, ఉండాలనే నా ధ్యాస, ఊహలోన ఊసులాడే..' అంటూ సోల్ ఫుల్ మెలొడీగా సాగుతుందీ పాట.

## "దిల్ రూబా" లిరికల్ సాంగ్



సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "దిల్ రూబా" నుంచి మోస్ట్ అవేటెడ్ సాంగ్ 'కన్నా నీ..' రిలీజ్ చేశారు. 'కన్నా నీ..' పాటను టాలెంటెడ్ మ్యుజీషియన్ సామ్ సీఎస్ అద్భుతమైన ట్యూన్ తో కంపోజ్ చేశారు.

## మార్చి 7న అడ్వెంచర్ ఫాంటసీ 'కింగ్‌స్టన్'



అటు హీరో గానూ, టాలెంటెడ్ మ్యూజిక్ కంపోజర్ గానూ రాణిస్తున్న జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటించిన తాజా సినిమా 'కింగ్స్టన్'. తొలి భారతీయ సీ అడ్వెంచర్ ఫాంటసీ సినిమాగా 'కింగ్స్టన్' తెరకెక్కింది. ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్, జి స్టూడియోస్ సంస్థలు రూపొందించాయి. ఈ చిత్రాన్ని జీవీ ప్రకాష్ కుమార్ స్వయంగా నిర్మించడం విశేషం. ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు గంగ ఎంటర్టైన్మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి తీసుకొస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో మార్చి 7న సినిమా థియేటర్లలోకి రానుంది. తాజాగా తెలుగు ట్రైలర్ విడుదల చేశారు. అనగనగా ఓ ఊరు... అది సముద్ర తీరంలో ఉంది. ఆ ఊరిలో ఏదో ఉందని, ఇంకేదో జరుగుతోందని ప్రచారం జరుగుతోంది. 'ఒకరి అత్యాశ ఈ ఊరిని నాశనం చేసింది. మళ్ళీ నువ్వు ఆ తప్పు చేయకు' అని ఎందుకు ఒకరు చెప్పారు... సముద్రంలోకి హీరో ఎందుకు వెళ్ళాడు? ఆ తర్వాత 'ఒడ్డున ఎవరి కోసమో చావడం కంటే ఇక్కడ ఊరి కోసం చావాలి' అని హీరో ఎందుకు చెప్పాడు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. సముద్రంలోకి హీరో వెళ్ళినప్పుడు అతని దగ్గరకు వచ్చిన దెయ్యాల కథ ఏమిటి? అనేది ఆసక్తికరం.

## మార్చి 7న 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ'



కుంచాకో బోబన్ నటించిన మలయాళ చిత్రం ఆఫీసర్ ఆన్ డ్యూటీ ఫిబ్రవరి 20న విడుదలై మంచి అద్భుతమైన రివ్యూస్ తో బాక్సాఫీస్ వద్ద విజయవంతమైంది. ప్రియా మణి కథానాయికగా నటించగా, జగదీష్, విశాక్ నాయర్ కీలక పాత్రలు పోషించారు. జితు అష్రఫ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మార్టిన్ ప్రక్కట్, రెంజిత్ నాయర్, సిబి చావర నిర్మించారు. ఈ చిత్రం ఇప్పుడు తెలుగులో విడుదలకు సిద్ధంగా ఉంది. %జు%4 ఎంటర్‌టైన్‌మెంట్ ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ హక్కులను సొంతం చేసుకోగా, మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ మార్చి 7న ఈ సినిమాని గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. మేకర్స్ తెలుగు ట్రైలర్ ని రిలీజ్ చేశారు. ఓ కేసు ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా హరిశంకర్ అనే పోలీసు అధికారి ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నాడు? ఆయన వ్యక్తిగత జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలేంటి? ఒక చిన్న నేరాన్ని దర్యాప్తు చేస్తూ ఆర్గనైజ్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైకో కిల్లర్స్ ని ఎలా వెలికితీస్తాడనే ఎలిమెంట్స్ ని చాలా ఎక్సయింటింగ్ ప్రజెంట్ చేశారు.

## అగత్యాకి ఆడియన్స్ నుంచి అద్భుత రెస్పాన్స్ - హీరో జీవా



ట్యాలెంటెడ్ హీరో జీవా, యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా లీడ్ రోల్స్ లో నటించిన ఫాంటసీ హారర్ థ్రిల్లర్ 'అగత్యా'. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, వామిండియా బ్యానర్స్ పై ఇషారి కే గణేష్, అనీష్ అర్జున్ దేవ్ నిర్మించిన ఈ చిత్రానికి ప్రముఖ గీత రచయిత పా.విజయ్ దర్శకత్వం వహించారు. రాశీఖన్నా హీరోయిన్‌గా నటిచింది. ఫిబ్రవరి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ తో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. హైదరాబాద్ లో నిర్వహించిన ప్రెస్ ప్రిమియర్ లో సినిమాని వీక్షించిన హీరో జీవా అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

అందరికీ నమస్కారం. రంగం సినిమా నుంచి ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు. మీ అందరి సపోర్ట్ కి థాంక్ యూ. 'అగత్యా' కోసం గత మూడేళ్ళుగా చాలా హార్డ్ వర్క్ చేశాం. అర్జున్, రాశి తో కలిసి నటించడం మంచి ఎక్స్ పీరియన్స్.

డైరెక్టర్ అద్భుతమైన స్క్రిప్ట్ తో గొప్ప సినిమా ఇచ్చారు, సినిమాకి చాలా గొప్ప రెస్పాన్స్ వస్తోంది. అందరూ థియేటర్స్ లో చూడాల్సిన సినిమా ఇది.

హెవీ సిజీ వర్క్, వీఎఫ్ఎక్స్ వున్న సినిమా ఇది. ఇంటర్నేషన్ టెక్నికల్ టీంతో ఈ సినిమా చేశాం. అవతార్ స్థాయిలో షూట్ చేశాం. చాలా కొత్త టెక్నాలజీని వాడాం. ఆడియన్స్ కి బిగ్ స్క్రీన్ పై గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది.

మన ల్యాండ్, కల్చర్, హెరిటేజ్, మెడిషన్ ని సెలబ్రేట్ చేసుకునే సినిమా ఇది. హారర్ తో పాటు మంచి ఎమోషనల్ హై కూడా ఆడియన్స్ ఎక్స్ పీరియన్స్ చేస్తున్నారు. నాకు ఇలాంటి సినిమా చేయాలని ఎప్పటినుంచో వుండేది. ఈ సినిమాతో ఆ కోరిక తీరింది. దేశవ్యాప్తంగా ప్రేక్షకులుని అలరించే కంటెంట్ వున్న సినిమా.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.